సింద్‌బాద్ సాహసయాత్రలు
చిత్రవిచిత్రమైన అనుభవాలు
మీ అనుభవాలు? మీ సాహసయాత్ర
వెంటనే కొని చదవండి...
బాలల మనోరంజని బాలరంజని

ఆంధ్ర పత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA — Simultaneously Published From HYDERABAD & VIJAYAWADA — Regd. H/HD 231

సంపుటం: 77 సంచిక: 112 ఉదయం * — హైదరాబాదు సోమవారం 23-7-90 — పుటలు: 8 వెల: 1-30 పైసలు (విమానంద్వారా సర్వత్రి పది పైసలు అదనం)

త్వరలో ప్రారంభం....
డా. కొత్తపల్లి నరేంద్రబాబు మరో సస్పెన్స్ సీరియల్....
మోహినీ తాండవం!
ఆంధ్రపత్రిక

పార్టీ ఎన్నికలు తథ్యం!

న్యూఢిల్లీ, జూలై 22:

గత 18 ఏళ్లుగా వాయిదాపడుతున్న పార్టీ ఎన్నికలను యిక వాయిదావేసే ప్రసక్తి లేదని కాంగ్రెస్(ఐ) అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ ప్రకటించారు.

అఖిలభారత కాంగ్రెస్(ఐ) కమిటీ మూడురోజుల సమావేశాలను ఆదివారంనాడు ప్రారంభిస్తూ ఆయన ప్రసంగించారు. పార్టీకి తాత్కాలికంగా ఎన్నికలను నిర్వహించాలనే సూచనను ఆయన తిరస్కరించారు. కాంగ్రెస్ కార్యాచరణపోరం "యీ సూచన చేసింది. ఈసారి ఎన్నికల్లో జాప్యాన్నికానీ, చిచ్చన్నుకుర్ర"లను కానీ అనుమతించబోమని శ్రీ రాజీవ్ ఖండితంగా చెప్పారు.

పార్టీవ్యవస్థగురించి ఎన్నో సూచనలను అందుకున్నామని, కొన్ని సూచనలు మౌలికవిషయాలకు సంబంధించినవి వున్నాయని శ్రీ రాజీవ్ వెల్లడించారు. ఈ సూచనలను గత వర్కింగ్‌కమిటీ సమావేశాల్లో చర్చించామని, ప్రస్తుత ఎ.ఐ.సి.సి.(ఐ) 18 సంవత్సరాల క్రింటటి సంస్థ కనుక పార్టీ నియమావళిలో మౌలిక మార్పులు చేయరాదని నిర్ణయించి ఆ సూచనలను పక్కకుపెట్టామని శ్రీ రాజీవ్ వివరించారు.

ప్రస్తుతం మూడు ప్రధాన సవరణలు చేస్తున్నామని అంటూ వాటిని ఆయన వివరించారు. వీటితోపాటు కొన్ని కేంద్ర పాలితప్రాంతాల పార్టీశాఖలు ఆప్రాంతాలు రాష్ట్రాలుగా రూపొందడంతో ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీలుగా మారడంవల్ల అవసరమైన సవరణలవంటి మరో అరడజను సవరణలను కూడా ఆయన వివరించారు.

ఆదివారం ఉదయం సేవాదల్ కార్యకర్తల "వందేమాతరం"గానంతో మూడు రోజుల ఎ.ఐ.సి.సి.(ఐ) సమావేశాలు

ప్రారంభమైనాయి. పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన వెంటనే పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ సమావేశస్థలమైన మౌలాంకర్ ఆడిటోరియంకు వచ్చారు. పార్టీ ఢిల్లీశాఖ అధ్యక్షుడు శ్రీ చౌదరిప్రేమ్‌సింగ్ ప్రతినిధులకు స్వాగతం పలికారు.

గత సంవత్సరకాలంలో మరణించిన 200 మంది పార్టీ నాయకులకు, కార్యకర్తలకు యీ సమావేశంలో సంతాపాన్ని ప్రకటిస్తూ వారి ఆత్మశాంతికి రెండు నిముషాలు మౌనం పాటించారు. సంతాపతీర్మానాన్ని పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ హెచ్.కె.ఎల్.భగత్ ప్రతిపాదించారు.

జూన్3న జరిగిన పార్టీ వర్కింగ్ కమిటీ సమావేశంలో పార్టీ ఎన్నికలగురించి రెండు అభిప్రాయాలు వ్యక్తమైనాయని శ్రీ రాజీవ్ తెలిపారు. ఎన్నికలు నిర్వహించడంవల్ల పార్టీ పటిష్ఠమవుతుందనేది ఒకవాదం కాగా ఎన్నికలవల్ల మరిన్ని సమస్యలు తలెత్తుతాయనేది రెండువవాదమని, ఆవాదాన్ని తాము తిరస్కరించామని శ్రీ రాజీవ్ వెల్లడించారు.

ఇటీవల మరణించిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు నివాళులు అర్పిస్తూ మాజీ కేంద్రమంత్రి స్వర్గీయ దర్బారాసింగ్ కాంగ్రెస్ భావాలకు పూర్తిగా అంకితమైన దేశభక్తుడని శ్రీ రాజీవ్ అంజలి ఘటించారు.

26న సి.ఎల్.పి. సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 22:

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ఆదే శాలమేరకు ఈ నెల 26వ తేదీ 11 గంటలకు శాసనసభ భవనంలో కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కార్యదర్శి శ్రీ డి.శ్రీనివాస్ తెలిపారు.

ఈరోజు ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ సి.ఎల్.పి. సమావేశానికి ఎజెండా అంటూ ఏదీ నిర్ణయించలేదని ముఖ్యమంత్రి ఏమి చర్చించాలని అనుకుంటే అది చర్చించవచ్చునని తెలిపారు.

ముఖ్యమంత్రిపై విశ్వాసతీర్మానంగాని మరొక తీర్మానంగాని ఏదీ ఈ సమావేశంలో ఉండదని ఒక ప్రశ్నకు ఆయన సమాధానంగా తెలిపారు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిని లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సన్మానం చేయాలని నిశ్చయించామని శ్రీ శ్రీనివాస్ తెలిపారు.

గత రెండు నెలలనుంచి ముఖ్యమంత్రి లేనందున కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేయలేదని ఆయన తెలిపారు.

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి అమెరికాలో శస్త్రచికిత్స పూర్తి అయిన తరువాత ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాయం సంపాదించిన తరువాత ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి నగరంలో అడుగుపెట్టగానే మొదటి కార్యక్రమం లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో ప్రసంగిస్తారని, ఆ తరువాత నిజాం కాలేజీ గ్రౌండ్స్‌లో సిటిజన్స్ పోరంచే పౌర సన్మానం జరుగుతుందని ఆయన తెలిపారు.

డాక్టర్ చెన్నారెడ్డి ముఖ్యమంత్రి హోదాలో అమెరికా వెళ్ళారని, ప్రపంచ బ్యాంకు అధికారులతోను, ప్రవాసభారతీయులతోను చర్చలు జరిపి న్యూఢిల్లీ తిరిగి వచ్చిన తరువాత ప్రధాని శ్రీ వి.పి.సింగ్‌ను, ఉపప్రధాని శ్రీ దేవీలాల్‌ను కలిసి తన పర్యటన విషయాలను గురించి చర్చించారని శ్రీ శ్రీనివాస్ వివరించారు.

తమ పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్ గాంధీ ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిని ఢిల్లీలో చూడలేదని కొందరు పార్టీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను ఆయన

(మిగతా 7వ పేజీలో)

బి.జె.పి. కొత్తవ్యూహం

ఫ్రంట్‌కు రాం,రాం!

మద్రాసు, జూలై 22:

నేషనల్ ఫ్రంట్‌కు పూర్తిగా దూరమై ప్రతిపక్ష స్థానంలో వుంటే అది బి.జె.పి.కే ప్రయోజనకరంగా వుంటుందని ఆ పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎల్.కె. అద్వానీ అన్నారు.

ప్రస్తుత పరిస్థితి పూర్తిగా తమ పార్టీకి అనుకూలంగా వుందని,అయితే ప్రభుత్వ సుస్థిరతకు బాధ్యతను ప్రజలు మాపై వుంచుతూ ఆజ్ఞాపించారని, ఆ ఆజ్ఞను శిరసావహించి నెరవేర్చేందుకు మేము కృషి చేస్తున్నామని ఆయన అన్నారు.

పార్టీ మూడు రోజుల కార్యవర్గ సమావేశాలలో పాల్గొనడానికి ఢిల్లీనుండి మద్రాసు వస్తూ శ్రీ అద్వానీ రైలులో ఢిల్లీ జర్నలిస్టులతో ఇష్టాగోష్ఠి జరుపుతూ పైవిషయాలు చెప్పారు.

రెండు మిత్రపక్షాలైన బి.జె.పి, సి.పి. ఎం.ల మద్దతు ఎలాగైనా తమకు వుంటుందనే భరోసాతో 'దళ్'లోని అసమ్మతివర్గం నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని అస్థిరతపాలుచేసేందుకు దుస్సాహసానికి పూనుకోరాదని ఆయన హెచ్చరించారు. చౌతాలా 'ఉచ్చు'లోంచి బయటపడేందుకు 'దళ్' నాయకత్వం ప్రయత్నిస్తుండగా 'దళ్'లోని ఒకవర్గం వారు కాంగ్రెస్(ఐ)తో సంప్రదిస్తున్నారని అయితే ఈ వర్గంవారు ప్రజల 'ఆజ్ఞ'కు వ్యతిరేకంగా పని చేయడానికి తటపటాయించారని, ఇందుకు కారణం ఫ్రంట్ భాగస్వామ్యపక్షాలు, మద్దతునిచ్చేపార్టీలనుండి మొత్తంమీద ప్రజల నుండి వత్తిడి రావడమేనని శ్రీ అద్వానీ అన్నారు.

లోక్‌సభలో బి.జె.పి.కి, దాని మిత్ర

అద్వానీ

పక్షాలైన శివసేన, హిందూమహాసభలకు కలిపి మొత్తం 91 సీట్లున్నాయని, వామపక్షాలకు 49 సీట్లున్నాయని, వెరశి ఈ అన్ని పక్షాలకు కలిపి మొత్తం 140 సీట్లుకాగా జనతాదళ్ బలం 141 సీట్లని, ఈ విధంగా చూస్తే 'దళ్'లో ముఠాతగాదాలకు మెజారిటీ మద్దతులో 50 శాతం దుర్బేధ్యంగా వుందని ఆయన వివరించారు.

బి.జె.పి, వామపక్షాలు ప్రభుత్వానికి ఇస్తున్న గట్టి మద్దతు 'దళ్'ను చీల్చేందుకు అసమ్మతివాదులు చేసే ప్రయత్నాలను నివారించేందుకు 'హడలు' పుట్టించే దిగా పని చేయాలని ఆయన అన్నారు. అసమ్మతివాదులెవరైంది ఆయన పేర్కొనలేదు.

గత ఎనిమిది నెలలుగా రాజకీయ శక్తుల పునరేకీకరణ గురించి మాట్లాడుతున్నారని, బి.జె.పి.కి వున్న బలాన్ని, ఆదేశించే స్థితిని చూసి వామపక్షాలలో కొందరు అసంతృప్తిగా వున్నారని శ్రీ అద్వానీ అన్నారు.

ప్రస్తుత రాజకీయశక్తుల బలాబలాలు, పరిస్థితులు ఐదేండ్లు కొనసాగాలని, అప్పుడు వివిధ రాష్ట్రాలలో అధికారంలోవున్న 4 ప్రధానపక్షాల కృషిని ప్రజలు నిర్ణయించగలరనే అభిప్రాయాన్ని శ్రీ అద్వానీ వెల్లడించారు.

జనతాదళ్ కేంద్రంలోను, మరో

(మిగతా 7వ పేజీలో)

కాంగ్రెస్ నియమావళికి సవరణలు

పాతికరూకలసభ్యత్వానికిస్వస్తి

న్యూఢిల్లీ, జూలై 22:

పార్టీలో వ్యవస్థాగత ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం చేయడానికి, కాంగ్రెస్ నియమావళికి ప్రధాన సవరణలు చేయాలని ఎ.ఐ.సి.సి(ఐ) ప్రతిపాదించింది.

ఈ ప్రధానమైన సవరణలను పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ బలరామ్‌జక్కర్ ప్రతిపాదించారు. ఈ సవరణల ప్రకారం ఇకముందు కేవలం రూ. 25 కట్టడంద్వారా పార్టీ క్రియాశీలక సభ్యత్వం పొందే అవకాశం వుండదు. అదే విధంగా బ్లాక్ స్థాయిలో కాంగ్రెస్ కమిటీల ఏర్పాటును నిర్బంధం చేస్తారు. బ్లాక్ కాంగ్రెస్ కమిటీలను ఎన్నుకునే వారే ఇకపై పి.సి.సి. సభ్యులను ఎన్నుకోవాలని కూడా ప్రతిపాదించారు.

కాంగ్రెస్ పార్టీ నియమావళిలోని ఆర్టికల్ 5ఎ(బ)లో 25 మంది ప్రాథమిక సభ్యులను చేర్పించిన వారు లేదా రూ. 25 చెల్లించినవారు క్రియాశీలక సభ్యులుగా నమోదయ్యే అవకాశం ఇప్పటివరకూ వుంది. కేవలం రూ. 25 చెల్లించడంద్వారా క్రియాశీలక సభ్యుడయ్యే అవకాశాన్ని గతంలో దుర్వినియోగపరచారని ప్రస్తుత ప్రతిపాదిత సవరణ విచారం వ్యక్తం చేసింది. ఆ అవకాశం ప్రజాస్వామ్యబద్ధంకాకపోగా, కాంగ్రెస్ నియమావళి బానిసికి విరుద్ధమని ఈ సవరణలో అభిప్రాయపడ్డారు. అందువల్ల ఈ అవకాశాన్ని తొలగించివేయాలని, కేవలం 25 మంది ప్రాథమిక సభ్యులను చేర్పించినవారిని మాత్రమే క్రియాశీలక సభ్యులుగా పరిగణించాలని ఈ సవరణలో ప్రతిపాదించారు. నియమావళిలోని 13వ అధికరణంలో సబార్డినేట్ కాంగ్రెస్ కమిటీలను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నియమించవచ్చునని వుంది. అయితే ఆవరణలో బ్లాక్ స్థాయిలో కాంగ్రెస్ కమిటీలను నియమిస్తున్నారని, వాటిని నెలకొల్పిన చోట ప్రాథమిక సంఘాలకు, జిల్లా కాంగ్రెస్ సంఘాలకు మధ్య అవి పటిష్టమైన అనుసంధానంగా పనిచేస్తున్నట్లు గుర్తించామని ప్రతిపాదిత సవరణలో పేర్కొన్నారు. అందువల్ల బ్లాక్ కాంగ్రెస్ కమిటీల స్థానపను తప్పనిసరి చేయాలనే సవరణను ఇప్పుడు ప్రతిపాదించారు.

ఇకముందు నుండి ప్రతి పంచాయితీ సమితి పరిధిలో ఒక బ్లాక్ కాంగ్రెస్ సంఘాన్ని నెలకొల్పాలని ప్రతిపాదించారు.

పట్టణ ప్రాంతాల్లో వర్కింగ్ కమిటీ అనుమతితో తగిన పరిధితో బ్లాక్ కాంగ్రెస్ సంఘాలను ఏర్పాటుచేయాలని కూడా ప్రతిపాదించారు. ఈ సంఘాలు ప్రాథమిక సంఘాలకు పై స్థాయిలోనూ, జిల్లా సంఘాలకు క్రింది స్థాయిలోనూ వుండాలని ప్రతిపాదించారు.

అదే విధంగా గ్రామ, ప్రాంత కాంగ్రెస్ సంఘాలను కూడా అవసరమైతే ఏర్పాటుచేయాలని, అయితే ఇది తప్పనిసరికాదని సూచించారు. ప్రాథమిక సంఘాల ఎన్నికైన అధ్యక్షులు ప్రతిప్రాథమిక సంఘం నుండి ఎన్నికైన ఒక ప్రతినిధితో కలసి బ్లాక్ స్థాయి కాంగ్రెస్ సంఘాన్ని స్థాపించాలని ప్రతిపాదించారు. ప్రస్తుతం నియమావళిలోని 10వ అధికరణం ప్రకారం లక్షమంది ప్రజలున్న ప్రాంతాన్ని ఒక నియోజక వర్గంగా పరిగణించి ఆ ప్రాంతంనుండి ఒక్కో ప్రదేశ్ కాంగ్రెస్ సంఘ సభ్యుని ఎన్నుకుంటారు. ఈ అంశం పట్ల ఎ.ఐ.సి.సి(ఐ) అసంతృప్తి వెల్లడించింది. దీనివల్ల బ్లాక్, జిల్లా స్థాయి సంఘాలకు పి.సి.సి.కి మధ్య వుండవలసిన పటిష్టమైన సంబంధం విచ్ఛిన్నమవుతోందని భావిస్తున్నారు.

అంతేకాకుండా బ్లాక్, జిల్లా స్థాయి కాంగ్రెస్ సంఘాలతో సంబంధం లేకుండానే 'క్రియాశీలక సభ్యులు'గా పిలువబడే వారు పి.సి.సి.కి ఎన్నికవుతున్నారని ఎ.ఐ.సి.సి. భావిస్తోంది. అందువల్ల జిల్లా కాంగ్రెస్ సంఘాలను ఎన్నుకునే వారే పి.సి.సి. సభ్యులనుకూడా ఎన్నుకోవాలని ప్రతిపాదిత సవరణలో సూచించారు.

ప్రాథమిక సంఘాల నుండి ఎన్నికైన ప్రతినిధులే బ్లాక్ సంఘాలలో వుంటారు కాబట్టి జిల్లా, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలను ఎన్నుకోవడానికి తగినవి సిఫార్సు చేశారు. అంతేకాక ఈ పద్ధతి వల్ల ప్రాథమిక, బ్లాక్, జిల్లా రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ సంఘాల మధ్య నిరంతర అవిచ్ఛిన్న సంబంధం ఏర్పడుతుందని ఈ సవరణలలో అభిప్రాయపడ్డారు.

కాంగ్రెస్ పార్టీ నియమనిబంధనావళిలో సవరణలను కాంగ్రెస్(ఐ) వర్కింగ్ కమిటీ ఆమోదించింది.

అఖిల భారత కాంగ్రెస్(ఐ) కమిటీ సమావేశాలకు ముందు ఆదివారం ఉదయం జరిగిన వర్కింగ్ కమిటీ సమావేశంలో ఈ సవరణలకు ఆమోదం లభించింది. దాదాపు మూడు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో అంతర్జాతీయ వ్యవహారాలపై ముసాయిదా తీర్మానం కూడా ఆమోదం పొందిందని పార్టీ అధ్యక్షుడు, మాజీప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ చెప్పారు.

తికాయత్‌కుదేవీహామీ

న్యూఢిల్లీ, జూలై 22:

భారతీయ కిసాన్ యూనియన్ డిమాండ్ల విషయంలో ప్రభుత్వం త్వరలో చర్చలు ప్రారంభిస్తుందని ఉపప్రధాని శ్రీ దేవీలాల్ భారతీయ కిసాన్ యూనియన్ (బి.కె.యు) నాయకుడు శ్రీ మహేంద్రసింగ్ తికాయత్‌కు హామీ ఇచ్చారు.

ఆదివారం ఉదయం ఆయన శ్రీ తికాయత్‌ను కలుసుకొని 9½ నిముషాలకు పైగా రహస్య సమాలోచనలు సాగించారు. రైతులకు రు. 10 వేల లోపు ఋణాల మాఫీ, సీరు-విద్యుత్ బకాయిల మినహాయింపు, వాణిజ్య పంటలకు నాట్ల సీజనుకు ముందే మద్దతుధరల ప్రకటన వంటి బి.కె.యు. డిమాండ్లను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించగలదని శ్రీ దేవీలాల్ ఆయనకు హామీ ఇచ్చినట్లు యూనియన్ ప్రతినిధి వెల్లడించారు.

కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ అజిత్‌సింగ్ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ములాయంసింగ్ యాదవ్‌లతో కలసి తిరిగి ఆదివారం సాయంత్రం శ్రీ తికాయత్‌ను కలుస్తానని శ్రీ దేవీలాల్ చెప్పినట్లు తెలుస్తోంది. ఆదివారం సాయంత్రమే శ్రీ తికాయత్‌తో కేంద్ర ప్రభుత్వ చర్చలు ప్రారంభం కావచ్చుననికూడా ఉపప్రధాని చెప్పారు.

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి, భారతీయ కిసాన్ యూనియన్‌కు మధ్య ఘర్షణను నివారించడానికే శ్రీ తికాయత్, శ్రీ దేవీలాల్ చర్చలు సాగించారని ఉపప్రధానికి సన్నిహితవర్గాలు తెలిపాయి. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ములాయంసింగ్ యాదవ్‌కు, తమ నాయకునికి మధ్య గల రాజకీయ బేధాభిప్రాయాల కారణంగా బి.కె. యు. కార్యకర్తల అరెస్టులు అడ్డూ అదూ లేకుండా సాగుతున్నాయని బి.కె.యు. ప్రతినిధి ఆరోపించారు. అయితే ఉపప్రధాని చొరవవల్ల ప్రభుత్వానికీ, బి.కె.యు.కీ మధ్య చర్చలు ప్రారంభంకావడం సంతోషదాయకమేనని ఆయన అన్నారు.

బి.జె.పి. అధ్యయనం

రుగ్మతలకు 'జాతీయతే' మందు

మద్రాసు, జూలై 22:

దేశంలో నానాటికీ పెరిగిపోతున్న కులతత్వం, మతతత్వాలను, రాజకీయాలను నేరమయం చేయటాలను ఎదిరించడానికి జాతీయతాస్ఫూర్తిని మేల్కొల్పి పార్టీ యంత్రాంగాన్ని చైతన్యవంతం చేయాలని భారతీయజనతాపార్టీ జాతీయ కార్యవర్గం ఏర్పాటుచేసిన 11మంది సభ్యుల బృందం సూచించింది.

"మైనారిటీతత్వ" రాజకీయాలవల్ల ఎదురయ్యే ప్రమాదాలను గురించి ప్రజలకు తెలియజెప్పటానికి మతతత్వ వ్యతిరేకవాదాన్ని నిర్వహించాలని యీ బృందం పార్టీ జాతీయకార్యవర్గానికి సమర్పించిన తాత్కాలిక నివేదికలో సూచించింది. పార్టీ యంత్రాంగంలోని ఏదో ఒక విభాగం ఆధ్వర్యంలో ప్రతిజిల్లాలో ఒక నిర్మాణాత్మక కార్యక్రమాన్ని అమలుచేయాలని కూడా యీ నివేదిక సిఫార్సుచేసింది.

పార్టీ అధికారంలోవున్న వివిధరాష్ట్రాలలో పనితీరుపైనే రానున్న ఎన్నికల ఫలితాలు ఆధారపడి వుంటాయని దీనిలో స్పష్టం చేశారు. బి.జె.పి. ఆధీనంలోని రాష్ట్రాలలో అమలుచేయవలసిన అనేక పథకాలను దీనిలో సూచించారు.

పార్టీ సాధించిన విజయాలను స్థిరపరచుకుంటూ, ప్రభావాన్ని విస్తరించుకోవడానికి, 90వ దశకంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి వీలుగా పార్టీని పటిష్ఠం చేయడానికి మార్గాలు సూచించడానికి పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ ఎన్.ఎన్.భండారీ కన్వీనర్‌గా యీ బృందాన్ని ఏర్పాటుచేశారు. బి.జె.పి. అధికారంలోవున్న రాష్ట్రాలలో ప్రభుత్వం పనితీరు యిప్పటివరకూ బాగానేవుందని యీ బృందం సంతృప్తిని వ్యక్తం చేసింది.

అంత్యోదయపథకాలు, సంచారవిపణి, పేదమహిళలు-శిశువులకు ఆరోగ్య పథకాలు, రాజస్థాన్‌లో జరుగుతున్నట్లు పశుసంపద అభివృద్ధికి "గోపాల్ యోజన" వంటి పథకాలపై బి.జె.పి. ప్రభుత్వాలు శ్రద్ధవహించాలని యీ నివేదిక సిఫార్సుచేసింది.

అంబేద్కర్ శతజయంతి సంవత్సరంలో షెడ్యూలుకులాలు, తరగతులవారికి ప్రత్యేక గృహనిర్మాణ పథకాలను పూర్తి చేయాలని దీనిలో సూచించారు.

ప్రతిగ్రామంలో కనీసం ఒక అమరశ్రమను, సాధ్యమైనన్ని వ్యవసాయధార పరిశ్రమలను స్థాపించాలని, ప్రయోజకుల రవాణాసౌకర్యాలను విస్తరించి నిరుద్యోగ విద్యావంతుల సహకారసంఘాలు వీటి నిర్వహణను ఒప్పగించాలని నివేదిక సూచించింది.

పాలనాయంత్రాంగంలో తేరుచు బదిలీలు చేయడంవల్ల పాలనావ్యవస్థ బలహీనం అవుతుంది కనుక పార్టీ అధికారంలో రాష్ట్రాలలో బదిలీలకు మార్గదర్శకసూత్రాలను రూపొందించాలని కూడా యీ బృందం బి.జె.పి. జాతీయకార్యవర్గాన్ని కోరింది.

మాస్కోకు వి.పి. పయనం నేడే

న్యూఢిల్లీ, మే 22:

ప్రధాని పదవిని చేపట్టిన అనంతరం తొలిసారిగా శ్రీ విశ్వనాథ్‌ప్రతాప్ సింగ్ మాస్కో పర్యటనకు సోమవారంనాడు బయలుదేరుతున్నారు. సోవియట్‌యూనియన్‌లో ఆయన నాలుగు రోజులు వుంటారు.

వాణిజ్యరంగంలో సోవియట్‌తో ఆర్థిక సహకారానికి మూతన అవకాశాలను అన్వేషించడం శ్రీ సింగ్ పర్యటన ప్రధానోద్దేశం. మాస్కోకు భారతప్రధానిగా శ్రీ సింగ్ తొలిపర్యటన సందర్భంగా కొన్ని ఒప్పందాలు జరుగుతాయని తెలుస్తోంది.

సోవియట్ అధ్యక్షుడు మిహాయిల్ గోర్బచేవ్‌తో ప్రపంచ సమస్యలతోపాటు కాశ్మీర్‌లో విచ్ఛిన్నకర శక్తులకు పాకిస్తాన్ బహిరంగ మద్దతువల్ల ఉపఖండంలో శాంతికి ఎదురైన ప్రమాదాన్ని గురించి కూడా శ్రీ సింగ్ చర్చిస్తారు. శ్రీ సింగ్‌తోపాటు విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ ఇంద్రకుమార్‌గుజ్రాల్, ఆర్థిక మంత్రి శ్రీ మధు దండావతే, వాణిజ్యమంత్రి శ్రీ అరుణ్‌నెహ్రూ, కొందరు ఉన్నతాధికారులు కూడా వెడుతున్నారు.

నేపాల్, బంగ్లాదేశ్ తదితర పొరుగు దేశాలతో సాధారణసంబంధ బాంధవ్యాలకోసం భారత్ చేస్తున్న కృషిని గుజ్రాల్ సోవియట్ విదేశాంగమంత్రి ఎడ్వర్డ్ షెవర్డినత్జెకు వివరిస్తారు. శ్రీలంక పరిస్థితులు, చైనాతో సంభాషణలగురించి కూడా ఆయన వివరిస్తారు.

రూపాయి, రూబుల్ మారకం సమస్యతోపాటు వాణిజ్యసంబంధాల గురించి ఆర్థికమంత్రి శ్రీ దండావతే, వాణిజ్యమంత్రి శ్రీ అరుణ్‌నెహ్రూ సోవియట్ మంత్రులతో చర్చిస్తారు.

మధ్యంతరఎన్నికలుఅవసరంలేదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జూలై 22:

లోక్‌సభకు మధ్యంతర ఎన్నికల అవసరంలేదని, కేంద్రంలోని పాలకపక్షానికి పూర్తి మెజారిటీవుందని కేంద్రసమాచార, ప్రసారశాఖ మంత్రి శ్రీ పి.ఉపేంద్ర స్పష్టం చేశారు.

అన్యహ్యామైనరీతిలో ఎన్నికలువస్తే సమాయత్తం కావాలంటూ బి.జె.పి. అధ్యక్షుడు శ్రీ ఎల్.కె.అద్వానీ చేసిన ప్రసంగంపై వ్యాఖ్యానిస్తూ శ్రీ ఉపేంద్ర మధ్యంతర ఎన్నికల అవకాశంలేదని అన్నారు. ఆదివారంనాడు విజయవాడలో పాత్రికేయసమావేశంలో ఆయన పాల్గొన్నారు.

కేంద్రపాలకపక్షానికి మద్దతుయిచ్చే ప్రధాన పార్టీలలో ఒకటైన ఆపార్టీకి కేంద్రంలోని కొన్ని పరిణామాలు ఆగ్రహంకలిగించడంలో ఆశ్చర్యంలేదని శ్రీ ఉపేంద్ర అన్నారు. ప్రభుత్వం మనుగడపై ఆపార్టీ ఆదుర్దాపడడంలోనూ ఆశ్చర్యం లేదని ఆయన చెప్పారు.

అయితే కేంద్రప్రభుత్వం కొనసాగడానికానీ, మధ్యంతర ఎన్నికలు వస్తాయనికానీ బి.జె.పి. గట్టిగా భావిస్తున్నదని తాను అనుకోవడంలేదని ఆయన తెలిపారు. బి.జె.పి.చేసే నిర్మాణాత్మకమైన సూచనలను తాము సముచితరీతిలో స్వీకరిస్తామని శ్రీ ఉపేంద్ర అన్నారు. బి.జె.పి. అధ్యక్షుని ప్రకటనలు పరోక్షంగా జనతాదళ్‌కు కొన్ని సూచనలు చేయడమేనని శ్రీ ఉపేంద్ర అభిప్రాయపడ్డారు.

ఎన్నికల ప్రణాళిక, వాగ్దానాలను నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం అమలుచేస్తున్నదని, దానికి కార్యాచరణపథకాన్ని కూడా సిద్ధం చేసుకున్నదని ఆయన తెలిపారు. ఫ్రంట్ ప్రభుత్వాన్ని సమర్థించినంతమాత్రాన బి.జె.పి. తన స్వతంత్రాభిప్రాయాలను వ్యక్తం చేయకూడాదని ఎక్కడాలేదని ఆయన అన్నారు.

రామజన్మభూమి వివాదానికి అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం లభిస్తుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఏ పరిస్థితులలోనైనా అయోధ్య రామమందిరాన్ని నిర్మిస్తామంటున్న బి.జె.పి. ప్రకటనను ప్రస్తావించగా ఆ వ్యవహారం కోర్టులో వుందని, తమ ప్రభుత్వం వైపునుండి కూడా కొన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయని శ్రీ ఉపేంద్ర తెలిపారు.

అసమ్మతులు, సంక్షోభాలవల్ల పార్టీ పటిష్ఠమవుతుందని ప్రధాని శ్రీ సింగ్ చేసిన వ్యాఖ్యను ప్రస్తావించగా శ్రీ ఉపేంద్ర దాదాపో ఏకీభవించారు. "రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలకు కూడా అదే వర్తిస్తుందికదా! తెలుగుదేశం ఎందుకు పెద్దగా గోలచేస్తోంద"ని ప్రశ్నించగా కాంగ్రెస్‌వారు సర్దుకుంటే తమకు ఆమోదమేయమేనని శ్రీ ఉపేంద్ర అన్నారు.

నగరంలోని నిజాంకళాశాల మైదానంలో ఈనెల 26న ముఖ్యమంత్రి డాక్టరి మర్రి చెన్నారెడ్డి స్వాగతసన్మాన సంరభానికి ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్థికమంత్రి శ్రీ రోశయ్య, డి.జి.పి. శ్రీ ఆర్.ప్రభాకరరావు, శ్రీ రవీందర్‌రెడ్డి, శ్రీ కోదండారెడ్డి, శ్రీ బి.ఎన్.రెడ్డి ప్రభృతులు.

మిట్టమధ్యాహ్నం

	సెం.గ్రే.
హైదరాబాదు	27.0

వారం-వర్జ్యం

సోమవారం

ప్రమోదనామ సం. శ్రావణ మాసం, శు. పాడ్యమి : ఉ. 6.16, విదియ : తె. 4.39, అశ్లేష : రా. 2.43, వర్జ్యం: సా. 3.56 మొదలు 5.28 వరకు.

ఒక్కక్షణం

మరక్ పేటలో "మంచి" నీళ్లు దొరకవు!

రాకపోకలు

లో రైళ్ళరాకపోకల వివరాలు

బాద్ (బ్రాడ్‌గేజ్)

నం.	మార్గం	పోక	రాక
7051/7052	హైదరాబాద్-మద్రాసు ఎక్స్‌ప్రెస్	మ. 3.15	ఉ. 7.30
325/326	హైదరాబాద్-వరంగల్ పాసెంజర్	సా. 5.30	ఉ. 9.50
7429/7430	హైదరాబాద్-తిరుపతి గోల్కొండ ఎక్స్‌ప్రెస్	సా. 5.00	ఉ. 8.00
6060/6059	హైదరాబాద్-మద్రాసు మెయిల్ ఎక్స్‌ప్రెస్	సా. 6.30	ఉ. 8.30
7008/7007	హైదరాబాద్-విశాఖపట్టణం గోదావరిఎక్స్‌ప్రెస్	సా. 5.15	ఉ. 6.45
5089/5090	హైదరాబాద్-గోరఖ్‌పూర్ జైపీర్ ఎక్స్‌ప్రెస్	ఉ. 7.40 (బుధ, ఆదివారాలు)	సా. 4.10 (మంగళ, శుక్రవారాలు)
7056/7055	హైదరాబాద్-నరసాపూర్ ఎక్స్‌ప్రెస్	రా. 9.20	ఉ. 6.15
7021/7022	హైదరాబాద్-హాజరత్ నిజాముద్దీన్ ఎక్స్‌ప్రెస్	రా. 8.00	ఉ. 7.15
7032/7031	హైదరాబాద్-లోనావాలా ఎక్స్‌ప్రెస్	రా. 7.35	ఉ. 6.30
349/350	హైదరాబాద్-పర్లి వైద్యనాథ్ పాసెంజర్	రా. 9.30	ఉ. 9.00
330/329	హైదరాబాద్-పూనే పాసెంజర్	మ. 2.40	మ. 12.00
7085/7086	హైదరాబాద్-బెంగుళూరు సిటీ ఎక్స్‌ప్రెస్	సా. 5.50	ఉ. 9.15
8046/8045	హైదరాబాద్-భూపాల్ శతాబ్దిఎక్స్‌ప్రెస్	ఉ. 7.00	సా. 6.55
7030/7029	హైదరాబాద్-కొచ్చిన్ హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్	ఉ. 10.15 (సోమ, శుక్రవారాలు)	మ. 2.25 (బుధ, ఆదివారాలు)
360/359	హైదరాబాద్-వాడి పాసెంజర్	ఉ. 6.00	రా. 12.00

సికింద్రాబాద్ (బ్రాడ్‌గేజ్)

నం.	మార్గం	పోక	రాక
2723/2724	సికింద్రాబాద్-న్యూఢిల్లీ ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్	ఉ. 6.35	సా. 4.50
7406/7405	సికింద్రాబాద్-తిరుపతి కృష్ణాఎక్స్‌ప్రెస్	ఉ. 5.45	రా. 9.05
2120/2119	సికింద్రాబాద్-భువనేశ్వర్ బోర్డ్ ఎక్స్‌ప్రెస్	మ. 12.40	మ. 3.10
7202/7201	సికింద్రాబాద్-గుంటూరు కోల్‌కొండ ఎక్స్‌ప్రెస్	మ. 2.15	మ. 1.35
7051/7053	హైదరాబాద్-మద్రాస్ ఎక్స్‌ప్రెస్	మ. 3.45	ఉ. 6.40
2102/2101	సికింద్రాబాద్-బొంబాయి మెయిల్ ఎక్స్‌ప్రెస్	మ. 3.35	మ. 12.15
325/326	హైదరాబాద్-వరంగల్ పాసెంజర్	సా. 6.00	ఉ. 9.05
6060/6059	హైదరాబాద్-మద్రాస్ మెయిల్	రా. 7.00	ఉ. 7.55
7008/7007	[illegible]	సా. 5.45	ఉ. 6.00
[illegible]	[illegible]	రా. 8.40	ఉ. 7.00
7056/7055	హైదరాబాద్-మిరాజ్ ఎక్స్‌ప్రెస్	రా. 9.50	ఉ. 5.25
7021/7022	హైదరాబాద్-హాజరత్ నిజాముద్దీన్ ఎక్స్‌ప్రెస్	రా. 8.30	ఉ. 6.15
347/348	సికింద్రాబాద్-పర్లి వైద్యనాథ్ పాసెంజర్	ఉ. 8.50	రా. 9.15
351/352	సికింద్రాబాద్-గుంటూరు ఫాస్ట్‌పాసెంజర్	ఉ. 8.30	సా. 6.45
7033/7034	సికింద్రాబాద్-సిర్‌పూర్ కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్	సా. 4.30	ఉ. 11.05
5089/5090	హైదరాబాద్-గోరఖ్‌పూర్ జైపీర్ ఎక్స్‌ప్రెస్	ఉ. 8.10 (బుధ, ఆదివారాలు)	మ. 3.30 (మంగళ, శుక్రవారాలు)
8046/8045	హైదరాబాద్-భూపాల్ శతాబ్దిఎక్స్‌ప్రెస్	ఉ. 7.30	సా. 6.10
2732/2731	సికింద్రాబాద్-రాజకోట ఫ్లీట్ ఎక్స్‌ప్రెస్	మ. 2.20 (మంగళవారం)	ఉ.11.10 (శుక్రవారం)
7030/7029	హైదరాబాద్-కొచ్చిన్ హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్	ఉ. 10.45 (సోమ, శుక్రవారాలు)	మ. 1.50 (బుధ, ఆదివారాలు)

సికింద్రాబాద్ (మీటర్‌గేజ్)

నం.	మార్గం	పోక	రాక
7597/7598	సికింద్రాబాద్-తిరుపతి వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	మ. 3.30	ఉ. 9.25
7551/7552	కాచిగూడ-మన్మాడ్ అజంతాఎక్స్‌ప్రెస్	సా. 6.30	ఉ. 10.30
7570/7569	కాచిగూడా-జైపూర్ ఎక్స్‌ప్రెస్	రా. 9.25	ఉ.6.30
7507/7508	సికింద్రాబాద్-కర్నూల్‌టౌన్ తుంగభద్ర ఎక్స్‌ప్రెస్	ఉ. 7.35	రా. 8.20
561/562	సికింద్రాబాద్-మన్మాడ్ పాసెంజర్	ఉ. 5.50	రా. 10.15
7505/7506	సికింద్రాబాద్-గుంతకల్ ఎక్స్‌ప్రెస్	రా. 8.05	ఉ. 6.05
573/574	సికింద్రాబాద్-నిజామాబాద్ పాసెంజర్	మ. 12.20	ఉ. 9.55
582/581	కాచిగూడా-అజ్మీర్ ఫాస్ట్‌పాసెంజర్	సా. 4.35	మ. 1.15
563/564	కాచిగూడా-మన్మాడ్ ఫాస్ట్‌పాసెంజర్	రా. 10.55	ఉ. 4.00
7591/7592	సికింద్రాబాద్-పూర్ణా ఎక్స్‌ప్రెస్	ఉ. 9.10	సా. 5.25

కాచిగూడ (మీటర్‌గేజ్)

నం.	మార్గం	పోక	రాక
7597/7598	సికింద్రాబాద్-తిరుపతి వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	మ. 3.55	ఉ. 9.00
7551/7552	కాచిగూడా-మన్మాడ్ అజంతా ఎక్స్‌ప్రెస్	సా. 5.50	ఉ. 11.10
7570/7569	కాచిగూడా-జైపూర్ ఎక్స్‌ప్రెస్	రా. 8.45	ఉ. 7.10
7507/7508	సికింద్రాబాద్-కర్నూలుటౌన్ తుంగభద్ర ఎక్స్‌ప్రెస్	ఉ. 7.52	రా. 7.55
7505/7506	సికింద్రాబాద్-గుంతకల్ ఎక్స్‌ప్రెస్	రా. 8.30	ఉ. 5.30
553/554	కాచిగూడా-భద్రాచలం పాసెంజర్	ఉ. 6.10	రా. 9.40
571/572	కాచిగూడా-మహబూబ్‌నగర్ పాసెంజర్	ఉ. 9.25	సా. 5.30
555/556	కాచిగూడా-కర్నూలుటౌన్ పాసెంజర్	సా. 6.05	మ. 12.40
582/581	కాచిగూడా-అజ్మీర్ ఫాస్ట్‌పాసెంజర్	మ. 3.50	మ. 2.00
563/564	కాచిగూడా-మన్మాడ్ ఫాస్ట్‌పాసెంజర్	రా. 10.15	ఉ. 4.40



నిరక్షరాస్యత నిర్మూలనకు సేవాసంస్థలు ముందుకురావాలి

అనంతపురం, జూలై 22:

గ్రామీణప్రజలలో పెరిగిన నిరక్షరాస్యతను నిర్మూలించేవారిలో విద్యావంతులు అసక్తిని పెంపొందించడానికి స్వచ్ఛంద సేవాసంస్థలు ముందుకురావాలని అనంతపురం జిల్లా కలెక్టరు శ్రీ బి. రామారావు సూచించారు. అనంతపురం లయన్స్‌క్లబ్, స్థానిక లలిత కళాపరిషత్‌లో ఏర్పాటు చేసిన నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణస్వీకారోత్సవసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషికి చేదోడుగా, స్వచ్ఛందసేవాసంస్థలు చేపట్టే సేవకార్యక్రమాలకు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం లభిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

నెల్లూరుపాస్ట్ డిస్ట్రిక్ట్ 324-డి 3 గవర్నర్ లయన్ డా. పి. మధుసూదన శాస్త్రి నేతృత్వంలో అనంతపురం లయన్స్‌క్లబ్‌కు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.1990-91 సంవత్సరానికి అనంతపురం లయన్స్‌క్లబ్ అధ్యక్షునిగా శ్రీ కె.శ్రీరాములు, ఉపాధ్యక్షులుగా, శ్రీ ఎ.ఎం. శివప్రసాద్, శ్రీ అన్నప్పశెట్టి, శ్రీ బి.గోవిందయ్యశెట్టి, ప్రధానకార్యదర్శిగా శ్రీ కె.కోటేశ్వరరావు, సంయుక్తకార్యదర్శిగా శ్రీ పి.సుబ్రమణ్యం, కోశాధికారిగా శ్రీ సోమనాథగుప్తా ఎన్నికయ్యారు. నూతనకార్యవర్గం చేత ప్రమాణస్వీకారం చేయించిన తరువాత శ్రీ శాస్త్రి మాట్లాడుతూ అంతర్జాతీయ ఖ్యాతి గడించిన లయన్స్‌క్లబ్ మరెన్నో ప్రజోపయోగకార్యక్రమాలను చేపట్టాలని కోరారు.

ఇటీవల జరిగిన 10వ తరగతి పరీక్షలలో 559 మార్కులు సంపాదించి ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడైన సయ్యద్‌బాబునులయన్స్‌క్లబ్ తరఫున డా.డి. సాయిబాబా సన్మానించారు. చిరంజీవి సయ్యద్‌బాబును అనంతపురం లయన్స్‌క్లబ్ దత్తతతీసుకొని, అతని ఉన్నత విద్యాభ్యాసానికి అయ్యే ఖర్చులను భరిస్తుందని అధ్యక్షుడు శ్రీ కె.శ్రీరాములు ప్రకటించారు. వైద్య సౌకర్యాలు లేని గ్రామసీమలలో తమక్లబ్ ఉచితనేత్ర చికిత్సా శిబిరాలు, దంతవైద్య శిబిరాలు నిర్వహిస్తుందని, జానపదకళలను ప్రోత్సహించడానికి సంగీత, నాటక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు.

సమావేశంలో లలితకళాపరిషత్ కార్యదర్శి శ్రీ ఎ.నరసింహమూర్తి, శ్రీరమేష్‌నారాయణ, హరినాథ్, శ్రీ కామేశ్వరరావు, శ్రీ అమర్లదిన్నె గోపీనాథ్, శ్రీ యంగన్న తదితరులు ప్రసంగించారు. తొలుత శ్రీ బి. గోవిందశెట్టి అతిథులను ఆహ్వానించగా, సభానంతరం కార్యదర్శి శ్రీ కోటేశ్వరరావు సభకు ధన్యవాదాలు తెలిపారు. (వి)

వెట్టిచాకిరీ నిర్మూలన రికార్డులవరకే

అనంతపురం, జూలై 22:

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి నాలుగు దశాబ్దాలు దాటినా దేశంలో ఇంకా వెట్టిచాకిరీ, అంటరానితనం కొనసాగడం శోచనీయమని భారతీయ దళితజాతుల సంఘం అనంతపురంజిల్లా శాఖ అధ్యక్షుడు శ్రీ ఎ. కుళ్లాయప్ప విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వెట్టిచాకిరీని పూర్తిగా నిర్మూలించామని ప్రభుత్వం, అధికారులు ప్రకటించడం తప్ప, నిజంగా వెట్టిచాకిరీని నిర్మూలించలేదని, ఈ కార్యక్రమం కేవలం రికార్డులకే పరిమితమని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో వేలాదిమంది దళితులు ఇంకా వెట్టిచాకిరి కోరలలో నలిగిపోతున్నారని ఆయన పేర్కొన్నారు. హరిజన, గిరిజన నిరుపేదల అభివృద్ధి కోసం ప్రభుత్వం విడుదలచేస్తున్న నిధులు దుర్వినియోగమవుతున్నాయని అన్నారు.

జిల్లాలోని బలహీనవర్గాలవారికి సాంఘిక న్యాయం కలిగించాలని, దళితుల అభ్యున్నతికి కృషిచేయాలని కోరుతూ అనంతపురం జిల్లా కలెక్టరుకు 11 డిమాండ్లతో వినతిపత్రం సమర్పించామని శ్రీ కుళ్లాయప్ప తెలిపారు. జిల్లా అధికారులు తమ డిమాండ్ల విషయంలో సత్వరచర్యలు తీసుకోనిపక్షంలో ఆగస్టు 15 నుండి జిల్లా కలెక్టరు కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహారదీక్షలు ప్రారంభిస్తామని ఆయన హెచ్చరించారు. (వి)

జొన్ననియామకంపట్ల నిరసన

అనంతపురం, జూలై 22:

అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అడ్‌హక్ కమిటీ కన్వీనర్‌గా శ్రీ జొన్న సూర్యనారాయణ నియామకంపట్ల స్థానిక టి.ఎన్.టి.యు.సి సంయుక్త కార్యదర్శి శ్రీ సత్యనారాయణ, పట్టణ టి.ఎన్.టి.యు.సి అధ్యక్షుడు శ్రీ రహిమొద్దీన్ నిరసన ప్రకటించారు. జిల్లాలో తెలుగుదేశంపార్టీ అభివృద్ధికి తీవ్రంగా కృషి చేసిన నాయకులు ఎందరో ఉండగా, అందరినీ కాదని శ్రీ సూర్యనారాయణకు ఈ పదవిని కట్టబెట్టడం అన్యాయమని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు. (కం)

అచూకీ తెలుపండి

ధర్మవరం, జూలై 22:

అనంతపురంజిల్లా ధర్మవరం పోలీసుస్టేషన్ నెం. 26/86 సెక్షన్ 302 కేసులో ముద్దాయి ధర్మవరంకి చెందిన శ్రీ వెంకట్రామయ్య కుమారుడు ఈరంటి సత్యనారాయణపై 'ప్రొక్లామేషన్ వారెంట్' వున్నదని, ఇతని అచూకీ తెలిసినవారుసమీప పోలీసుస్టేషన్‌లో తెలుపగలరని ధర్మవరం పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు.

తెలుగువర్శిటీ బి.సి.జె. దరఖాస్తుగడువు పొడిగించండి

ఆలేరు, జూలై 22:

తెలుగు విశ్వవిద్యాలయం ఇటీవల బి.సి.జె. కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తులను కోరింది. దీని గడువు జూన్ 30తో ముగిసింది. అయితే విశ్వవిద్యాలయం పత్రికల్లో ఈ కోర్సులను ప్రకటించిన సమయంలో చాలామంది విద్యార్థులు వివిధ విశ్వవిద్యాలయాల ఎంట్రెన్సులకు, కాంపిటేటివ్ ఎగ్జామ్స్‌కు ప్రిపరవుతూ ఉండడంవలన దీనిని గుర్తించలేక పోయారని, కావున బి.సి.జె. కోర్సువై ఆసక్తి ఉన్న విద్యార్థులకు సిరాశను కలుగజేయకుండా తెలుగు విశ్వవిద్యాలయం బి.సి.జె. కోర్సుకు దరఖాస్తులు చేసుకోవడానికి గడువును పొడిగించాలని ఆలేరు పట్టణానికి చెందిన కళాశాల విద్యార్థులు విశ్వవిద్యాలయ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇన్సూరెన్సుకంపెనీ నష్టపరిహారం చెల్లించాలి

ఆదోని, జూలై 22:

పాడిపశువు చనిపోయి 3 నెలలు అయినా ఓరియంటల్ ఇన్సూరెన్సు కంపెనీ ఇంతవరకు క్లాంపెన్ సేషన్ చెల్లించలేదని ఆదోనికి చెందిన శ్రీ టి. శేకప్ప అనంతపురం డివిజనల్ మేనేజరుకు విజ్ఞప్తి చేశారు.

పాడిపశువు (బర్రెను) ఆదోని బ్రాంచిలో ఇన్సూర్ చేయడం జరిగిందని, ఏప్రిల్ 24 న పశువుల ఆస్పత్రిలో అబర్రె రోగంతో చనిపోయిందని, స్థానికబ్రాంచి మేనేజరు కూడా చూచారని శ్రీ శేకప్ప అన్నారు. ఇన్సూరెన్సు దరఖాస్తు పూర్తి చేసినా ఇంతవరకు క్లెమ్ పరిష్కరించడం జరగలేదని, రు 2 వేలకు ఇన్సూర్ చేస్తే రు .1500 ఇవ్వమని అనంతపురం డాక్టరు చెప్పినట్లు మేనేజరు అంటున్నారని, గత 3 నెలల నుంచి ఆఫీసు చుట్టూ తిరుగుతున్నానని, పాలసీదార్లపట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న మేనేజరుపై తగు చర్య తీసుకోవాలని, వెంటనే క్లెమ్సుసెటిల్ చేయాలని శ్రీ శేకప్ప సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. (కం)

క్లోరోహైడ్రేట్ స్వాధీనం

పిట్లం, జూలై 22:

పెదపోచారంనుండి ఎ.జి.హెచ్.5338 నంబరు కలిగిన కారులో 20 వేలు విలువచేసే క్లోరోహైడ్రేట్‌ను అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ శ్రీ సయ్యద్ మహ్మద్ నేతృత్వంలో ఈ దాడి జరిగింది. నిందితుల్ని బిచికుంద్ కోర్టుకు హాజరుపరిచారు.

పోస్టల్ ఉద్యోగుల ధర్నా

రామగుండం, జూలై 22:

కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకువ్యతిరేకంగా గోదావరిఖనిలోని పోస్టాఫీసు ముందు పోస్టల్ సిబ్బంది ధర్నా జరిపారు. ఈ ధర్నాలో మూడవ, నాల్గవ తరగతి ఉద్యోగులు, ఇ.డి. ఉద్యోగులు పాల్గొన్నారు. ఉత్తరాల బట్వాడాను నియంత్రించాలని ఆర్.ఎల్.ఓ.లు చేస్తున్న పనిని హెచ్.ఓ.లకు కేటాయించాలని పోస్టల్ ఉద్యోగుల సంఘ నాయకుడు శ్రీ జె. నాగయ్య అన్నారు. పెద్దపల్లి డివిజన్ ఉద్యోగుల సంఘం పిలుపుమేరకు ఈ ధర్నాను నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

దినఫలం

సోమవారం
23-7-1990
గంటల పంచాంగం

శ్రీ ప్రమోదనామ సం. శ్రావణమాసం, శు. పాడ్యమి : సోమవారం.

1990 సంవత్సరం జూలై 23, సోమవారం. సోమ: శు. పాడ్యమి : ఉ. 6-16, విదియ : తె. 4-39, ఆశ్లేష : రా. 2-43, వర్జ్యం : వ. 3-56 మొదలు 5-28 వరకు.

1990 సంవత్సరం జూలై 24, మంగళవారం. మంగళ: శు. తదియ : రా. 3-39, మఘ : రా. 2-26, వర్జ్యం : వ. 2-35 మొదలు 4-10 వరకు.

మేషం : బంధుమిత్ర సహాయం, ఉత్తముల సహాయం. సుఖశాంతులు, ఆదాయవృద్ధి, అపూర్వ వస్తుసేకరణ, నూతన వ్యాపారవృద్ధి గ్రహించాలి.

వృషభం : సజ్జన సాంగత్యం, యత్నించిన కార్యానుకూలం. గృహ మార్పు, రాజకీయంగా అనుకూలం, గ్రహించాలి.

మిథునం : ఆచార వ్యవహారాలందు జాగరూకత అవసరం. ఉద్యోగమందు మార్పు, గృహ మార్పు చెందగిన ముఖ్యాంశం.

కర్కాటకం : శత్రువర్గమున్నది గదా! 'గురుడు' రాశికి చేరినాడు గదా! ఇక, ఎంతైనా జాగరూకత, ఆచార వ్యవహారాలందు అవసరం.

సింహం : చుట్టు ప్రక్కలవారితో జాగ్రత్తగా ఉండాలి. లేనిపోని తగాదాలు రావచ్చు, అనవసర ప్రయాస. అంతాయింతో లాభం.

కన్య : రాజకీయంగా అనుకూల సమయం. ఆదరించేవారున్నారు. ఆశయసిద్ధి, ఆరోగ్య పెంపు, కొందరకు అప్రయత్న లాభం.

తుల : ఏ వ్యవహారం ఎలాగున్నా మీకు ఉద్యోగమందు పెంపు చెప్పదగిన సమయం. రాజకీయవాదులకు అధికమేలు జరుగుట గమనింపదగిన అంశం.

వృశ్చికం : అయినవారి సంబంధానికై తహతహ పడుట గమనింపదగిన ముఖ్యాంశం. స్థితియందు అంతాయింతో పెంపు చెప్పవచ్చు. రాజకీయంగా మేలే.

ధనుస్సు : ధనలోపం లేదు. ప్రభుత్వ పరంగా అందవలసిన డబ్బు అందటం, ఆరోగ్యవృద్ధి, గృహానుకూలత చెప్పదగిన ముఖ్యాంశం.

మకరం : ఆరోగ్యవృద్ధి, మిత్రానుకూలం, సుఖశాంతులు, ఉద్యోగ వృద్ధి, కొందరకు నూతనోద్యోగావకాశాలు, అన్ని రంగాలలో అభివృద్ధికర మార్పులు.

కుంభం : రాజకీయవాదులకు మేలు. క్రొత్త వ్యాపారం ప్రారంభించాలనుకొన్నవారికి అనుకూలం. అప్పులు వసూలవుతాయి, మరేం కావాలి? సుఖశాంతులకు, కుటుంబానందానికి లోటులేదు.

మీనం : సభారంగాన అభివృద్ధి, దూర ప్రాంతాలకు వెళ్లవలసిన అవకాశాలు, చేసిన ఉద్యోగయత్నం సానుకూలం కావటం గమనింపదగిన దిన ముఖ్యాంశంగా గ్రహింపగలుగుతారు.

-విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి



కార్మికశ్రేయస్సే నాధ్యేయం

నంద్యాల, జూలై 22: (నవవార్త)

పార్టీలకతీతంగా కార్మికుల శ్రేయస్సు కొరకు వారి అభ్యున్నతికి తన శాయశక్తులా కృషిచేస్తానని కర్నూలు జిల్లా ఐ.ఎన్.టి.యు.సి అధ్యక్షులు, కర్నూలు జిల్లా పాల ఉత్పత్తుల కర్మాగారం అధ్యక్షులు శ్రీ గంగుల ప్రభాకరరెడ్డి అన్నారు.

ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. ట్రాన్స్‌పోర్టు మజ్దూర్‌సంఘ, మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ నంద్యాల బ్రాంచి అధ్యక్షులుగా శ్రీ ప్రభాకరరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఈనెల 12వ తేదీన నంద్యాలలో ఏర్పాటుచేసిన అభినందనసభలో శ్రీ రెడ్డి ప్రసంగించారు.

తాను కర్నూలు జిల్లా ఐ.ఎన్.టి.యు.సి. అధ్యక్షులుగా పనిచేస్తున్నానని, అది ఒక కార్మిక సంస్థేనని, ప్రస్తుతం యిక్కడ ఏర్పాటుచేసిన ట్రాన్స్‌పోర్టు మజ్దూరుసంఘ్ కూడా ఒక కార్మిక సంస్థేనని, ఇది ఏ రాజకీయ పార్టీకి సంబంధించినది కాదని, కావున కార్మికులకు సేవ చేయడమే ధ్యేయంగా ఎంచుకున్నానన్నారు. ఈ సంఘ్ అధ్యక్షపదవికి కార్మికులు, నంద్యాల డిపో టి.ఎం.ఎస్. అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్‌రెడ్డి కోరగానే ఒప్పుకున్నానని శ్రీ రెడ్డి అన్నారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎంతో సమర్థత కలిగి సేవ చేయాలనే సంకల్పం కలిగినవ్యక్తి ప్రభాకరరెడ్డి అటువంటి వ్యక్తి టి.ఎం.ఎస్. బ్రాంచి అధ్యక్షులుగా ఉండటానికి ఒప్పుకున్నందుకు తనకు ఎంతో సంతోషం కల్గిందని, వారి నేతృత్వంలో ఈ సంఘం బలమైన సంఘంగా రూపొందుతుందని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు. బ్రాంచి అధ్యక్షపదవికి సరైన వ్యక్తిని ఎన్నుకొని, వారిని ఒప్పించడంలో కృషి చేసిన నంద్యాల డిపో అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్‌రెడ్డిని శ్రీ నాగేశ్వరరావు అభినందించారు.

దళితులపై అత్యాచారాలను అరికట్టండి

అనంతపురం, జూలై 22:

రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని, ఈ సమస్యపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని కమ్యూనిస్టు విప్లవనాయకుడు, సామాజిక సమాన్యాయ కన్వీనర్ శ్రీ కె.జి. సత్యమూర్తి డిమాండ్ చేశారు. స్థానిక నేషనల్ సాయిబాబా జూనియర్ కళాశాలలో హరిజన కుళ్ళాయప్ప హత్యకు నిరసనగా రాష్ట్ర దళిత మహాసభ, అంబేద్కర్ శతజయంతి కమిటీ సంయుక్తంగా ఏర్పాటుచేసిన సంతాపసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. డా. అంబేద్కర్ శతజయంతి ఉత్సవకమిటీ అధ్యక్షుడు శ్రీ గంగప్ప సభకు అధ్యక్షత వహించారు.

రాష్ట్ర దళిత మహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ కత్తి పద్మారావు, మాజీ ఎమ్మెల్యే శ్రీ టి. సి. మారెప్పా శ్రీకృష్ణదేవరాయ యూనివర్శిటీ ప్రొఫెసర్ శ్రీ కె. వెంకటరెడ్డి, శ్రీ కృపాచార్యులు, శ్రీ హనుమంతప్ప తదితరులు సభలో పాల్గొన్నారు. (వి)

రైతన్నలారా! మెట్టభూముల్లో పండ్లతోటలు పెంచండి

రైల్వేకోడూరు, జూలై 22:

మెట్టభూముల్లో పండ్లతోటలు మామిడి, సపోటా, జామవంటి ఫలసాయాలను పెంచడంవల్ల రైతులకు గిట్టుబాటుధర లభిస్తుందని కోడూరు వ్యవసాయ పరిశోధనాధికారులు ఉద్బోధించారు. అయితే, పండ్ల తోటలు వేసే ముందు రైతులు కొన్ని మెళుకువలు తెలుసుకోవాలని, మేలురకాల అంటు మొక్కలు ఎన్నుకోవాలని, ప్రభుత్వం గుర్తించిన వ్యవసాయ పరిశోధనా కేంద్రరహిత 'అంటుమొక్కలనే ఉపయోగిస్తే తోటలకు శ్రేయస్కరమని అధికారులు తెలిపారు.

దగ్గుపాటి నియామకంపట్ల ఫరూక్ హర్షం

నంద్యాల, జూలై 22:

రాష్ట్ర తెలుగుయువత కన్వీనర్‌గా మాజీ మంత్రి శ్రీ దగ్గుపాటి వెంకటేశ్వరరావును నియమించడంపట్ల టి.డి.పి కర్నూలు జిల్లా కన్వీనర్, మాజీ మంత్రి శ్రీ ఎన్.ఎం.డి. ఫరూక్ హర్షం వెలిబుచ్చారు.

నిజాయితీపరుడు, సమర్థుడు, దీక్షాదక్షుడు, పార్టీ శ్రేయస్సుకొరకు అహర్నిశలు శ్రమించే శ్రీ వెంకటేశ్వరరావును యువత కన్వీనర్‌గా శ్రీ ఎన్.టి.ఆర్. నియమించడంపట్ల నంద్యాల్లో నేకాక రాష్ట్ర వ్యాప్తంగా కార్యకర్తలు తెలుగుదేశంపార్టీ అభిమానులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని శ్రీ ఫరూక్ తెలిపారు.

ఎ.బి.వి.పి. సంస్థాపన దినోత్సవం

నాగర్‌కర్నూలు, జూలై 22:

ప్రతిమనిషి తోటివారికి సహకరించే విధంగా ప్రవర్తించాలని పట్టణన్యాయవాది, ఎ.బి.వి.పి. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ విష్ణుమూర్తి అన్నారు. ఇటీవల ఎ.బి.వి.పి.శాఖ నిర్వహించిన సంస్థాపన దినోత్సవ సమావేశంలో ఆయన ప్రసంగించారు. 194 ప్రారంభమైన ఎ.బి.వి.పి. ఎన్నో విజయాలను సాధిస్తూ వస్తోందని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ముందంజలో వుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీ [illegible] వార్డు అధ్యక్షత వహించారు.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు

మనోజవానికిమరదలుపిల్ల - దేవి70,మీరా,లక్ష్మీకళ, రాఘవేంద్ర,వెంకటాద్రి,శీష్‌మహల్
ఆడది - జ్యోతి(రామచంద్రాపురం)
అడవిదివిటీలు - వెంకటేశ, రాజేశ్వర్,శ్రీదేవి,శోభన, అమరావతి,రాజధాని,ఆరాధన
ఆయుసింహ - దీపక్,అంజలి, పాథియేటర్,ద్వారకామాయి,గంగ, సురేష్,నవరంగ్, శ్రీకృష్ణచిత్రమందిర్(ఉప్పల్), శ్రీనివాస(రామచంద్రాపురం)
హాలోపక్కీరాప్ - సుదర్శన్35, కోణార్క
బైదీదాదా - సుభాష్
ఆగనికామం - పద్మావతి
ముద్దులమేనల్లుడు - సప్తగిరి,మనోహర్
ప్రేమపావురాలు - సుదర్శన్70
కర్తవ్యం - శాంతి,గోకుల్, సుష్మ,శ్రీనివాస(ఉప్పల్)
ప్రజలమనిషి - సంధ్య70, గీత(రామచంద్రాపురం)
మనసుమమత - శ్రీనివాస,షహీన్‌షా
రౌడీయిజంనశించాలి - రాధిక
నాగపొర్లమి - నర్తకి,అప్సర
20వ శతాబ్దం - తారకరామ
జగదేకవీరుడుఅతిలోకసుందరి- ఓడియన్,శ్రీరమణ,సత్యం
గుండమ్మకథ - విజయలక్ష్మి
నారీనారీనడుమురారి - పల్లవీడీలక్స్
శ్రావణశుక్రవారం - శ్రీలక్ష్మి
సిద్ధార్థ - రామ్
ఘటన - మేనక
పసివాడిప్రాణం - స్వామి
మామఅల్లుడు - కల్పన
అంతంకాదిదిఆరంభం - బాలాజి

హిందీ

మేరాపతిసిర్ఫ్‌మేరాహై - జమ్రుద్,ప్రశాంత్,సూరజ్, రాజాడీలక్స్,షమా,అంబ
దీవానాముజ్‌సాసహీ - పరమేశ్వరి, మంజు,మిలన్,విమల్,రామా, తిరుమల,యాదగిరి,శ్యామ్
గుమ్రాహ్‌జవానీ - ప్యాలెస్,కమల్
జర్మ్ - మహేశ్వరి,అల్కా, సంగీతాపిక్చర్‌ప్యాలెస్ (రామచంద్రాపురం)
గువాహోంకాదేవతా - రామకృష్ణ35
త్రిదేవ్ - వెంకటరమణ
ఘాయల్ - సంతోష్,అజంతా,సంధ్య35
దిల్ - సన్న,నటరాజ్
పత్తర్ కేసనమ్ - లత
మైనేప్యార్‌కియా - రామకృష్ణ70
క్రోధ్ - ప్రతాప్
ఖూన్‌భరీమాంగ్ - యశోధర
పోలీస్‌పబ్లిక్ - సత్య

ఇంగ్లీషు

అండ్‌గాడ్ క్రియేటెడ్‌వుమన్ - షాలిమార్,లాంబా, రాజ్యలక్ష్మి(ఉప్పల్)
కాక్‌టైల్ - స్కైలైన్,ఆనంద్
ఓవర్‌టోర్డ్ - సంగీత్70
జ్యూన్

"ఆమె చేసింది నేరమా?"

బ్రిటన్‌లో కిరన్‌జిత్ అహ్లూవాలియా అనే ప్రవాస భారతీయ మహిళ గడచిన ఏడాది మే 9వ తేదీన తన భర్త అహ్లూవాలియాను పడిపోతున్న సమయంలో పెట్రోలు పోసి, నిప్పు అంటించి 'దారుణంగా' చంపివేసింది. గడచిన డిసెంబర్‌లో ఆమెకు జైలుశిక్ష పడింది.

విచారణ సమయంలో కిరన్‌జిత్ నోరు విప్పలేదు. ఇటీవల జైలులో ఆమె ఒకే ఒక ప్రకటన యిచ్చింది. "మా సమాజంలో, మా మత వ్యవస్థలో అడది ఒక అటబొమ్మ! మగవాడు, అతని తరపువాళ్ళు ఆడమంటే ఆడాలి, పాడమంటే పాడాలి. నోరుమూసుకుని కూర్చోమంటే కూర్చోవాలి. ఎన్ని కష్టాలు పెట్టినా నోరు ఎత్తకూడదు. నాకు వివాహం జరిగిన తరువాత ఎలాంటి జీవితాన్ని గడుపుతున్నానో తెలుసుకోవాలన్న ఆసక్తి ఏ ఒక్కరికీ లేకపోయింది. భౌతికంగా, మానసికంగా నేను ఎంతో చిత్రహింసకు గురి అయ్యాను. దాని ఫలితమే యిది" అని ఆమె చెప్పింది. పోలీసే జైలు నుంచి ఆమె చేసిన ప్రకటన వెస్ట్ నవెక్స్ (బ్రిటన్)నోని క్రాలే పట్టణంలో వున్న ఆసియన్‌లను కంట తడిపెట్టించింది.

కిరన్‌జిత్‌ను విడుదల చేయాలంటూ క్రాలేలోని ఆసియన్లు ఒక ఉద్యమాన్ని ప్రారంభించారు. తనను చితకబాదుతున్న భర్త నుంచి కాపాడవలసిందిగా కిరన్‌జిత్ తమ దగ్గరికి వచ్చి అర్థించినప్పుడు ఆమెకు తాము సాయపడి వుండి వుంటే ఈ అనర్థం జరిగి వుండేదికాదు కదా అని వారంతా యిప్పుడు బాధపడుతున్నారు.

కిరన్‌జిత్ తమ సహాయంకోసం వచ్చినప్పుడు, దేశం కాని దేశంలో వున్నాం, ఎలాగోలా సర్దుకో అమ్మా అని బంధుమిత్రులు అప్పట్లో నముదాయించి పంపారు. వారి మాటలతో ధైర్యం తెచ్చుకుని యింటికి వెళ్ళిన కిరన్‌జిత్‌కి మళ్ళీ చేదు అనుభవాలే ఎదురయినాయి. 1989 మే 9వ తేదీన ఆమె భర్త దీపక్ అహ్లూవాలియా యింటికి వచ్చి ఆమెను చావబాది ఇనుప ఊచను కాల్చి చెంపమీద వాతపెట్టాడు. ఆ రోజురాత్రి దీపక్ నిద్రపోతున్న సమయంలో కిరన్‌జిత్ అతడి వడకమీద పెట్రోలుపోసి నిప్పు అంటించింది. లూయన్‌క్రాస్ కోర్టువారు కేసును విచారించి కిరన్‌జిత్‌కు యావజ్జీవ జైలును విధించారు.

ఆమెను విడుదలను కోరుతూ ఆసియన్లు గత వారంలోనే ఉద్యమాన్ని ప్రారంభించారు. కిరన్‌జిత్ ఆత్మరక్షణకోసమే ఈ పనికి ఒడిగట్టిందని, ఆమెకు ఎదురయిన పరిస్థితులలో ప్రతికారం తప్ప మరో గత్యంతరంలేదని, ఉద్యమ నాయకుడు పన్నానా సిద్దిక్వీ వాదిస్తున్నారు.

కిరన్‌జిత్‌ను ఆమె భర్త చితకకొట్టేవాడు. కత్తులతో పొడిచి చంపుతానని బెదరించేవాడు. మెడకుత్తాడు బిగించి చంపుతాననేవాడు! మెట్లపైన నుంచి తోసివేసేవాడు. ఆమెమీదుగా కారును పోనివ్వడానికి పలుసార్లు ప్రయత్నించాడు. ఆమెకు' యిష్టంలేక పోయినా ఆమెను బలవంతంగా అనుభవించి, సెక్స్‌పరంగా హింసించేవాడు! సంవత్సరాల తరబడి దౌష్ట్యానికి గురవుతున్న మహిళలకు ఆత్మరక్షణ అవకాశాన్ని కల్పించడం తప్ప మార్గంలేదు అని ఆయన అంటున్నారు. భర్తల నిరంతర వేధింపునకు గురయ్యే మహిళల పట్ల అమెరికాలో చూపుతున్న దాక్షిణ్యాన్ని బ్రిటన్‌లో కూడా కోర్టులు చూపగలిగితే కిరన్‌జిత్‌కు కొంత విముక్తి లభించవచ్చు.

అర్జెంటీనా అధ్యక్షుని కుటుంబంలో "తుఫాన్!"

అర్జెంటీనా అధ్యక్షుడు కార్లోస్ మెనెమ్ కుటుంబంలో తుఫాను చెలరేగింది. మెనెమ్‌కు, ఆయన కుమారునికి మధ్య వచ్చిగడ్డి పేస్తే భగ్గుమంటోంది. క్రిందటివారంలో జూనియర్ మెనెమ్ తన తండ్రిని నానా మాటలు అంటూ ఒక లేఖ వ్రాయడంతో ఈ తుఫాను మరింత ఉధృతమయింది. తన భార్యను పిల్లలను అధ్యక్ష భవనంలోకి రాకుండా నిషేధించి, వారిని తనను, తన తండ్రి "అక్కలకు" మానేసినట్లు మాన్తున్నారని ఆ లేఖలో జూనియర్ మెనెమ్ పేర్కొన్నారు. తన సోదరి జులేమా మరియా ఎవా (18) గురించి కూడా ఆయన ఆ లేఖలో ప్రస్తావించారు. మీ లేఖాంశాలతో మీ అమ్మగారు కూడా ఏకీభవిస్తున్నారా? అని అడిగిన ప్రశ్నకు జూనియర్ మెనెమ్ సమాధానం యివ్వడానికి నిరాకరించారు. అర్జెంటినాలో యిప్పుడు ఈ వ్యవహారం జనానికి [illegible]

నలభై ప్రాచీన చిత్రపటాలచోరీ

టోలన్ (ఫ్రాన్స్), జూలై 22:

మత విశేషాలను చిత్రించిన 40 చిత్రపటాలను ఒక మ్యూజియం నుండి దొంగలు ఎత్తుకుని పోయారు. చిత్రపటాలు 17, 18 శతాబ్దాల నాటివని పోలీసులు తెలిపారు.

వాల్ పట్టణంలోనున్న చాపెల్ మ్యూజియంలో దొంగలు కిటికీని పెకలించి లోపలికి పొరబడి పటాలను ఎత్తుకుపోయారు. వీటి ఖరీదు అంచనా వేయడం కష్టమని మ్యూజియం అధికారులు తెలిపారు. దుండగుల వేలి ముద్రలను పరిశీలిస్తున్నట్లు ఇంతవరకూ ఎవరిని అరెస్ట్ చేయలేదని ఇప్పటివరకూ ఫ్రాన్స్‌లో ఇలాంటివి నాలుగు దొంగతనాలు జరిగినట్లు వారు తెలిపారు.

రష్యాలో తొలి స్టాక్ ఎక్స్ఛేంజి

మాస్కో, జూలై 22: సోవియట్ యూనియన్‌లో మొట్టమొదటి స్టాక్ ఎక్స్ఛేంజి రుఏడాది అక్టోబర్ మాసంలో ప్రారంభం అవుతుంది. ఈ స్టాక్ ఎక్స్ఛేంజికి అనుబంధంగా దేశవ్యాప్తంగా బ్రోకర్ కార్యాలయాలు ఉంటాయి. చెల్యాబిన్‌స్క్‌లోని రోటరీ బ్యాంక్ ఈ స్టాక్ ఎక్స్ఛేంజికి ప్రధాన బ్యాంకుగా వ్యవహరిస్తుంది.

ఈ స్టాక్ ఎక్స్ఛేంజ్ తాలూకు 12 బ్రోకర్ ప్రతినిధి బృందాలకు సోవియట్ యూనియన్‌లోని వాణిజ్య బ్యాంకుల యూనియన్ల సముదాయం రష్యాబ్యాంకు యూనియన్ సంయుక్తంగా శిక్షణా కోర్సులను నిర్వహిస్తాయి. హెకొనామ్ బ్యాంకుసీ చుంది, బ్యాంకుల ఆర్థిక పరిశోధనా సంస్థ, సైనాన్షియల్ ఎకనామిక్ ఇన్‌స్టిట్యూట్ ఈ శిక్షణ ఇస్తాయి.

పశ్చిమ జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ ఎక్స్ఛేంజ్‌లో ఈ ఏడాది ఆగస్టు, సెప్టెంబరు మాసాలలో ఈ శిక్షణ ఇస్తారు. వాస్తవానికి ఈ స్టాక్ ఎక్స్ఛేంజిని ఏప్రిల్‌లో ప్రారంభించవలసి ఉంది. అయితే బ్రోకర్ ప్రాంచిలు సంసిద్ధంగా లేకపోవడంతో ప్రారంభోత్సవ కార్యక్రమం వాయిదా పడింది.

ఇప్పటికే 500 కంపెనీలు, 36 బ్యాంకులు తమ వాటాలను విడుదల చేసేందుకు అంగీకరించాయి. వాటాలను కొనుగోలు చేసేందుకు 371 సంస్థలు సంసిద్ధత వ్యక్తం చేసాయి.

విశ్వదర్శనం

ప్రకృతిసంపద రక్షణకు నడుంకట్టిన జర్మన్‌లు!

ఉభయ జర్మనీల ఏకీకరణ ప్రక్రియ ప్రారంభం కావటంతో పరిసరాల పరిరక్షణ శాస్త్రవేత్తల దృష్టి ఇప్పుడు తూర్పుజర్మనీలోని కొండలు, కోనలు, అడవులు, జలాశయాలు, చిత్తడి నేలలపై పడుతోంది. తూర్పు, పశ్చిమ జర్మనీల సరిహద్దు పొడవు 1378 కిలోమీటర్లు. ఈ సరిహద్దులోనే ఇటు కొంత భూభాగాన్ని తమ్ముకు ప్రాంతంగా ఇంతవరకు ఉంచారు. ఈ సరిహద్దులోనే పోర్ట్ పర్వతాలు ఉన్నాయి. వీటిలో 1142 మీటర్ల ఎత్తయిన బ్రోకెన్ పర్వతం పెద్దది. స్థానికులు దీనినే ప్రపంచంలోకెల్లా ఎత్తయిన పర్వతంగా భావించేవారు. 1961 లో తూర్పు జర్మనీ ఈ పర్వత ప్రాంతాన్ని మూసివేయడంతో అప్పటినుంచి ఎవరూ దీనివైపుకి వెళ్లలేదు. ఉభయ జర్మనీల విలీనీకరణ ప్రక్రియ ఆరంభం కావటంతో కదలిన ఏప్రిల్ మధ్య కాలం నుంచి విహార యాత్రికులు, పర్వతారోహకులు, పరిశోధకులు ఈ పర్వత ప్రాంతాన్ని సందర్శిస్తున్నారు. విహార యాత్రికుల సంఖ్య ఎక్కువయితే ఈ పర్వతంమీద లభించే అరుదయిన ఓషధులు అంతరించిపోయే ప్రమాదం ఉంది. పర్వతానాన



తూర్పుజర్మనీ సరిహద్దులోని అడవులు, చిత్తడి నేలలు

దాదాపు వంద సంవత్సరాల క్రితం కొంతమంది వృక్ష శాస్త్రజ్ఞులు పెంచిన అరుదయిన ఓషధీవనాన్ని కాపాడటానికి ప్రయత్నాలు ప్రారంభమయినాయి. ఉత్తరాదిన బాల్టిక్ సముద్రతీరం మొదలుకొని, రోన్ పర్వతాల వరకు సరిహద్దులో వున్న అడవులను, చిత్తడి నేల ప్రదేశాలను బవేరియా సరిహద్దులోని థురింగియన్ అడవులను యాత్రికులు, అన్వేషకుల బారినుంచి కాపాడే బాధ్యతను ఉభయ జర్మనీల పరిసరాల పరిరక్షకులు చేపట్టారు. హార్జ్ పర్వతాల మీద యాత్రికులు విహారించటానికి వీలుగా ఒక నేషనల్ పార్క్‌ను ఏర్పాటుచేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనివల్ల మిగిలిన ప్రదేశాలకు యాత్రికులు వెళ్లే వీలు ఉండదు. ఎల్బేనది పరీవాహక ప్రాంతంలో తాబేళ్లు, పీతల్లు మొదలయిన జలచరాల సంతతిని కాపాడటానికి కూడా శాస్త్రజ్ఞులు చట్టపరమయిన చర్యలు తీసుకొంటున్నారు. తూర్పుజర్మనీలోని ల్యూబెక్ పట్టణానికి సమీపంలో సరిహద్దుకు 37 కిలోమీటర్ల ఈవల వున్న షాల్సీ సరస్సు అరుదయిన పక్షులకు అవాసంగా వుంటోంది. పశ్చిమ జర్మనీ నుంచి, తూర్పు జర్మనీలోని వివిధ ప్రదేశాల నుంచి యాత్రికులు ఈ సరస్సుకు విహార యాత్రకు రావటం ప్రారంభిస్తే పశ్చిమ జర్మనీలోని సరస్సులకు ఇప్పుడు పట్టిన గతే పడుతుందని శాస్త్రవేత్తలు భయపడుతున్నారు. "ప్రకృతి సంపదను పరిరక్షించుకోవటానికి మనం ఎంత వేగంగా పని ప్రారంభిస్తే అంత మంచిది" అని తూర్పు జర్మనీ పరిసరాల పరిరక్షణ శాస్త్రవేత్త ఒకరు అన్నారు. పదిమందీ నడిచే దారిలో పచ్చగడ్డి కూడా మొలవదు కదా!

మండేలా విమానానికి బాంబు బెదరింపు

జోహాన్స్‌బర్గ్, జూలై 22:

అంతర్జాతీయ పర్యటనలో భాగంగా మాపుటో చేరుకున్న ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ (ఎ.ఎన్.సి.) నాయకుడు నెల్సన్ మండేలా అక్కడినుంచి తిరిగి రావడానికి ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవలసి వచ్చింది. మాపుటో నుంచి దక్షిణాఫ్రికాకు తిరిగివచ్చడానికి బయలుదేరిన మండేలాను చాంబు బెదరింపు సమాచారం అందడంతో ఆగిపోవలసి వచ్చింది. ఎట్టకేలకు బోయింగ్ 737 విమానంలో ఆలస్యంగా ఆయన అక్కడికి చేరుకోగలిగారు.

మాపుటోలో అధ్యక్షుడు జోఖయిమ్ చిశానోను కలుసుకున్న అనంతరం స్వదేశానికి తిరిగి రావడానికి ఒక వారం నుంచి వుండేలా చేస్తున్న ప్రయత్నాలు విఫలం కావడంతో చివరికి మొజాంబిక్ అధ్యక్షుడి ప్రత్యేక విమానంలో బయలు దేరడానికి నిర్ణయించుకున్నారు. అయితే అందులోకూడా బాంబు వున్నట్లు సమాచారం అందడంతో ఆ ప్రయత్నం కూడా విఫలమయింది. ఇదిలా వుండగా మొజాంబిక్ సరిహద్దు ప్రాంతాలలోవున్న దక్షిణాఫ్రికా తిరుగుబాటుదారులు ఎ.ఎన్.సి. కార్యకర్తలపై దాడి చేయడంతో అక్కడ గట్టి బందోబస్తును ఏర్పాటుచేశారు.

నాజీలచేతిలో 40 లక్షల మంది హతం!

వార్సా, జూలై 22:

నరహంతక నాజీలు 40 లక్షల మంది ప్రజల్ని అతి కిరాతకంగా, క్రూరంగా ఊచకోత కోశారని పోలిష్ చరిత్రకారులు చెప్పినట్లు వార్సా వార్తాపత్రిక పేర్కొన్నది.

అస్కిచిట్జ్ మ్యూజియం అధిపతి ఎడాన్ సిసేపోపర్ నాయకత్వంలో జరిపిన అధ్యయనంలో పది నుంచి పదిహేను లక్షలమంది యూదుల్ని చంపేశారని తేలినట్లు పోలిష్ సాలిడారిటీ కార్మిక పత్రిక గజెటావైబోర్సాకె పేర్కొన్నది.

11 లక్షల మంది యూదులు, 15 లక్షల మంది పోలెండ్ ప్రజలు, 23వేల మంది రోమన్లను చంపేశారు. 15వేల మంది యుద్ధంలో దొరికిన పోలియట్ ఖైదీలను చంపేశారు. ఖైదీలు రాసిన ఉత్తరాలు ఆధారంగా ఈ అధ్యయన బృందం ఈ విషయాల్ని కనుగొన్నది. ఒక్క అస్కిచిట్జ్ డెత్ క్యాంప్‌లోనే 15 లక్షల మంది ప్రజల్ని చంపేశారు.

రష్యాలో మట్టిగోడల యిళ్ళు!

రష్యాలో కొన్ని లక్షల మట్టి గోడల ఇళ్ళు రాబోతున్నాయి. అయితే మామూలు మట్టిగోడలకు, ఈ యిళ్ళ గోడలకు చాలా తేడా వుంటుంది. ఆంగ్లో-అమెరికన్ యంత్రాల సాయంతో మామూలు మట్టిని బ్లాకులుగా అభివృద్ధి గోడలను నిర్మిస్తారు. ఈ గోడలకు కమ్యూనింగ్ అవసరమే వుండదు.

ఈ శతాబ్దాంతంలోగా సోవియట్ యూనియన్‌లో గృహనిర్మాణ సమస్యను పరిష్కరించడానికి అధ్యక్షుడు మిఖాయిల్ గోర్బచెవ్ ఒక బ్రహ్మాండమయిన పథకాన్ని యిటీవల ప్రకటించారు. ఈ పథకాన్ని అమలు జరిపి దాదాపు 6 కోట్ల గృహాలను నిర్మించడం కోసం రష్యన్లు ఆంగ్లో-అమెరికన్ యంత్రాలకోసం ప్రయత్నాలు చేస్తున్నారు. టెర్రా-వర్ల్డ్ వైడ్ కంపెనీ అనే సంస్థ గోడలను నిర్మించే యంత్రాన్ని తయారు చేసింది. ఈ యంత్రాన్ని రాబర్ట్ గ్రాస్ అనే ఆయన కనిపెట్టారు. బ్రిటిష్ పెర్కిన్స్ ఇంజన్ సాయంతో ఈ యంత్రం పనిచేస్తుంది. రష్యాలో యిప్పటికే యిలాంటి యంత్రాలు 60 వరకు వున్నాయి. 1992 నాటికి వీటి సంఖ్య రెండువేలకు పెరగవచ్చునని కొంటున్నారు.

గ్రాస్ మొదట ఈ యంత్రాన్ని రష్యాకు తీసుకువచ్చి, అది పనిచేసే విధానాన్ని ప్రదర్శించి చూపుతున్న సమయంలో రష్యన్లు కొండల్లోనుంచి 250 టన్నుల రబ్బీనును తెప్పించి దాంతో ఇల్లు కట్టి చూపించవలసిందిగా నవాలు చేశారు. గ్రాస్ పదిరోజులలో ఆ దుమ్మును బ్లాకులుగా తయారుచేసి వాటితో గోడలు నిర్మించి యిల్లు కట్టి చూపించాడు. ఆ యింటిని ప్రతిరోజూ ఎంతోమంది చూసిపోతున్నారు. రష్యన్ టి.వి.లో కూడా దీనిని చాలా సందర్భాలలో చూపించారు.

హాంగ్‌కాంగ్‌లో సలింగ సంపర్కం ఇక నేరంకాదు!

కమ్యూనిస్టు చైనా 1997లో హాంగ్ కాంగ్‌పై ఆధిపత్యాన్ని స్వీకరించబోతోంది. దీంలోగానే మానవ హక్కుల పరిరక్షణకు కట్టుదిట్టమయిన ఏర్పాట్లు చేయాలని హాంగ్ కాంగ్ ప్రభుత్వం గట్టి పట్టుదలతో వుంది. ఈ కృషిలో భాగంగా పెక్కు శాసనాలను హాంగ్ కాంగ్ శాసనమండలి ఆమోదిస్తోంది. సలింగ సంపర్కులకు స్వేచ్ఛను ప్రసాదించే చట్టం యిందులో ఒకటి. దీనిని జూలై 11వ తేదీన శాసన మండలి ఆమోదించింది. దీనివల్లకారం యుక్తవయస్సు వచ్చినవారు సలింగ సంపర్కం (రహస్యంగా) చేసుకోవడం ఇక నుంచి ఎంత మాత్రమూ నేరం కాలేదు. ఇంతకుముందు యిలాంటి కార్యకలాపాలలో పాల్గొన్న వారికి యావజ్జీవ శిక్ష వరకు శిక్షలువడేవి.

సలింగ సంపర్క కార్యకలాపాలపై బ్రిటన్‌లో 23 సంవత్సరాల క్రితమే ఆంక్షలను తొలగించారు. బ్రిటిష్ వలస అయిన హాంగ్ కాంగ్‌లో అధిక సంఖ్యాకులు చైనీయులు. వీళ్ళకు సంప్రదాయబద్ధమయిన జీవనం అంటేనే ఎక్కువమక్కువ. సలింగ సంపర్కులను ఎంత మాత్రం గౌరవించరు. "సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్" అనే ఆంగ్లపత్రిక తాజాగా జరిపిన సర్వేలోకూడా దాదాపు 50 శాతం మంది సలింగ సంపర్కం నేరం అన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. నేరం కాదని 37 శాతం మంది భావించారు. ఏమైనా ప్రభుత్వం నేరాల జాబితాలోనుంచి ఈ కార్యకలాపాల్ని తొలగించి వేసింది.

1959 నాటికే ఎయిడ్స్!

యిప్పుడు ప్రపంచంలో ఏ పత్రికను తిరగవేసినా 'ఎయిడ్స్' వ్యాధి గురించే వార్తలకలు, ఉదంతాలు వుంటున్నాయి. 1970 దశకంలో ఎయిడ్స్ వ్యాధి ప్రారంభమయిందని మొదట అనుకున్నారు. కాని 1959లోనే ఒక బ్రిటిష్ నావికుడు ఎయిడ్స్ వ్యాధితో మరణించాడని, పరిశోధకులు కనుగొన్నారు. అంటే ముందు ఊహించినదానికన్నా చాలా సంవత్సరాలకు ముందే ఈ వ్యాధి వుందనేది యిప్పుడు బయటపడింది. ఉత్తర ఇంగ్లండ్‌లోని మాంచెస్టర్ విశ్వవిద్యాలయ వైద్య కళాశాలకు చెందిన ముగ్గురు పరిశోధకులు బ్రిటిష్ నావికుని మృతదేహం నుంచి తీసి పదిలపరచబడ్డ [illegible] పారను పరిశీలించిన తరువాతనే ఈ విషయాన్ని వెల్లడించారు.

వాణిజ్యవీధి

లఘుపరిశ్రమల ఉత్పత్తులకు 'బ్రాండ్'పేరుతో మార్కెటింగ్

న్యూఢిల్లీ, జూలై 22:

లఘుపరిశ్రమలు చేసే ఉత్పత్తులను ఒకే "కామన్ బ్రాండ్" పేరుతో గ్రూప్ మార్కెటింగ్ చేసే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తోంది.

కేంద్ర లఘుపరిశ్రమలశాఖ సహాయ మంత్రి శ్రీ శ్రీకాంతజెనా పై విషయాన్ని వెల్లడించారు. మొదట డిటర్జెంట్ పౌడ్ (డిటర్జెంట్ పౌడరు) ప్రయోగాత్మకంగా మార్కెటింగ్ చేస్తామని, యిది విజయవంతమైనచో యితర ఉత్పత్తులకు కూడా "గ్రూప్ మార్కెటింగ్" పద్ధతిని విస్తరిస్తామని ఆయన చెప్పారు.

ఇక్కడ నారాయణ ఇండస్ట్రీస్ అసోసియేషన్ 16వ వార్షిక సర్వసభ్యసమావేశంలో మాట్లాడుతూ, లఘుపరిశ్రమలకు పెద్ద సమస్య బహుశా మార్కెటింగ్ అని ఆయన అన్నారు. లఘుపరిశ్రమలవారు కొద్దిపాటి ద్రవ్యవనరులతో అడ్వర్టైజ్‌మెంట్లపై తగినంతగా ఖర్చు చేసే స్థితిలో లేనప్పుడు, పెద్ద పరిశ్రమలవారితో పోల్చిచూస్తే యిది వారికి లోటుగానే వుందని, మార్కెట్‌లో "బ్రాండ్" పరును పెంపొందించుకోవడంలో పెద్ద పరిశ్రమలవారు పెద్ద మొత్తాలను ఖర్చు చేస్తారని శ్రీ జెనా అన్నారు. లఘుపరిశ్రమల ఉత్పత్తుల "గ్రూపు మార్కెటింగ్"ను పెంపొందిస్తే వాటికి ఈ యిబ్బంది తప్పుతుందన్నారు.

లఘుపరిశ్రమలపై అధికారుల కంట్రోళ్లు తగ్గించబడుతాయని, అనవసరంగా అధికారుల జోక్యాలు యికమీదట వుండవని, ఇన్‌స్పెక్టర్ల తనిఖీలు కనీసస్థాయికి తగ్గించేందుకు ఈ వరకే చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు.

అంతర్జాతీయ వాణిజ్యప్రదర్శన

ఈ ఏడాది ఆగస్టు నుంచి డిసెంబరు వరకు జర్మనీ, బ్రిటన్, ఫ్రాన్సు, ఇటలీ, అమెరికా, జపాన్, సింగపూర్‌లలో పారిశ్రామిక, వినిమయ వస్తువుల అంతర్జాతీయ వాణిజ్యప్రదర్శనలు నిర్వహిస్తారు. ప్లాస్టిక్, రబ్బరు, యంత్రపరికరాలు, పాదరక్షలు, ఆటోమొబైల్, విద్యుత్ సామాగ్రి వంటివి ప్రదర్శనలలో వుంచుతారు.

పన్ను మినహాయింపు యంత్రాలు దిగుమతి నిమిత్తం భారత ప్రభుత్వం అనుసరించే విధానాలు ప్రోత్సాహకరంగా వున్నందున భారతీయ వాణిజ్య, పారిశ్రామికవేత్తలు ఈ ప్రదర్శనలలో పాల్గొంటారు. ఎగ్జిబిటర్లు లేదా స్రేక్షకులుగా వుంటారు. వివరాలకు వాణిజ్యవేత్తలు, పారిశ్రామికవేత్తలు బొంబాయిలోని అర్బిట్-1127, మిడ్‌వే అపార్టుమెంట్స్, లూకాస్ టి.వి.ఎస్ ఎదురు గాగల చిరునామా వద్ద సంప్రతించవచ్చు.

స్టైల్స్ ఇండియా లిమిటెడ్

ప్రఖ్యాత సిరమిక్ టైల్ సంస్థ స్టైల్స్ ఇండియా లిమిటెడ్: తిరుపతిలో మయూరి హోటల్‌లో వివిధరకాల సీమియం సిరమిక్ టైల్స్ ప్రదర్శన నిర్వహించింది. వీటి నిర్మాణానికి ఒక ప్రత్యేకమైన టెక్నాలజీ అనుసరించారు. 'సాక్మ్ ఇంపిజియారిటీ' అనే ప్రపంచ ప్రఖ్యాత సంస్థ నుంచి ఈ సాంకేతిక సహాయాన్ని పొందారు. ఎలాటి పగుళ్లు, లోపాలు వీటిలో కనుపించవు.

గోడలకు, నేలపైన పరచడానికుపకరించే రకరకాల రంగుల టైల్స్‌ను ఈ కంపెనీ ప్రదర్శించింది.



వినియోగదారులతో బ్యాంకు రుణవిభాగం జనరల్ మేనేజర్ శ్రీ ఎ.ఎన్.కృష్ణ, ఆంధ్రప్రదేశ్ విభాగం రీజనల్ మేనేజర్ శ్రీ పి.వి.రావు, బ్యాంకు దక్షిణ విభాగం అసిస్టెంట్ మేనేజర్ శ్రీ జయరాం.

అన్నిరంగాల సేవలలో బ్యాంక్ ఆఫ్ బరోడా ముందంజ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 22:

వినియోగదారులకు సేవలను అందించడంలో బ్యాంక్ ఆఫ్ బరోడా దేశంలో ప్రథమస్థానంలో ఉంది. బ్యాంకు డిపాజిట్ల సేకరణలోను, వ్యవసాయ, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, గృహవసతి, స్వయంఉపాధి పథకాలకు రుణసౌకర్యం కల్పించడంలో బ్యాంకు ఆఫ్ బరోడా జాతీయంచేసిన బ్యాంకులలో మూడవ స్థానం ఆక్రమించిందని ఈ బ్యాంకు రుణవిభాగం జనరల్ మేనేజర్ శ్రీ ఎ.ఎన్.కృష్ణ, ఆంధ్రప్రదేశ్ విభాగం రీజినల్ మేనేజర్ శ్రీ పి.వి.రావు, ఈ బ్యాంకు దక్షిణ విభాగం అసిస్టెంట్ మేనేజర్ శ్రీ జయరాం ఆంధ్రపత్రిక ప్రతినిధికి తెలిపారు.

చిన్న సాయంత్రం నగరంలో గేట్‌వే హోటల్‌లో బ్యాంక్ ఆఫ్ బరోడా వినియోగదారుల సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

ఈ బ్యాంకు ద్వారా రుణసౌకర్యం పొంది గణనీయమైన పారిశ్రామిక ఉత్పత్తులను, వ్యాపారాన్ని సాగిస్తున్న పలువురు లఘుపరిశ్రమలు, మధ్యతరహా పారిశ్రామికవేత్తలు, స్వయంఉపాధి పథకాల ద్వారా ఆర్థికప్రగతికి దోహదపడుతున్న ప్రోత్సాహిక పారిశ్రామికవేత్తలు పాల్గొనారు.

తమ బ్యాంకు వినియోగదారుల నుంచి చెప్పుకోతగిన విధంగా ఫిర్యాదులు ఏమీ రావడంలేదని కొన్ని బ్రాంచీలలో రుణాల మంజూరులోను, చెక్కులను నగదుగా మార్చుకోవడం జాప్యం జరుగుతున్నదనే ఫిర్యాదులు తప్ప మరే ఇతర ఫిర్యాదులు లేవని ఈ బ్యాంకు దక్షిణ విభాగం అసిస్టెంట్ మేనేజరు శ్రీ జయరాం తెలిపారు.

దక్షిణాది రాష్ట్రాలలో వేయికోట్ల రూపాయల డిపాజిట్లను తమ బ్యాంకు సేకరించిందని వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు ఇతోధికమైన రుణసౌకర్యాన్ని కల్పిస్తున్నామని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు; కేరళ రాష్ట్రాలలో తమ బ్యాంకుకు 189 శాఖలు, 52 విదేశీ శాఖలు ఉన్నాయని, ఆంధ్రప్రదేశ్‌లో మరిన్ని శాఖలను నెలకొల్పడానికి సర్వేను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

తమ బ్యాంకు మొత్తం అన్ని శాఖలలో 13వేల కోట్ల రూపాయల మేరకు రుణాలు, అడ్వాన్సుల రూపంలో వినియోగదారులకు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.

వ్యవసాయరంగానికి 18శాతం, లఘుపరిశ్రమల రంగానికి 25 శాతం మొత్తం 43 శాతం రుణ సౌకర్యాన్ని ఈ రెండు రంగాలకు కల్పించామని ఆయన వివరించారు.

స్వయం ఉపాధి పథకాలకు, చిన్న వ్యాపారాలు చేసుకునేవారికి, రిక్షాలు నడుపుకొనేవారికి పలు పథకాల ద్వారా రుణసౌకర్యం కల్పించామని "బహిళ సేవా విభాగం" ద్వారా లబ్ధిపొందిన వారు తమ బ్యాంకుకు వాయిదాల పద్ధతిలో రుణాలను చెల్లిస్తున్నారని ఆయన తెలిపారు.

ఈ సంవత్సరం డిపాజిట్ల సేకరణ పెరుగుదల 22శాతం ఉండవచ్చునని ఆశిస్తున్నామని ఆయన చెప్పారు.

గృహ నిర్మాణ పథకాలకుగాను 5 సంవత్సరాల డిపాజిట్లు చేసినవారికి రుణాలు ఇస్తున్నామని ఈ పథకంవల్ల వినియోగదారుల నుంచి మంచి ప్రతిస్పందన వచ్చిందని ఆయన చెప్పారు.

డిపాజిట్లను మరింత ఎక్కువగా ప్రజల నుంచి సేకరించడానికి వినియోగదారుల సమావేశాలను ఏర్పాటుచేస్తున్నామని ఆయన తెలిపారు.

ప్రవాస భారతీయుల నిధుల డిపాజిట్ల విషయంలో తమ బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరువాత రెండవస్థానంలో ఉన్నదని రుణవిభాగం జనరల్ మేనేజర్ శ్రీ కృష్ణన్ తెలిపారు.

దేశంలో తమబ్యాంకు రైతులకు ఇచ్చిన 10వేల రూపాయలలోపు రుణాలు మాఫీకి సంబంధించి ఆ రుణాలు ఎంత మేరకు ఉన్నాయనే విషయంలో వివరాలను రూపొందిస్తున్నామని ఆయన తెలిపారు.

ఈ బ్యాంకు ద్వారా రుణసౌకర్యం పొంది పారిశ్రామిక ఉత్పత్తిలో ప్రగతి పథంలో ఉన్న అల్యూమినియం ఇండస్ట్రీస్ లిమిటెడ్ హైదరాబాద్ నిర్వహణ విభాగం జనరల్ మేనేజర్ శ్రీ కె.కె. ఏళ్ళె ఆంధ్రపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ లింగంపల్లిలో ఉన్న తమ ఫ్యాక్టరీ 5 కోట్ల రూపాయలను బ్యాంక్ ఆఫ్ బరోడా నుంచి రుణంగా తీసుకున్నామని ప్రస్తుతం తమ ఫ్యాక్టరీ ఏడాదికి 30 కోట్ల రూపాయలమేరకు వ్యాపారం సాగిస్తున్నదని రుణసౌకర్యం విషయంలో ఈ బ్యాంకుమంచి ఏ విధమైన ఇబ్బందిని ఎదుర్కోలేదని చెప్పారు.

చిన్నపరిశ్రమగా ప్రారంభించిన తమ ఫ్యాక్టరీ బ్యాంక్ ఆఫ్ బరోడా ఆర్థిక సహాయంతో మధ్యతరహా పరిశ్రమగా రూపొందిందని ఆయన చెప్పారు.

ఈ బ్యాంకు ద్వారా రుణసౌకర్యం పొందిన మరో పారిశ్రామికవేత్త అశోకా బిస్కెట్స్ కంపెనీ అధినేత శ్రీ రాజేంద్రసింగ్ మాట్లాడుతూ ఈ బ్యాంకు ఆర్థికసహకారంతో ప్రారంభించిన తమ కంపెనీ సాలుకు 10 కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్నదని చెప్పారు.

ఈ బ్యాంకు నుండి 25 లక్షల రూపాయలు మాత్రమే తమ కంపెనికి రుణంగా తీసుకున్నానని పరిశ్రమల స్థాపనకు హైదరాబాద్‌లోని ఈ బ్యాంకు అధికారులు ఎంతగానో సహాయసహకారాలు, ప్రోత్సాహం ఇస్తారని ఆయన చెప్పారు.

భారతీయ కంపెనీలకు వడ్డీలేని విదేశీఅడ్వాన్సులు

బొంబాయి, జూలై 22:

విదేశీ సహకార సంస్థల నుండి వడ్డీలేని అడ్వాన్సులను తీసుకునేందుకు భారతీయ కంపెనీలను ఆర్.బి.ఐ. అనుమతించింది.

ప్రాథమిక ఖర్చులకుగాను వాడుకునేందుకు ఈ అడ్వాన్సులను ఆర్.బి.ఐ. అనుమతిస్తోంది. తరువాత షేర్లు జారీ చేసినప్పుడు ఈ అడ్వాన్సులను, షేర్ల క్రింద, కొన్ని షరతులకు లోబడి సర్దుబాటు చేసుకోవడం జరుగుతుంది. విదేశీ సహకారసంస్థలు ఈక్విటీషేర్లు తీసుకోవడానికి ప్రభుత్వం తుది ఆమోదం యివ్వవలసి

సైన్స్-సైన్స్

మాట్లాడే జంతువు మనిషి గురించి...

మనిషి మాట్లాడే రెండుకాళ్ళ జంతువని, మనిషికి జంతువుకూ ఏవిధమైన భేదమూ లేదని నేడు కొందరు వాదిస్తున్నారు. బుద్ధి కుశలతలో, తెలివితేటలలో, జ్ఞాపకశక్తిలో అన్ని జంతువులకన్నా మనిషిది పైచేయి మాత్రమే కావచ్చుకాని, జంతువుల నుండి మనిషి పూర్తిగా వేరుపడడం లేదని తెలియజేస్తున్నారు. ఇది నిజమా?

ఆహారసముపార్జనకై మనిషి ఎలాగైతే శ్రమపడుతున్నాడో, అదేవిధంగా జంతువులుకూడ శ్రమపడుతున్నాయి. మంచి చెడూ ఎన్నికలో, ఇది తిన వచ్చు, ఇది తినరాదు అనే నిర్ణయం తీసుకోవడంలో, జంతువులుకూడ మనుష్యులవలెనే ప్రవర్తిస్తాయి. అయితే కొన్నిరకాల జంతువులు అన్ని రకాలవాటిని ఏమాత్రమూ విచక్షణలేకుండా తింటాయి. (ప్రవృత్తిరీత్యా గడ్డికూడ తినే కొందరుమనుష్యుల్లాగా!) ఆహారాన్ని సంపాదించుకొనేటప్పుడు శత్రువుల కంటబడకుండా, ఒకవేళ కంటబడ్డా అతి చాకచక్యంగా ఎంతో మెలుకువగా తప్పించుకొంటూ, జంతువులు తిరుగాడుతుంటాయి. అంటే అవి ఎంతో జాగురూకతతో మసలుతూ ఉంటాయని భావించవచ్చు. ఈ విషయంలో అవి మనుష్యులకేమాత్రమూ తీసిపోవు.

అంతా ఒకటేనా?

ప్రకృతిపరమైన యిబ్బందులనుంచి తప్పించుకొనేందుకు, సురక్షితమైన మనుగడను కొనసాగించేందుకు మనుష్యులమధ్యే గూళ్లను నిర్మించుకోవడం, గుహలలో తలదాచుకోవడం, పొదలలో నక్కి వుండడం, గోతులలో దాగివుండడం-ఇలా రకరకాలుగా అందుబాటులోవున్న సౌకర్యాలను, ఈ జంతువులు అనుభవిస్తూవుంటాయి. సంఘజీవనం, నాయకత్వం యిత్యాది లక్షణాలుకూడా జంతువుల్లో బాగా ప్రబలివుండడం విశేషం. వాటికి భాష రాకపోయినా అరుపులు, చరుపులుద్వారా పరామర్శించుకొంటూ వుంటాయి.

అక్షరరూపానికి జ్ఞానప్రకటన రావాలంటే [illegible] తంతో సంక్లిష్టమైన నాడీ వ్యవస్థ వుండాలి. మనిషి [illegible] జంతువులు అతి తక్కువస్థాయిలోనివి. [illegible] నిర్మాణంనుంచి విరోదేదు. కష్టసుఖాలు [illegible] డం, పుట్టుకోవడం, తల్లిపిల్లలు [illegible] కోవడం, తల్లికోసం [illegible], పిల్లలకోసం తల్లులు ఆరాటపడడం, మానులను గుర్తించడం, ప్రమాదాలనుగుర్తించడం, తమ నివాసస్థలాన్ని అనాయాసంగా చేరుకోవడం మొదలైన పనులన్నీ జంతువులు ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నాయి. ప్రకృతి వైపరీత్యాల పాలౌతామని భావించినపక్షంలో జంతువులు వలసపోవడమో ("మైగ్రేషన్") లేక నిద్రలోకి జారిపోవడమో (("హైబర్ నేషన్") చేస్తాయి. మనిషికున్నట్లే వాటికీ ఆకలి, దప్పికా, కామవిదర్పికా వున్నాయి. సంభోగ విధానంలోకూడ పెద్ద భేదంలేదు. ప్రత్యుత్పత్తి దశలన్నీ ఒకేలా వున్నాయి. గర్భధారణ, ప్రసవం అంతా ఒకటే. మౌలికమైన వ్యత్యాసం ఎక్కడా కనిపించదు.

తేడా ఎక్కడ?

భౌతిక దృక్పథంలో "అనాలిసిస్" యిస్తే మనిషీ జంతువూ ఒకటేనని చెప్పవలసివుంటుంది. కాస్త శాస్త్రీయంగా ఆలోచిస్తే కాదు అని స్పష్టంగా బోధపడుతుంది. మనిషి భవిష్యత్తును ఊహించగలడు. పరిసరాల్ని గురించి ఆలోచించగలడు. వివేచనతో, సంస్కారంతో అనుభవాన్ని నెమరువేసుకోగలడు. ప్రకృతినిగురించి ఎప్పుడైతే అతడు విచక్షణతో పరిశీలించడం మొదలుపెట్టాడో, అప్పుడే అతనికొక విశిష్టత వచ్చింది. విజ్ఞత అతని కున్నది. నాడీ వ్యవస్థ ఎంత సంక్లిష్టంగా, పరిపూర్ణంగావున్నా ఈ విజ్ఞతకీ, పరిష్కారానికీ జవాబుచెప్పలేదు. ఆ శక్తి మనిషికున్నది. అయితే అదంతా మనిషిశక్తేనా అంటే సమాధానంలేదు.

కాబట్టి మనిషి, జంతువు కాదని భావించాలి. కాదూ కూడదంటే విజ్ఞత వున్న ఏకైక జంతువు మనిషిని చెప్పాలి. ఎందుకంటే రాయడం, మాట్లాడడం వంటివి వింపాంజీలుకూడా చేస్తున్నాయి కదా!

- డాక్టర్ బాబు

మాదక ద్రవ్యాలను విక్రయించే ఒక వ్యక్తిని మధ్య బొంబాయిలోని నివాసులు పట్టుకుని స్థంభానికి కట్టివేసి మెడలో చెప్పులు వేలాడదీశారు.

"విలువలుకాదు; లక్ష్యసాధనముఖ్యం!"

అబద్ధం ఆడినా అతికే విధంగా వుండాలంటారు. అతికే విధంగా అబద్ధాని ఆడగలవారనేకులు నిజజీవితంలో విజయులవరంటరలు సందర్భాలు అనేకం వున్నాయి. అబద్ధం అతుక్కపోతే అనేక అనర్థాలకు దారితీస్తుంది. ఆ తరువాత ఆయన నిజంచెప్పినా నమ్మేవారు అరుదు. అందుకే నీతిన్, నిజాయితీని అనుసరించేవారు ఎంతో నిష్ఠగావుంటారు.

అందుకు ఏమాత్రం భంగం సంభవించినా బహిరంగంగా క్షమాపణ చెప్పటమేకాక ఆత్మవిమర్శ చేసుకుంటారు. తమ పొరపాట్లనేకాదు. ఇతరుల పొరపాట్లకు, తప్పిదాలకూ కూడా తాము ప్రాయశ్చిత్తం చేసుకుంటారు. మహాత్మాగాంధీ నిరశనదీక్షలన్నీ ఈ కోవకు చెందినవే. ఆయన విలువలు అలాంటివి. ఆయన నైతిక విలువలు అలాంటివి. అందుకే ఆయన దేశానికి స్వాతంత్ర్యం సముపార్జించగలిగారు. ఆయన సహచరులలో ఆయనతో సరిసమానులైన త్యాగధనులు, మహానాయకులు వందలు, వేలల్లో వున్నా ఆయన స్థాయికి వారు ఎదగలేదు. ఎదగాలని ఆశించలేదు కూడ. వారికి నైతిక విలువలు ముఖ్యం కాదని కాదు. అవి ఎంత ముఖ్యమో సమకాలీన ప్రాపంచిక వాస్తవాలూ అంత ముఖ్యం. ఈ రెండింటికీ సమన్వయం సాధించటంద్వారా ప్రధాని నెహ్రూ నవభారతనిర్మాతకాగలిగారు. ఇంత వరకూ అందరూ అంగీకరిస్తారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన ఇందిరాగాంధీ హయాంలో నైతిక విలువలకు ప్రాధాన్యత తగ్గి వాస్తవాలకూ, లక్ష్యసాధనకూ ప్రాధాన్యత హెచ్చింది. శ్రీమతిగాంధీ తన లక్ష్యాన్ని 'అదే అనాటి ప్రతిష్ఠాల' మాటల్లో చెప్పాలంటే తన స్వార్థాన్ని సాధించుకోవటానికి నైతిక విలువలకు పూర్తిగా తిలోదకాలు యిచ్చి నీతిబాహ్యమైన పద్ధతులు అనుసరించారని, రాజీవ్‌గాంధీ హయాంలో ఈ విలువలు మరింత దిగజారిపోయి ప్రజాస్వామ్యవ్యవస్థే భూస్థాపితమైందనీ ప్రతిష్ఠాలవారేకాక కాంగ్రెస్ నుంచి బయటికి వచ్చిన వారు కూడా ప్రజలకు నచ్చచెప్పగలిగారు. తత్ఫలితంగా రాజీవ్‌గాంధీ ప్రభుత్వం పతనమైంది. దేశరాజకీయాలలో నైతిక విలువలను, ప్రజాస్వామ్య సత్సంప్రదాయాలను పునరుద్ధరిస్తామంటూ ముందుకువచ్చిన శ్రీ వి.పి.సింగ్, శ్రీ రామకృష్ణ హెగ్డే ప్రభృతులకు ఆదిలో పత్రికలవారూ, ఆతరువాత ప్రజలూ పట్టంగట్టారు. శ్రీ విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ ప్రభుత్వాన్ని గద్దెను ఎక్కించారు. కొత్త ప్రభుత్వం గద్దెఎక్కిన ఏడు నెలల కాలంలో జరిగింది. ఏమిటో అందరికీ తెలుసు. నైతిక విలువల నినాదంతో అనేక సంవత్సరాలుగా "పర్సనాలిటీ" పెంచుకొని జాతీయస్థాయికి ఎదిగిన రామకృష్ణ హెగ్డే యింతా తాను నీతిపరుణ్ణని అంటున్నా నమ్మేవారు కనిపించటంలేదు. అయినా వారే ఆయన్ను దూరంగా వుంచే పరిస్థితి ఏర్పడింది. అదే నినాదంతో అధికారంలోకి వచ్చిన శ్రీ వి.పి.సింగ్ స్థాయికూడా అదే పరిస్థితికి దిగజారింది. నీతులు చెప్పటం ప్రమాదకరమని ఆయన గుర్తించకతప్పలేదు.

మాటిమాటికీ నైతికరాజకీయాలను ప్రస్తావించే ప్రధానమంత్రి శుక్రవారంనాడు జరిగిన పత్రికాగోష్ఠిలో 45 నిముషాలు గడిచినా ఆ విషయం ఒక్కసారీ అనకపోవటంతో ఆశ్చర్యపోయిన ఒక విలేఖరి "ఏమిటీవింత?" అని అడగనే అడిగేశాడు. అందుకు సమాధానంగా ప్రధానమంత్రి "నేనెప్పుడూ సమస్యాత్మకమైన రాజకీయాలను గురించి మాత్రమే మాట్లాడాను" అన్నారు.

ప్రధాని అంతటితో ఆగలేదు. రాజకీయాలు లక్ష్యాన్ని సాధించేవిగా వుండాలన్నారు. "విలువలు సందర్భాన్నిబట్టి మారుతుంటాయి. అందువల్ల లక్ష్యసాధన ముఖ్యం. రాజకీయాలు కార్యసాధకంగా వుండాలి. నైతిక రాజకీయాలు అనే సమాసాన్ని సృష్టించింది మీరు" అంటూ మందహాసం చేశారు.

ఇది నవ్వదగిన ప్రశ్నకాదు. నవ్వదగిన సమాధానమూ కాదు. కాంగ్రెస్‌తో

విశాలభారతం

తెగతెంపులు చేసుకున్న నాటినుంచీ శ్రీ వి.పి.సింగ్ "నైతిక రాజకీయాల"ను పునరుద్ధరించవలసిన అవసరాన్ని గురించి ప్రజలకు ఊదరపెట్తే వరకూ ప్రస్తావించారు. నిన్నమొన్నటివరకూ ఆయన ఆ నినాదాన్ని వదలి పెట్టలేదు. జనమోర్చా వర్గానికి చెందిన శ్రీ అరుణ్ నెహ్రూ, శ్రీ అరీఫ్‌మహమ్మద్‌ఖాన్, శ్రీ సత్‌పాల్ మాలిక్ గతవారం ప్రధానికి పంపిన రాజీనామా లేఖలలో కూడా శ్రీ చౌతాలాను తిరిగి గద్దెఎక్కించటం "మనం ప్రవచించే నైతిక రాజకీయాల"కు విరుద్ధమన్న విషయాన్నే ప్రధాన సమస్య చేశారు. ఆ రాజీనామాల ప్రాతిపదికపైనే శ్రీ వి.పి.సింగ్ తమ ప్రధాని పదవికి సైతం రాజీనామా చేశారు. ఇదంతా జరిగి వారంరోజులు కాలేదు. అయినా ప్రధానమంత్రి తానెన్నడూ నైతికరాజకీయాలను గురించి మాట్లాడలేదనీ, సమస్యాత్మక రాజకీయాలను గురించి మాత్రమే మాట్లాడానని ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు జవాబు యిచ్చారు. అందులోనూ తాము గద్దె ఎక్కిన తర్వాత జరిగిన రెండవ పత్రికాగోష్ఠిలో ఈ సమాధానం యివ్వటం మామూలు వ్యక్తులకు సాధ్యంకాదు. ఇందుకు ఎంతో గుండెదిబ్బరం అవసరం. అనేక మంది ప్రధానమంత్రులనుచూచి, కాకలుతీరి, తలలు పండిన పత్రికావిలేఖరుల సమావేశంలో ప్రధానమంత్రి "నైతిక రాజకీయాలు" అన్న సమాసం సృష్టించినాకు అంటగట్టింది మీరు అన్నారంటే ఏమనుకోవాలి. తానేమంటున్నదీ దేశదేశాల ప్రజలు టెలివిజన్‌లో చూస్తున్నారని తెలిసి కూడా సమాధానానికి ముందడుగు జతచేశారంటే ఇంకేమనుకోవాలి

అబద్ధం ఆడటం అంత తేలికకాదు. అందుకు ఎంతో సాధన అవసరం. అతికేటట్లు అబద్ధమాడాలి అన్న నుడికారం అందువల్లనే పుట్టింది. శ్రీ వి.పి.సింగ్ సమాధానం చెప్పినతీరు గమనిస్తే ఆయన ఇలాంటి ప్రశ్న వస్తుందని ముందుగానే ఊహించి తగిన సాధనతోనే సమాధానాన్ని సిద్ధం చేసుకున్నారనిపిస్తుంది. అయితే 70 కోట్ల మంది భారతీయులకు ప్రాతినిధ్యం వహించే వ్యక్తి, తాను ప్రధానినవదవి చేపట్టిన నాటినుంచీ అన్న ప్రతిమాటా రికార్డు అవుతున్నదని తెలిసికూడా ఇంత అసత్యప్రవచనానికి పూనుకోవటమే బాధాకరంగా వుంది. ఆయన తయారుచేసుకున్న సమాధానంలో చిత్తశుద్ధి ఎలాగూ కనిపించదనుకోండి. కనీసం తెలివితేటలూ, రాజకీయ చాకచక్యం కూడా కనిపించలేదు. నైతిక రాజకీయం అనటం మహాపాపమైనట్లూ ఆ మాటలు తాను ఎన్నడూ అనటట్లూ పత్రికలవారు అనవసరంగా అన్యాయంగా తనకు ఆ మాటలంటుగట్టినట్లూ ప్రజలను భ్రమింపచేసేవిగా వుంది ఆసమాధానం.

అధికార వ్యామోహం అన్నది ఎంతటి వాడిచేతనైనా ఎంత పెద్ద అబద్ధాన్ని అయినా ఆడిస్తుందని శ్రీ విశ్వనాథ్‌ప్రతాప్‌సింగ్ మరోసారి ఋజువుచేశారు. అయితే ఒకందుకు అందరూ సంతోషించాలి. సమస్యాత్మక రాజకీయాలకు సంబంధించి అయినా ప్రధానికీ ఉపప్రధానికీ మధ్య అంగీకారం కుదిరింది. వారిది లక్ష్యసాధన రాజకీయాలు. ఏమిటా లక్ష్యం అనేది వేరే ప్రశ్న. ఎవరి లక్ష్యం వారిది. తన రాజకీయాలకు బహిరంగంగా నిర్వచనం చెప్పిన ప్రధాని ఇకపై నైతికరాజకీయాలు పల్లించరుకాబట్టే పత్రికలవారికి ఆయన నైతిక విలువలను గురించి వ్రాసేబాధ తగ్గింది. ఒకవేళ పత్రికలవారు ప్రధానమంత్రికి నీతులు అంటగట్టినా ప్రజలకు వాటిని నమ్మవలసిన అవసరం లేదు. అవన్నీ పత్రికలవారు వ్రాసే అబద్ధాలుకాబట్టే!

--విదురు

మాజీ సైనికులకిచ్చిన పాగ్దానం నెరవేర్చండి

న్యూఢిల్లీ, జూలై 22: మాజీ సైనికులకు 'ఒకే రాంకు ఒకే పింఛన్' పథకాన్ని వామీ ఇచ్చినవిధంగా అమలు పరచాలని అఖిలభారత మాజీ సైనికుల సంక్షేమ సంఘం ప్రధాని శ్రీ వి.పి.సింగ్‌ను కోరింది.

మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ నరేందర్ శుక్రవారం నాడు ప్రధానికి ఒక విజ్ఞాపనపత్రం అందచేస్తూ ఈ పింఛన్ పథకాన్ని ఆగస్టు 2, 1989లో రూపొందించడం జరిగిందని జనతాదళ్ ఎన్నికల మానిఫెస్టోలో కూడా ఈ పథకాన్ని ఉటంకించారని ఆయన అన్నారు. ఈ పథకం గురించి పార్లమెంట్‌లో కూడా రాష్ట్రపతి ప్రస్తావించారని శ్రీ నరేందర్ తెలిపారు.

బోఫోర్స్‌బుడగ పేలిపోయింది

న్యూఢిల్లీ, జూలై 22:: "బోఫోర్స్ అబద్ధాల బుడగ పేలిపోయింది. ఇక వి.పి.సింగ్ అధికారం నుండి తప్పుకోవటం 'మంచిది' అని కాంగ్రెస్ (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ వి.యన్. గాడ్గిల్ డిమాండ్ చేశారు.

బోఫోర్స్ కుంభకోణంలో శ్రీ అజితాబ్ బచన్‌కు సంబంధంలేదని బ్రిటన్ కోర్టు ఇచ్చిన తీర్పుపై వ్యాఖ్యానిస్తూ ఈ విధంగా పేర్కొన్నారు.

బోఫోర్స్ వ్యవహారం యీనాటికీ అబద్ధాలతో నింపిన గాలిబుడగలాంటిదని శ్రీ గాడ్గిల్ అన్నారు.

బోఫోర్స్ కుంభకోణం విషయంలో గోరంతలు కొండంతలుగా చేయడాన్ని తాను సభ్యురాలుగా కలిగిన పార్లమెంటు సంఘం అక్షేపగా తెలియజేసిందని, ఇది తమ వాదనను బలాన్ని ఇస్తోందని ఆయన అన్నారు.

ప్రధానమంత్రి శ్రీ విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ మాటలు ప్రజలముందు సమ్యయ్యాయని అందువల్ల ఆయన పదవి నుండి వైదొలగాలని శ్రీ గాడ్గిల్ అన్నారు.

అబద్ధాలను సృష్టించడానికి అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసారన్న హైకోర్టు తీర్పును ప్రస్తావిస్తూ ప్రధానికి నైతిక వ్యవస్థల పట్ల ఉన్న పని తాత్రా భావాన్ని నిరూపించుకోవాలని శ్రీ ఎం.జె. అక్బర్ వ్యాఖ్యానించారు.

ఈ అబద్ధపు వార్త పాశ్చాత్య పత్రికలలో పుట్టి భారతదేశంలో ప్రచారం పొందిందని ప్రభుత్వం మరికొంత దానిని సాగదీసిందని ఆయన అన్నారు.

ఒకే ఒక వ్యక్తి (అమితాబ్ బచ్చన్) రాజీవ్‌కి మిత్రుడు కావడం వల్ల ఆయనను దీట్లు లక్ష్యంగా ఎంచుకున్నారని శ్రీ అక్బర్ అన్నారు. బోఫోర్స్ వ్యవహారంలో అజితాబ్‌కి సంబంధంలేదని ఇండియా బోర్డులు తెలిపాయని శ్రీ గాడ్గిల్ తెలిపారు.

ప్రధానమంత్రిని రాజీనామా చెయ్యమని అడగండని ఒక విలేఖరి చెప్పిన మాటకు శ్రీ అక్బర్ హర్షం వ్యక్తం చేస్తూ తాను అలహాబాద్‌లో బచ్చన్‌తో తిరిగి పోటీచెయ్యమని అడుగుతున్నాను అని అన్నారు. మాజీ మంత్రి శ్రీ పి. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ వివాదం ఎటువంటి పరిణామాలకు దారితీస్తుందో తాను చెప్పలేనని అన్నారు.

ప్రధాని ఇటీవల తమ ప్రభుత్వానికి 14 వేల కోట్లు లోటు ఉందని ప్రకటించడం పట్ల శ్రీ అక్బర్ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తూ ఇంతకు ముందు ఆర్థిక మంత్రి శ్రీ మధుదండావతే మూడు నెలల క్రితం ఏడు వేల కోట్లు మాత్రమే లోటు ఉందని చెప్పారని అయన అన్నారు. అయితే ప్రధాని వాదన పరిశీలించవలసి ఉందని శ్రీ అక్బర్ అన్నారు.

జాదవ్ కొత్తరికార్డు

న్యూఢిల్లీ, జూలై 22: అఖిలభారత 29వ అథ్లెటిక్ మీట్‌లో జరిగిన 10,000 మీటర్ల మహిళల పరుగుపందెంలో డిమునిటిఎ నందజాదవ్ కొత్త రికార్డు నెలకొల్పారు. శనివారం ఉదయం జరిగిన ఈ పరుగుపందెంలో ఆమె ఈ దూరాన్ని 35.27 సెకన్లలో అధిగమించారు.

3 సంవత్సరాల క్రితం కలకత్తాకు చెందిన సుమన్‌రావత్ నెలకొల్పిన రికార్డును ఆమె బ్రద్దలు కొట్టారు. అంతేకాక గతంలో తాను పరుగుపెట్టిన 36.38 సెకన్ల కాలాన్ని కూడా ఆమె తగ్గించగలిగారు. అయితే బీజింగ్ ఆసియాడ్‌లో పాల్గొనడానికి కావల్సిన అర్హతను ఆమె పొందలేక పోయారు. బీజింగ్ పోటీలలో గాళ్ళనదలచివారు ఈ దూరాన్ని 34 సెకండ్లలో అధిగమించవలసి ఉంది.

ఫ్రంట్ ప్రభుత్వంపతనంతథ్యం

విశాఖపట్టణం, జూలై 22: (నవవార్త): కేంద్ర ప్రభుత్వంలో ఇటీవలి పరిణామాలు దాని అస్థిరత్వాన్ని సూచిస్తున్నాయని, అది ఏక్షణంలోనైనా పతనం కావచ్చునని, విశాఖ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి ఉమా గజపతిరాజు బుధవారం జరిపిన పత్రికా విలేకరుల సమావేశంలో నేషనల్ ఫ్రంటు ప్రభుత్వం తీరు తెన్నులపై వ్యాఖ్యానించారు.

ప్రధానమంత్రి శ్రీ వి.పి.సింగ్ పరిస్థితి ఊగిసలాడుతోందని, ఆ పదవిపై మోజుగల వ్యక్తులు అవకాశంకొద్దీ అస్థిరత్వాన్ని ప్రోత్సహిస్తున్నారని అందుకు ఇటీవల జనతాదళ్‌లో జరిగిన సంఘటనలు తార్కాణమని అన్నారు. ఈ కారణంగా పార్లమెంటు ఎన్నికలు అతి సమీపంలో వున్నాయని ఆమె అన్నారు.

నేషనల్ ఫ్రంటు ప్రభుత్వం సెక్యులర్ ప్రభుత్వం కాదని, అది బి.జె.పి. కలంధ పాస్తాల్లో ఇరుక్కున్న హిందూ ప్రభుత్వమని ఆమె ఆరోపించారు.

నేషనల్ ఫ్రంటు ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పుడు విధానాలను ఆమె పేర్కొంటూ అర్థికమంత్రి మధూ దండావతే ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను "భారత్ బంద్ ఎకానమీ"గా హర్యాం డెత్ ప్రవేశపెట్టిన రైల్వే బడ్జెట్‌ను "రైలు రోకో బడ్జెట్"గా ఆమె అభివర్ణించారు.

భారత్‌ను సందర్శిస్తానని ఆమ్నెస్టీ ఇంటర్‌నేషనల్ ఆరాటపడుతుండగా నేషనల్ ఫ్రంటు ప్రభుత్వం పాకిస్థాన్ దేశం పీడుగా భారత్ వస్తే అవకాశం ఇస్తామంటున్నారని, ఒక విదేశీ ఏజన్సీ భారతదేశ అంతరంగిక విషయాల్లో తలదూర్చడాన్ని ఈ ప్రభుత్వం తల ఒగ్గలోందని ఆమె విమర్శించారు.

నేషనల్ ఫ్రంటు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలవల్ల రాజీవ్‌గాంధీ పోషించిన విదేశాలతో విశేష స్నేహ సంబంధాలు దెబ్బతిన్నాయని, మేనకాగాంధీ తప్ప విదేశీ వ్యవహారాల మంత్రితోసహా మరెవరూ విదేశాలతో సత్సంబంధాల కోసం ప్రయత్నం చేయడంలేదని, విదేశీ వ్యవహారాల్లో సంప్రదింపులకు జూనియర్ అధికారులను పంపుతున్నారని ఆమె విమర్శించారు.

కాశ్మీర్ విషయాన్ని పేర్కొంటూ పాకిస్థాన్ ప్రధాని శ్రీమతి బేనజీర్ భుట్టో దేశాల సహాయం అర్థిస్తోందని, కాని భారత్ నోరు విప్పకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోందని అన్నారు. శ్రీలంకలో రాజీవ్ పాలనలో శాంతి సేనలు పంపి శ్రీలంక తమిళులకు అండగా నిలవాలని, అయితే ఇప్పుడు నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం శ్రీలంకకు యుద్ధ నౌకలు పంపుతోందని విమర్శించారు.

శ్రీ వి.పి.సింగ్ రెండు నాల్కల ధోరణిలో వున్నారని, ఎన్నికలకు ముందు ఒకమాట, ఎన్నికల తరువాత మరొక మాట చెబుతున్నారని అన్నారు.

జనతాదళ్‌కు అవకాశం ఇస్తే గద్దె ఎక్కిన 15 రోజుల్లో బోఫోర్సు కుంభకోణంలో వున్న పేర్లు బయటపెడతానని పెడబొబ్బలు పెట్టి గద్దె ఎక్కి మాట మార్చారని ఇప్పుడు సి.బి.ఐ.కే నులు, ప్రజా శ్రేయస్సు అడ్డు వచ్చి ఆ పేర్లు బయట పెట్టడంలేదని అంటున్నారని ఆమె అన్నారు.

ఉమా గజపతిరాజు

ప్రధాని సింగ్ బంధుప్రీతికి మారు

పేరని తన సోదరుడు సంజయ్‌సింగ్‌కు తన మేనల్లుడు అయిన మరొకరికి జనతాదల్ సీట్లు ఇచ్చారని ఆరోపించారు.

నేషనల్ ఫ్రంటుకు చెందిన నాయకులు నీతి నియమాల గురించి తెగమాట్లాడేవారని- ఈ తరుణంలో మాట్లాడే వారిలో కర్నాటకకు చెందిన రామకృష్ణ హెగ్డే ఒకరని, ఆయన ముఖ్యమంత్రిగా వున్న సమయంలో గృహనిర్మాణాలు అవకతవకలపై జరిపిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి హెగ్డే నీతిని వెల్లడించడంతో హెగ్డే రాజీనామాను ప్రధాని సింగ్ అంగీకరించకతప్పలేదని పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లో అసమ్మతి

రాష్ట్ర కాంగ్రెస్‌లో అసమ్మతి పీడ కెక్కడం పార్టీ ప్రతిష్టకు భంగకరమని, అసమ్మతి పార్టీ స్థాయిలోనే పరిష్కరించుకోవాలని బహిరంగ సమావేశాలు సరికిరావని అన్నారు. బహిరంగ సమావేశాలవల్ల పార్టీ నష్టపోతుందని, అందువల్ల ప్రతిక్షం బలపడుతుందని అభిప్రాయం వెల్లడించారు.

అసమ్మతికి కారణం అధికార పీఠమేనని ఆమె అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ప్రజోపయోగ కార్యక్రమాలపై దృష్టి సారించి కృషి చేయవలసిందిగా కార్యకర్తలను ఆమె కోరారు.

ప్రతిక్షాల పట్ల కేంద్రం విచిత్రంగా వ్యవహరిస్తోందని, సభ్యుల నియోజకవర్గాల సమస్యలను పరిష్కరించాలని కోరినపుడు ప్రతిక్ష సభ్యుల నివేదనలు పరిగణించడంలేదని మంత్రులనుండి ముక్తసరి వ్రాతపూర్వక సమాధానాలు పంపుతున్నారని వివరించారు. కేంద్రం ప్రతిక్ష సభ్యులపట్ల చూపుతున్న శత్రుపాతానికి ఇదొక నిదర్శనమని ఆమె విలేకరులతో అన్నారు.

శని,ఆదివారాల్లో టి.వి. వార్తల వ్యవధిపెంపు

న్యూఢిల్లీ, జూలై 22: : ఇన్‌శాట్-1డి ఉపగ్రహ ప్రయోగం విజయవంతమై అది పని చేయడం ప్రారంభం కావడం దూరదర్శన్‌కు ఒక వరంగా పరిణమించింది. ఇన్‌శాట్ -1డి ఉపగ్రహం వల్ల ప్రాంతీయ భాషా కార్యక్రమాలకు మరింత ఎక్కువ సమయం కేటాయించేందుకు ఎక్కువ చలనచిత్రాలను ప్రసారం చేసేందుకు దూరదర్శన్‌కు అవకాశం లభించింది.

దూరదర్శన్‌లో అర్థరాత్రి చలనచిత్రాల ప్రసారం శుక్రవారం తిరిగి ప్రారంభమైంది. ప్రసారం చేయబడుతున్న చలనచిత్రాల సంఖ్య వారానికి 5కు పెరిగింది. ఇన్‌శాట్ -1డి ఉపగ్రహంవల్ల తక్షణ ప్రభావం ఏమిటంటే ప్రతి శని, ఆదివారాలలో ఇంగ్లీషు, హిందీ వార్తల ప్రసార సమయం, ప్రస్తుతం ఉన్న 20 నిమిషాల నుండి 30 నిమిషాలకు పెరిగింది. హిందీ వార్తలు రాత్రి 8-30 గంటలకు, ఇంగ్లీషు వార్తలు 9-30 గంటలకు ప్రారంభమౌతాయి.

వార్తల ప్రసార సమయాన్ని పెంచిన కారణంగా ఆదివారం ప్రసారం అవుతున్న హిందీ చలనచిత్రాలు ఇక ముందు సాయంత్రం 5-30 గంటలకే ప్రారంభమవుతాయి.

ఇదిలా వుండగా ప్రాయోజితంగా ఆగస్టు 4వ తేదీ నుండి రాత్రి 7-30 గంటలకు ప్రతి శనివారం జాతీయ నెట్‌వర్క్‌లో హిందీ చలనచిత్రం ప్రసారమౌతుంది. ఈ విధంగా శని వారం సినిమా జాతీయ నెట్ కార్యక్రమాలలో ప్రసారం కానుండగా ఆదివారం సాయంత్రం హిందీ చిత్రం ఢిల్లీలోను, దాని సంబంధిత ట్రాన్స్‌మీటర్లపైన ప్రసారం చేస్తారు. అంటే ఆ సమయంలో ఇతర కేంద్రాలు తమ ప్రాంతీయ భాషా చిత్రాలను ప్రసారం చేసుకొనే స్వేచ్ఛ ఉంటుంది. ఆదివారం ఢిల్లీ నుంచి ప్రసారం చేసే హిందీ చిత్రం జలంధర్, శ్రీనగర్, పైపూర్, లక్నో, మధ్యప్రదేశ్, బీహార్‌లలో చూడవచ్చును.

ప్రతి ఆదివారం జాతీయ నెట్‌వర్క్‌పై చూపే ప్రాంతీయ భాషా చిత్రానికి ఇది అదనంగా ఉంటుంది. చిత్రం ప్రసార సమయం ఆగస్టు 5 నుంచి ప్రస్తుతం ఉన్న ఉదయం 11-30 నుంచి మధ్యాహ్నం 1-30కి మార్చారు.

మహారాష్ట్రలో మరో మలుపు

అభివృద్ధిమండలులకు గవర్నర్ విముఖత

బొంబాయి, జూలై 22: మహారాష్ట్రలోని విదర్భ, మరాట్వాడా ప్రాంతాలకు స్వయంప్రతిపత్తిగల అభివృద్ధిమండలుల ఏర్పాటుకు గవర్నర్ శ్రీ సి.సుబ్రమణ్యం తీవ్రవ్యతిరేకతతో ఉన్నట్లు తెలుస్తున్నది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 371(2)ప్రకారం నిర్మాణమయ్యే ఈ మండలుల ఏర్పాటు తేనెతుట్టలాగా పరిణమించటంతో ప్రత్యామ్నాయ ఆలోచన అందరిలో ఆరంభమయింది.

1984లోనే రాష్ట్ర ఉభయ సభలు ఈ మండలి ఏర్పాటు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానంచేశాయి. ఈ మండలికి గవర్నర్ చైర్మన్‌గా ఉంటారని కూడ అందులో పేర్కొన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం వీటి ఏర్పాటుకు అనుకూలంగా స్పందించకపోవడంవలన ఇప్పటివరకు మండలుల నిర్మాణంజరుగలేదు.

రాజ్యాంగంలోని 371(2) ఆర్టికల్ గవర్నర్‌కు ఎనలేని అధికారాలను ధారాదత్తం చేస్తున్నదని, ప్రజలు తమన మ్మతితో ఎన్నుకున్న రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు కూడా ఈ మండలిజవాబు దారీగా ఉండవలసిన అవసరంలేదని, అందుకని దీని ఏర్పాటు అనేక అనర్థాలకు దారి తీయగలదని మండలుల ఏర్పాటు వ్యతిరేకిస్తున్న వాళ్ళువాదిస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అప్పుడు ఏకగ్రీవంగా ఆమోదించిన ఈ తీర్మానానికి మహారాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు అప్పటి హోం మంత్రి ఎస్. బి.చవాన్ ఆమోదం తెలుపలేదు. అప్పటి నుండి శ్రీ చవాన్ ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తూనే ఉన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూడ ఈ ప్రతిపాదనను అంగీకరించలేదు. ఇటువంటి మండలుల ఏర్పాటు జరిగితే రాష్ట్రశాసనసభ అధికారాలు హరించి వేయబడుతాయని ఆయన అభిప్రాయం. ఈ ఆర్టికల్ ప్రకారం మండలిపనివిధానం రాష్ట్ర శాసనసభలో ప్రతిసంవత్సరం ప్రవేశపెట్టిన, గవర్నర్ పనివిధానాన్ని చర్చకు పెట్టే హక్కు శాసనసభకులేదు. యొక్క ఆర్థిక అధికారాలన్ని గవర్నర్ చైర్మన్‌గా ఉన్న అభివృద్ధి మండలి వశమై పోతాయని శ్రీ చవాన్ తెలియజేస్తున్నారు.

ఈ ఆర్టికల్ ప్రకారం గుజరాత్‌లోని కుచ్, సౌరాష్ట్ర ప్రాంతాలకు కూడ స్వయంప్రతిపత్తిగల బోర్డులను ఏర్పాటు చేసే అవకాశం లభించ

సాహితి

ఆంధ్రదేశం మరచిన 'ఆంధ్ర మహాకవి'

కవి, సంస్కృతాంధ్రభాషల్లో దిట్ట, పండితుడు, రచయిత, జ్యోతిష్యశాస్త్రవేత్త, అత్యుత్తమ ఉపాధ్యాయుడు శ్రీ యామిజాల పద్మనాభ స్వామిగారు. మొహంపై చెరగని చిరునవ్వు, మడత నలగని తెల్లటి దుస్తులతో క్రమశిక్షణ నిర్లిప్త ఆహారపుటలవాట్లతో 75సంవత్సరాలవయస్సున్న శ్రీ స్వామిగారు అనారోగ్యమన్నది దరికి రానీయకుండా చేసుకున్నారు.

ఆంధ్రపత్రిక పాఠకులకు, మద్రాసు ఆంధ్రులకు, ఆయన స్వంతజిల్లా విజయనగరం వాసులకు శ్రీ స్వామిగారిని గురించి ప్రత్యేకంగా చెప్పేదేమీలేదు.

అయితే ప్రచారానికి దూరంగా గ్రంథరచన తపస్సులో మునిగి ఉన్న శ్రీ స్వామిగారిని మిగిలిన బయటి ప్రపంచానికి కూడా తెలియ చెప్పాల్సిన అవసరంఉంది.

శ్రీ చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి, పారికధా పితామహుడు శ్రీ ఆదిభట్ల నారాయణదాసుగారి శిష్యరికం చేసి వారి నుండి ఎంతో శాస్త్రపరిజ్ఞానాన్ని సముపార్జించుకొన్నారు. శతావధానాలు చేశారు. ఎందరికో ఆయన చెప్పిన జ్యోతిష్యఫలితాలు నిజమైనాయి. 1915 జూన్ 12న విజయనగరంజిల్లా (అప్పటి విశాఖ జిల్లా) సాలూరు తాలూకా శివరామపురం అగ్రహారంలో జన్మించారు.

విజయనగర మహారాజ సంస్కృత కళాశాలలో సంస్కృత, తెలుగు అభ్యసించారు. పద్నాలుగు సంవత్సరాల వయస్సు నుండి కవితలు రాయడం ప్రారంభించారు.ఒక పక్క విద్యాభ్యాసం చేస్తూనే మరోవైపు జాతీయ కాంగ్రెస్ సంస్థ కార్యకర్తగా, ఎన్నికల ప్రచారకుడుగా, పని చేస్తుండేవారు. వీలుదొరికినపుడల్లా సాహిత్యసేవ తప్పని వ్యాసంగం.

1938లో ఆంధ్రవిశ్వవిద్యాలయం నుండి భాషాప్రవీణ పట్టం సంపాదించారు.

ప్రముఖ జ్యోతిష్య శాస్త్రవేత్త కూడా అయిన శ్రీ ఆదిభట్ల నారాయణదాసు ఒక నాడు శ్రీ స్వామిగారి జాతకం చూస్తూ ఒరేయ్ నువుక్కడ ఉండవురా దూరప్రాంతానికి వెళ్తావు. ఆడపిల్లలకి టీచరవుతావు అన్నారు.

ఆయన అన్నట్లుగానే మద్రాసు శ్రీ రామకృష్ణమిషన్ శారదా విద్యాలయ బాలికోన్నత పాఠశాలలో సంస్కృతాంధ్ర ఉపాధ్యాయులుగా శ్రీ స్వామి చేరారు. 1948లో కుటుంబసమేతంగా ఆంధ్ర రాష్ట్రాన్ని వదిలి మద్రాసు చేరి స్థిరపడిపోయారు. 1974లో ఉపాధ్యాయ వృత్తినుండి పదవీ విరమణచేశారు.

ఆంధ్ర భాష పట్ల అభిరుచి, ఆసక్తి విద్యార్థులలో పెంపొందించడమే కాక మంచి క్రమశిక్షణ, లోకజ్ఞానం తెలిసేలా వారిని తీర్చిదిద్దారు. తెలుగు, సంస్కృతభాషలను సులభ శైలిలో బోధిస్తూ విద్యార్థుల అభిమాన ఉపాధ్యాయుడుగా పేరు పొందారు. కంచికామకోటి పీఠాధిపతి శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతిస్వామి శ్రీ పద్మనాభస్వామిగారికి 'కుమార

సరస్వతి' బిరుదుని శ్రీ పుష్పగిరి పీఠాధిపతి 'కవిరత్న' బిరుదుని ప్రసాదించి అయనలోని పాండిత్య ప్రకర్షణకు సముచిత స్థానం కల్పించారు.

రచనలలో భిన్నరీతులు, విభిన్న దృక్పథాలు కలిగిన గుడిపాటి వెంకటచలం జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి, మల్లాది రామకృష్ణశాస్త్రి, గుంటూరు లక్ష్మీకాంతం వంటి ప్రముఖులు ఆయనకు సన్నిహితులు. రమణమహర్షి భక్తుడు. కావ్యకర గణపతిముని గారి ఏకలవ్య శిష్యులు. సంపూర్ణ వ్యక్తిత్వం కలిగిన శ్రీ యామిజాల సాహిత్య చర్చలలో పాల్గొంటూ, తిరుగులేని తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా వ్యక్తం చేస్తూ, అందరూ 'ఔరా' అని ముక్కున వేలేసుకునేలా చేసేవారు.

వివిధ వార్తా పత్రికలవారు సమీక్షకోసం వచ్చిన పుస్తకాలను శ్రీ స్వామిగారికి పంపుతుండడం పరిపాటి. ఎందరో కొమ్ములు తిరిగిన రచయితలు కూడా 'స్వామి' గారి సమీక్ష అంటే భయపడ్డారు. చక్కని విమర్శ కావాలనుకునేవారు స్వయంగా ఆయన్ని కలిసి పుస్తకసమీక్ష చేయించుకుంటారు. ఏ విషయమైనా ఆయనకు కొట్టిన పిండే. సాహిత్యం, కవిత్వం, జ్యోతిష్యం, నృత్యం, సంగీతం, నాటకం మొదలైన వాటిల్లో ఆయన అందవేసిన చేయి. సినీ పాటల, మాటల రచయితలు, నృత్య, సంగీత విద్వాంసులు ఆయనను కలిసి తమ అనుమానాలను నివృత్తి చేసుకుంటూ ఉంటారు.

శ్రీ స్వామిగార్ని విజ్ఞాన సర్వస్వంగా పేర్కొనవచ్చు.

శ్రీ స్వామిగారి సాహిత్య కృషికిగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంస్కృతిక విభాగం ప్రతినెల రెండు వందల రూపాయల గౌరవనగదు పారితోషికం అందజేస్తున్నది. అయితే 70 సంవత్సరాలకు పైబడిన రచయితల కిచ్చే ప్రత్యేక పారితోషికం అన్ని అర్హతలుగల శ్రీ పద్మనాభస్వామి గారికివ్వకపోవడం విచారించదగిందే.

కళా ప్రపూర్ణ వంటి బిరుదునివ్వడానికి ఎంపిక చేసే సమయంలో అపార పాండిత్య ప్రజ్ఞా విశేషాలు గల శ్రీ యామిజాల పద్మనాభస్వామిగారు గుర్తుకు రాకపోవడం శోచనీయం.

శ్రీ స్వామిగారు రాసిన ముద్రిత, అముద్రిత సంస్కృత, ఆంధ్ర రచనలు పుస్తక సమీక్షలు, కవిత్వాలు, కథలు కోకొల్లలు. శ్రీదేవి సుప్రభాతం. అన్నవరం శ్రీ సత్యనారాయణస్వామి సుప్రభాతం, శ్రీ భీమేశ్వర సుప్రభాతం, శ్రీదత్తాత్రేయ సుప్రభాతం, శ్రీరామ సుప్రభాతం, శ్రీ కనకమహాలక్ష్మి సుప్రభాతం ఆయన రాసినవే.

ఆయన రచించిన పద్య కావ్యాలు శ్రీకృష్ణస్తవ రాజము, విఘ్నేశ్వర వివాహం, శివానందలహరి (అనువాదం) విక్రయ ప్రకృతి మయూర సూర్య శతకం (అనువాద) పద్మావతి పరిణయం, విలేక విక్రయం, మాతృశ్రీ శారదాదేవి, ఏకాంతసేవ, వెంకటేశ్వర సహస్రం, కామాక్షీ సహస్రం, గంగావతరణం, అయ్యప్ప శతకం, ఉమర్‌ఖయ్యాం (అనువాదం) తిరుక్కురళ్, (అనువాదం) సుబ్రహ్మణ్య సహస్రం, గణపతి సహస్రం, సూర్య సహస్రం సింహాచల నరసింహస్వామి శతకం, పార్థసారథి శతకం రచించిన శతక కర్త.

ఇక గద్య కావ్యాలలో మహా భాగవతం, దేవీ భాగవతం, త్రిపురా రహస్యం, గణపతిముని, పూర్ణ పురుషుడు, (నారాయణదాసు జీవిత చరిత్ర) చిరంజీవి (మార్కండేయ కథ) సింహసుందరి. సుశీల, జ్ఞానప్రసూన, ఎంతమోసం, సామెతలు, సంప్రదాయాలు, బాలల బొమ్మల రామాయణము, బాలల బొమ్మల భాగవతం, బాలల బొమ్మల శ్రీకృష్ణ లీలలు, మద్య పాన నిషేధం, ప్రకాశం, పట్టాభి, రాజాజీ, (ఈ మూడు జీవిత చరిత్ర సంగ్రహాలు) శ్రీ కృష్ణ దేవరాయలు, కార్తిక పురాణం, మాఘమహాత్మ్యం, అముద్రితాలైన కుమారసంభవం (కాళిదాస కృతికి అనువాదం) మహాభారతం, శ్రీకాళహస్తీ స్థల పురాణం (అనువాదం), నృసింహ పురాణం (అనువాదం) భోజ రాజీయం (అనువాదం) భీమేశ్వర పురాణం, హర విలాసం, హాలాస్య మహాత్మ్యం, (అనువాదం) విశ్వ గురు దర్శనం, వాల్మీకి రామాయణం (ఆంధ్రపత్రికలో ధారావాహికంగా వెలువడింది) స్కాందపురాణం (కేదార ఖండం-వైష్ణవఖండం, బ్రహ్మఖండం, కాశీఖండం) హరివంశం, తెలుగు గేయ నృత్య నాటికలు, శివలీలలు, అన్నమాచార్య చరిత్ర, జ్ఞానప్రసూన, కామాక్షీ పరిణయం, అర్ధనారీశ్వరం, సంస్కృత గేయ నృత్య నాటికలు, మేఘసందేశం, నాట్యవేదం రచించారు.

ఇవిగాక ఆయన చేసిన గ్రంథసమీక్షలు, రచనలు, రేడియో ప్రసంగాలు, గేయ కవితలు అనేకం.

ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆయన సాహితీ తపస్సుకు మెచ్చి తగు రీతిగా సత్కరిస్తుందని ఆశిద్దాం.

- వై. శర్వాణి

కవిత్వమొక తీరని దాహం

ప్రశ్నలు

ప్రశ్నలే పారలు
నిద్రాణపు హృదయక్షేత్రాల దొల్చి
పడును విత్తనాలు నాటుతాయి
ప్రశ్నలే డైనమైట్లు
ప్రజల హాహాకారాల మీద లేచిన
ఆకాశహర్మ్యాలగూల్చి
ధిక్కారశంఖాల్ని మోగిస్తాయి-
ప్రశ్నలే కలాలు-
కత్తిదించిన కడుపులో గర్భస్థశిశువులై
తల్లి బాధాగ్ని కీలలకు రూపాల్ని చెక్కుతాయి
ప్రశ్నలే దివిటీలు
చీకటి దారులవెంట దన్నుగనిల్చి
అనంత దుర్గమ మార్గాల్ని సుగమం చేస్తాయి
ఈ ప్రశ్నలే
స్పార్టకస్‌ను శిలువ వేపు నడిపించాయి
ఈ ప్రశ్నలే
జోన్ ఆఫ్ ఆర్క్‌ని చితికెక్కించాయి
ఈ ప్రశ్నలే
భగత్‌కి ఉరిపాటను నేర్పాయి
అయినా ఈ ప్రశ్నలే
వాళ్లని
చరిత్రాకాశంలో ధ్రువతారలుగ నిలిపాయి
మృత్యువును సైతం పరిహసించాయి
పంజా పురివిప్పినచోట
ప్రశ్న పిడికిలెత్తకపోతే
పచ్చని పొలాలు సైతం ఎడారులౌతాయి
అజ్ఞానం కొండ వెరిగినచోట
వజ్రాయుధమై చీల్చకపోతే
భయవిహ్వల జీవితమే మిగిలిపోతుంది-
ఈరోజు ప్రశ్నించినవాడు
రేపు శవమై కన్పించినా
ఎల్లకాలమూ సజీవమై ఉంటాడు
మనిషి మనసై పరిమళిస్తాడు-
ఈరోజు ప్రశ్నించనివాడు
రేపు ఎలాగో బతికేసినా
ఎల్లకాలమూ శవమై కుళ్లిపోతాడు
కాలానికి బరువై మిగిలిపోతాడు-
ఔను-
నాభిలోంచి పొంగి వొచ్చిన ప్రశ్న
గొంతు దగ్గర ఓడిపోరాదు-
గాయంలోంచి పుష్పించిన ప్రశ్న
భయంతో మరణించకూడదు...
అది
మరల మరల అలలు అలలుగ
పొంగివొచ్చే కెరటాల ఉత్సాహమవ్వాలి-
భగ్గుమనే భూమధ్యరేఖను వింటి నారిగ
మౌన ఆకాశాన్ని చీల్చాలి
నక్షత్రాల్ని భూమ్మీదకు రాల్చాలి-
అది
గుడ్డివాడి కంటి వెలుగై నిలవాలి
చీలిపోయిన వెన్నును నిటారుగ నిలపాలి...
మతంగానీ, అధికారంగానీ
ఉక్కుడేగ రెక్కలు విసరనీ -
హృదయం బదాబదలుకానీ
జైళ్లూ, సంకెళ్లూ ఇంటి వాకిట నిలవనీ
ప్రశ్న
మండే గుండెల సంకేతమై
మండేలా గీతమై
చీకట్లను చీల్చాలి...
శ్రమజీవి నుదుటి చెమటంత సత్యంగా
పొద్దుపొడుపై లేవాలి

- ఉదయమిత్ర

తెలుగుపత్రికల్లో భాషాపరిణామం-3

పదాలూ - "పదారాలూ"

ఇక్కడ ప్రతి పదానికీ ఒక అర్థం వుంది. పదం అనేది మన నుప్పం వచ్చినట్లు వాడుకునే 'పదార్థం' కాదు. ఒక్కో పదం దాని అర్థంలో వాడినప్పుడే వాక్యానికి, మనం వ్రాసేదానికి జీవం వస్తుంది. కానీ మనం ఏం చేస్తున్నాం? భాషలో వున్న కొన్ని పదాలు మనకు తెలుసు. దానితో మనం పండితులమైపోయామనుకుంటున్నాం. పావురాలకు గింజలు చల్లినట్లు ఆ పదాలను పాఠకులపై జల్లుతున్నాం. రాజకీయనాయకుడి ప్రసంగంలో తరచుగా వినిపించే "మనవి చేస్తున్నాను" "విజ్ఞప్తి చేస్తున్నాను" వంటి అసహజ ప్రయోగాలు పత్రికలు సరఫరా చేసినవే. ఇప్పుడు తెలుగుపత్రికలకు "ప్రామాణిక భాష"ను సిద్ధం చేసుకోవలసి రావడం రెండు కారణాలవల్ల అవసరమవుతోంది. తెలుగు పత్రికల్లో వాడే భాషలో సమతాల్యం సాధించడం ఒకటికాగా యిప్పటికే తెలుగు మరచిపోతున్న "ఓలమ్మా పీవుల్" సంగతలావుంచి రానున్న తరాలకైనా మంచి భాషను పరిరక్షించి యివ్వడం రెండవ బాధ్యత.

ప్రస్తుతం ప్రజలు మాట్లాడే భాషనే వాడాలనే ఆశయం మంచిదే. కానీ యీ ప్రస్తుతం అనేది రేపటికి అప్రస్తుతం, ఆ మరునాటికి మరీ అప్రస్తుతం. ఇప్పటికే విద్యాభ్యాసంలో ఇంగ్లీషు మీడియం ఆధిక్యత కనిపిస్తూనే వుంది. అది రానున్న తరాలలో మరింత పెరగేదే కానీ తరిగేది కాదు. కాస్తో కూస్తో ఓపిక వున్నవాళ్లందరూ తమ పిల్లల్ని ఇంగ్లీషు మీడియం చదువుల్లోనే పెడుతున్నారు. ఏడతారు. అప్పుడు తెలుగు మీడియంలో ఎవరుంటారు? ఎంతమంది వుంటారు? ఇప్పుడే మన యిళ్లల్లోనే తెలుగు వినిపించడం లేదు - మరో దశాబ్దం తరువాత దాని గతి ఏమిటి? అప్పటికి మున్సిపల్ స్కూళ్లలో వుండే వారెవరో ఆలోచించండి - వారికి ఆ స్కూళ్లలో చెప్పే తెలుగు ఎంత వుంటుందో వూహించండి - అప్పుడు - అప్పటి ప్రస్తుత భాష ఖచ్చితంగా "అన్‌పార్లమెంటరియన్" అయి తీరుతుంది. అదే భాష అప్పుడు వాడతామా? అసలు యిప్పుడు మాత్రం అక్షరాల్ని తగలెయ్యడం, పదాల్ని చిరగదియ్యడం, అనేకానేక విచిత్ర దుష్ట సమాసాల్ని సమాసాల్లా వడ్డించడం మినహా మనం "వ్యవహార భాష"ను వాడుతున్నామా? లేదు - ఎందుకంటే తెలుగు పత్రికల్లో పని చేస్తున్న మేధావులకు ప్రజలతో, మాండలికంతో, వారి భాషలతో ప్రత్యక్ష సంబంధం లేదు."కాకువు" తెలియదు. ఈమాట అంటే కోపం వస్తుంది కానీ దీనికి ఉదాహరణలు కోకొల్లలు.

తెలుగు పత్రికల్లో పనిచేసేవారు తమను తాము సర్వజ్ఞులమని భావిస్తూ వుంటారు. భాషాభేషజంతో, పనికిరాని కవిత్వంతో విరాజిల్లుతూ వుంటారు. మాడండి- ఒక్క ఉదాహరణ- "రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ పాకిస్తాన్‌కు చేసిన హెచ్చరిక కాశ్మీర్‌లో పాకిస్తాన్ కుట్రకు వ్యతిరేకంగా మనం సాగిస్తున్న కృషికి ముక్తాయింపు వంటిది" ఈ వాక్యంలో "ముక్తాయింపు" అంటే ఏమిటి? ఈ "ముక్తాయింపు" సంగీత శాస్త్రానికి సంబంధించిన పదం. కీర్తన చివరి దశ "ముక్తాయింపు" అంటే యీ వాక్యం ప్రకారం కాశ్మీర్‌లో పాకిస్తాన్ కుట్రకు వ్యతిరేకంగా మనం సాగిస్తున్న కృషికి రాష్ట్రపతి హెచ్చరికతో "ఫుల్ స్టాప్" పెడుతున్నామన్నమాట! ఇదిలా వుండగా అసలు యీ వాక్యమే మనం చేస్తున్నవని "తప్పుడు వన" అనే అర్థాన్ని యిస్తోంది - వివరిస్తాను. భారత్ ప్రయోజనాలకు భంగకరంగా అంటే మనకు వ్యతిరేకంగా కుట్ర పన్నుతున్నది పాకిస్తాన్, ఆ కుట్రను భగ్నం చేయడానికి మనం ప్రయత్నిస్తున్నాం. అంటే యీ వాక్యం యిలా వుండాలి - "రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ చేసిన హెచ్చరిక పాకిస్తాన్ కుట్రను భగ్నం చేయడానికి మనం సాగిస్తున్న కృషికి మరింత బలాన్ని సమకూరుస్తోంది" మొదటి వాక్యంలో - పాకిస్తాన్ కుట్రకైనా సరే - వ్యతిరేకపు పని మన మీద వుంది. రెండో వాక్యంలో కుట్రదారుకు బుద్ధి చెప్పడం ప్రధానమైంది. మనం దేనికీ "వ్యతిరేకంగా" కృషి సాగించం. మన ప్రయోజనాల పరిరక్షణకే కృషి చేస్తాం. దానికి అడ్డుపడేవారికి బుద్ధి చెబుతాం. పథాన్ని ఎంచుకోవడంలో అజాగ్రత్త వల్ల అప్రధాన విషయం ప్రధానమైపోతుంది.

అసలు కొన్ని పదాలు కొన్ని పదాలతో కలిసి పదబంధాలూ, సమాసాలూ రూపొందుతాయి. వాటిని జాగ్రత్తగా జత కలపాలి. వాటి వాటి అర్థాలు మారిపోకూడదు. దానితోపాటు శ్రావ్యత - ఆడిబిలిటీ - పోకూడదు, 'ఘన' అనే మాటకు 'గొప్ప' అనే అర్థం వుంది కదా అని 'ఘన విషాదం' అంటే ఎలా వుంటుంది? 'ఘనం'గానే వుంటుంది కానీ ఇక్కడ 'ఘన' శబ్ద ప్రయోగం తగదు. విషాదం గొప్పగా వుండదు- తీవ్రంగా వుంటుంది. అది తెలియనివారు హాస్యేన్‌సాగర్‌లో బుద్ధ విగ్రహం మునిగిపోవడాన్ని 'ఘన విచిత్ర విషాద సంఘటన'గా అభివర్ణించారు. ఇరాన్ భూకంపాన్ని 'ఘన విషాదం'గా వాకుచ్చారు. ఇవన్నీ తెలుగు' పత్రికల్లోంచే ఉదహరిస్తున్నాను.

వాక్యంలో ఏ భాగం ఎక్కడ వుండాలో అక్కడ లేకపోతే ఎంత అనర్థం వాటిల్లుతుందో చూడండి- "బొంబాయి హైకోర్టు న్యాయమూర్తులు నలుగురి పట్ల ప్రగాఢమైన అవిశ్వాసాన్ని ప్రకటిస్తూ బొంబాయి న్యాయవాదుల సంఘాలు నాలుగు తీర్మానాలను ఆమోదించడం మన న్యాయవ్యవస్థకు తీరని కళంకాన్ని తెచ్చింది" ఈ వ్యాక్యానికి అర్థం ఏమిటి? బొంబాయి న్యాయమూర్తుల అనుచిత ప్రవర్తనవల్ల న్యాయవ్యవస్థకు కళంకం వచ్చిందా లేక న్యాయవాదుల సంఘాలు అవిశ్వాస తీర్మానాలను ఆమోదించడం కళంకాన్ని తెచ్చిందా అంటే పై వాక్యం ప్రకారం రెండోదే సిద్ధిస్తోంది. న్యాయవాదుల సంఘాలు తీర్మానాలు ఆమోదించడంవల్లనే న్యాయవ్యవస్థకు కళంకం వచ్చిందనేదే ఆ వాక్యానికి అర్థం. అసలు "ప్రగాఢ అవిశ్వాసం" ఏమిటి? 'ప్రగాఢ' అనే మాటను ఏ మాటతో పడితే ఆ మాటతో కలిపేయడం సబబా? అవిశ్వాసం కూడా తీవ్రంగానే వుంటుంది. సంతాపం ప్రగాఢంగా వుంటుంది.

ఇవన్నీ "రాతకోతల"కు సంబంధించిన విశేషాలు. పత్రికల్లో ప్రాణంగా నిలిచేవి శీర్షికలు. అవెలా వున్నాయో క్లుప్తంగా చూద్దాం.

దాదాపు 60 ఏళ్ల క్రితం పత్రికల్లో ప్రతివార్తకూ రెండు లేదా మూడు శీర్షికలు వుండేవి. అంటే ప్రధాన శీర్షిక ఒకటికాగా దానికన్నా చిన్న సైజులో (టైపులో) మరొకటి, దానికన్నా చిన్నగా మరొకటి వుండేవి. అది దాదాపు 30 ఏళ్ల క్రితం వరకూ కూడా సాగింది. 1939 జూలై 27న ఆంధ్రపత్రికలో వచ్చిన వార్తకు ప్రధాన శీర్షిక ఇది- "పండిత జవహర్‌లాలుగారు/ బొంబాయి చేరుట" దాని క్రింద దక్కను హైదరాబాదులోను/పూనాలోను స్వాగతములు. మళ్లీ దాని క్రింద "హైదరాబాదులో / శ్రీమతి సరోజినీదేవి యింట్లో / బస చేయుట". అలాగే యింకో శీర్షిక "బొంబాయిలో మద్య పాన/ నిషేధము" దాని క్రింద "కాంగ్రెస్ కార్యదర్శి సందేశము" దానికి తరువాత "జయప్రదమగునని మంత్రుల నమ్మకము" ఇలా "సాగేవి" శీర్షికలు. 1962 మే 14 ఆంధ్రపత్రికలో శీర్షికలు చూడండి - " ఆంధ్ర యువలోకానికి / ఆదర్శమూర్తి విశ్వదాత" దాని తరువాత "విగ్రహావిష్కరణ సందర్భంలో / రాజాజీ ప్రభృతులు సందేశాలు" ఆ తరువాత "ఉత్తమ దేశభక్తులని రంగా జోహారు: భారతదేశంలో/శ్రీ నాగేశ్వరరావు పేరు చిరస్థాయి అని శ్రీగిరి". అలాగే మే 11న "దేశోద్ధారకుని వంటి/ సమగ్రమైన వ్యక్తి అరుదు" ఆ తరువాత "తాడికొండలో శిలావిగ్రహాన్ని ఆవిష్కరిస్తూ/ మంత్రి శ్రీ నరసింహారావు జోహార్", దాని క్రింద "సర్కార్-రాయలసీమ విభేదాలను పరిష్కరించిన/మహనీయుడని శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రస్తుతి."

అదే విధంగా మే 13న శీర్షికలు చూడండి- "ప్రయోగాత్మకంగా వినియోగదార్ల /సహకార సంఘాల నిర్వహణ". తరువాత "ముందు ఢిల్లీలో ఏర్పాటు చేసి చూడాలని/నిర్ణయం, కేంద్ర మంత్రి శ్రీ డే వెల్లడి". మే 12న శీర్షికలు కొన్ని - "కేరళ పి.ఎస్.పి. అధ్యక్ష పదవికి/ శ్రీ తాను ఫైళ్లై రాజీనామా" దాని క్రింద "మార్పు అవసరమని ముఖ్యమంత్రి భావం", ఇలా పొడుగ్గా సాగేవి శీర్షికలు. లైన్ చివరికి వాక్యం విరిగిపోయినా ఫరవాలేకపోయేది. శీర్షికలో వ్యక్తుల పేర్ల ముందు "శ్రీ" వాడేవారు. అప్పటికీ యిప్పటికీ శీర్షికల్లో ఎంత మార్పు వచ్చిందో చెప్పనక్కర్లేదు కదా!

ఇప్పుడు ఒక లైన్ శీర్షికలకే పెద్ద పీట. వార్తలోని ప్రధానాంశాలన్నీ శీర్షికలో వివరంగా యివ్వాలని అప్పటి సూత్రం. ఇప్పుడో వార్తలోని అంశాన్నీ ఒకే లైన్‌లో అందీ అందనట్లు అందించాలి. దాని కోసం "కవిత్వా"న్ని ఆశ్రయించడం! సన్నకారు రైతులకు పట్టాలు పంచుతామని ప్రభుత్వం చెప్పిందనుకోండి. అప్పుడైతే పొడుగ్గా "సన్నకారు రైతులకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయం" అని అనే వారేమో! ఇప్పుడేమన్నాం? సన్నకారు రైతులకు పట్టాల పంపిణీ"- దాన్ని యింకా కుదించి సన్నరైతులకు పట్టాలు"- యింకాస్త కవిత్వం కలిపిన శీర్షిక 'ఒపాటే' ప్రత్యక్షమైంది. "సన్న జీవాలకు పట్టాల పంపిణీ", కవిత్వం బాగానే వుంది కానీ "జీవాలు" అంటే "పశువులు" అనే మాండలికార్థం తీసుకుంటే?

మరో శీర్షిక చూడండి - మంత్రి శ్రీనివాసులురెడ్డి ఎవరైనా ముఖ్యమంత్రి పదవికి పోటీ పడవచ్చునన్నారు. ఈ వార్తకు "తలరాత" ఎలా వుందంటే "చెన్నా కుర్చీ కోరడం తప్ప కాదు" అంటే చెన్నా కుర్చీ తాను కోరడం తప్ప కాదనా? లేక చెన్నారెడ్డి తాను కుర్చీ కోరడం తప్ప కాదనా? శీర్షిక "అల్పాక్షరమనంతార్థం" అన్నట్లుండాలి. మరో వార్త ఏమిటంటే "ప్రాంతీయాభివృద్ధి మండలులను పునరుద్ధరిస్తామని ప్రభుత్వం ప్రకటించింది" దాని శీర్షిక "అభివృద్ధి మండలాల పునరుద్ధరణ" మండలికీ, మండలానికి తేడా లేదూ? ఇటీవల హైదరాబాద్‌లోని సి.సి.ఎం.టి.లో "జీన్స్‌టెస్ట్" ద్వారా ఒక శిశువుకు తండ్రి ఎవరో నిర్ధారించారు. ఆ వార్తకు శీర్షిక "వశ్యం వంశ వశీకరణ తంత్రం" అని!! దీని భావమేమి తిరుమలేశా? వంశ తంత్రం వశ్యమైందనుకుంటే మరి "వశీకరణం" ఏమిటి? వంశ తంత్రం "వశీకరణ"మైన దనుకుంటే మరి "వశ్యం" మాటేమిటి? అసలు "వంశ తంత్రం"ఏమిటి? ఈ సుదీర్ఘ ఘన విచిత్ర సమాసాన్ని విడదీస్తే వచ్చే అర్థం యిది. "వంశాన్ని వశీకరణం చేసుకునే తంత్రం వశ్యమైంది" దీనికీ ఆ వార్తకూ ఏమి సంబంధం?

ఇదీ ఏమీ తోచక తిరగేస్తే తెలుగు పత్రికల్లో కనిపించిన భాషా (వి) పరిణామం. ఈ వ్యాసాల్లో గతంలో ఎలా వుంది? ఇప్పుడెలా వుంది? అంటూ "ఎకడమిక్"గా సాగించడం నా ఉద్దేశ్యం కాదు. ఇప్పటికైనా తెలుగుపత్రికల "తయారీదార్లు" సరైన భాషను రూపొందించుకోవలసిన అవసరం వుందనీ, భాషను తమ పాండిత్య కండూతితో పాడుచేయడం తగదనీ, కనీసం తరువాతి తరాలకైనా మంచి భాషను, అర్థవంతమైన భాషను అందించడం అవసరమనీ చిన్న విందడమే ఉద్దేశ్యం.

(ప్రస్తుతానికి ఇంతే)

-వల్లభాచార్య

స్వీకారం

నమ్మలేని నిజాలు-కంభం వేదనాయకం

196 + 12 పేజీలు, 1/8 క్రౌన్, 10 రూపాయలు, ప్రతులకు : కంభం వేదనాయకం, హేమాపబ్లికేషన్స్, 32-35-32, మూచవరం, విజయవాడ 520 004

క్రీస్తు కొరకు జీవితం-సాధు కిషన్‌సింగ్ జీవిత చరిత్ర-కంభం వేదనాయకం

134 పేజీలు, 1/8 క్రౌన్, 5 రూపాయలు, ప్రతులకు : యెర్నేని నాగేశ్వరరావు, కాటూరివారివీధి, మూచవరం, విజయవాడ 520 004

అనుభూతి-కవితా సంపుటి-డా. టి. రామదాస్

124 పేజీలు, 1/8 డెమీ, 15 రూపాయలు, ప్రతులకు : స్పందన సాహితి సమాఖ్య, రామానాయుడు పేట, మచిలీపట్నం 521 001

KamaKoti Shatha Koti - By Mudigonda Venkatarama Sastry. Eng. Tr. T. Ramalingeswara Rao.

196 + xxxii Pages, 1/8 demy, Rs. 25/- For Copies: Ganga-Tunga Prakashan, 1423/9, 10th Main, Vijayanagar, Bangalore 560 040.

గాయపడ్డ ఉదయం

(జులై 16 'సాహితి' తరువాయి)

'కలర్‌ఫుల్ బ్రౌన్‌మగర్' అనే కవితలో ఈనాటి టి.వి. సంస్కృతిని తూర్పారబట్టారు దేవరాజు గారు. నిజానికి టి.వి. మానవుని సాంకేతిక ప్రగతికి గొప్ప దృష్టాంతం. జానపదకళలు, శిష్టకళలు - అన్నింటినీ ప్రజల దగ్గరకు తీసుకుపోవడానికి ఇది గొప్ప సాధనం. ప్రపంచాన్నంతటినీ ఏకంచేసే ఒక మహత్తర సాధనం ఇది. ప్రపంచంలో ఏమూల ఏం జరిగినా మన కళ్ళముందు ప్రత్యక్షమౌతోంది. భారతీయ సంస్కృతికి మూలస్తంభాలైన రామాయణ మహాభారతాలను మహత్తర దృశ్య కావ్యాలుగావేసి ప్రజలకు ఉత్తేజాన్ని తమ సంస్కృతిమీద గౌరవాన్ని కలిగించింది టి.వి. మాత్రమే. ఇటువంటి ఉపయోగాలను చూడకుండా ఈ కవిగారు టి.వి. రంగులు విషమనీ, అపహాస్యమైనదనీ, కృత్రిమ సంస్కృతికి సంబంధించినదనీ, ప్రగతి విరోధి అనీ అనడం విడ్డూరంగా ఉంది. (రష్యా, చైనాలలో టి.వి.లు లేవా?) ఈ కవితతో నేను ఏమాత్రం ఏకీభవించలేకపోతున్నాను. సమాజానికి అనుగుణంగా దాని ప్రసార సాధనాలుంటాయి. సమాజం మారినప్పుడు అవీ మారుతాయి.

8. ఏ భావాంశానికీలొంగని ఒక కవిత:

ఈ కావ్యంలో ఏ భావాంశానికీ లొంగకుండా మిగిలిపోయిన కవిత ఒక్కటి ఉండిపోయింది. దాని పేరు 'కేంపస్ కిటికీలోంచి' కవితను చూసిన కొన్ని దృశ్యాలను యథాతథంగా చెప్పాడు. సమన్వయ చెప్పలేదు. పరిష్కారం సూచించలేదు. ఇది ఒక రకంగా స్టిల్ లైఫ్ వర్ణన. నేటి అసంపూర్ణ జీవితం. గ్రీన్ బెల్ట్‌లో కాలుష్యం, శ్రమజీవనం, మధ్యతరగతి సినిమాలు నాగరికత, యువతను నిర్వీర్యం చేస్తున్న నటులు, పాశ్చాత్య నాగరికతా ప్రభావంతో స్త్రీలు విశృంఖలత్వం, చెడిపోయిన విద్యావిధానం, అవరణలేని రాజకీయ సిద్ధాంతాలు, ప్రజల అలజడి, ఆందోళన, పబ్లిక్ ప్రాపర్టీని నాశనం చేయడం, వారి అలజడికీ ఆందోళనకీ కారణం తెలియకపోవడం ఇందులో ప్రతిభావంతంగా వర్ణించబడ్డాయి. దింట్లో కవి వర్తమాన సమాజాన్ని యథాతథంగా వర్ణిస్తున్నాడు. కాబట్టి దీనిని ఒక రకంగా మూడవ భావాంశంలో చేర్చుకోవచ్చునేమో! కాని ఇక్కడ దోపిడీ వ్యవస్థని కవి గుర్తించడంలేదు. కంపార్ట్‌మెంటల్ బ్రెయిన్‌తో ఆలోచించడంలేదు. ఇది ప్రీపోయం. ఎందులోనూ చేరదు! అయినా దీని గొప్పతనానికి ఏమీ కొరతరాలేదు.

డా. దేవరాజు మహారాజుగారి 'గాయపడ్డ ఉదయం' కావ్యంలో అక్కడక్కడ కొన్ని లోపాలు కూడా లేకపోలేదు.

1. కొన్ని కవితలలో వాక్య నిర్మాణం అస్పష్టంగా ఉంది: దుష్టంగా ఉంది:
   (i) "మట్టిలోరాలి 'మట్టి కన్నీళ్ళ'నుశోధించేవి. చరిత్ర పుటల్ని దాచేసినట్లు, మట్టి పొరల్లో పోరాటాల్ని స్మృతిస్తాయి" (పుట 59)
   (ii) గొప్పంటి డబ్బు పిల్లల సరదాకోసం చీకట్లోనే స్తనాలు అమ్ముడైపోతున్నాయి. (పుట 41)
   (iii) చలివణుక్కు ముడతలు పడుతున్న గొంతుక (పుట 54)
   (iv) గాలి కాలుష్యాన్ని చేదించుకుంటూ (పుట 22)
   (v) కార్లమీద ఎండిన డొక్కల నజీవపు రోడ్డు (పుట 69)
2. దుష్టసమాసాలు: నిత్యయువ్వనుడు (నిత్యయౌవనుడు), ప్రణాళికా నిమ్మకాయలు (ప్రణాళికల నిమ్మకాయలు), విద్యుత్ వెలుతురు (విద్యుత్ కాంతి),
3. శబ్దదోషాలు: ఛండవాదులు, ప్రచండవాదులు (వండవాదులు, ప్రచండవాదులు) అంత

ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ వ్యాపారప్రగతి

ఆదోని, జూలై 22: గత సంవత్సరం (1989-90)ఇన్సూరెన్స్ వ్యాపారం రు.490 కోట్లు కాగా ఈ సంవత్సరం 1990-91కుగాను రు.600 కోట్లు వరకు చేయాలన్నది లక్ష్యంగా ఉన్నట్లు, ప్రతి సంవత్సరం 20 శాతం వ్యాపారాభివృద్ధి జరుగుతూన్నట్లు ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ చైర్మన్-మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జి.వి. రావు ఇక్కడ విలేఖరులతో అన్నారు.

చైర్మన్ శ్రీ జి.వి.రావు, రీజనల్ మేనేజర్ శ్రీ పి.సంపత్ కుమారన్ ఇక్కడ స్థానిక ఆఫీసు సందర్శించిన వ్పుడు పిబ్బంది, బ్రాంచి మేనేజర్ శ్రీ ప్రసాదరావు స్వాగతం పలికారు.

ఖాతాదార్లకు ఇతోధికంగా ఉత్తమసేవలు అందించుట, వారికి సరైన సలహాలు ఇచ్చుట, క్లైమ్స్‌ను త్వరగా పరిష్కరించుటకు ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని శ్రీ జి.వి.రావు అన్నారు. ప్రస్తుతం 4 ఇన్సూరెన్స్ కంపెనీలు ఉన్నాయని, పోటీతో పని చేయడం జరుగుతుందన్నారు.

ఇన్సూరెన్స్ పథకాలు గ్రామీణ ప్రాంతాలలో బహుళ ప్రచారం గావించుటకు తమ కంపెనీ విశేషమైన కృషి చేస్తుందని గ్రామ ప్రాంతాలలో పూరిల్లు ప్రమాదవశాత్తు నాశనం అయినా ఇంట్లోని వస్తు సామగ్రి నాశనమైనా, పంపు సెట్లకు వ్యక్తిగత ప్రమాద సాంఘిక భద్రతా పథకం తదితరములు విశేష ప్రచారం చేయు అవసరముందని, భారత ప్రభుత్వం ప్రీమియం చెల్లిస్తుందని, నష్టమైన గుడిసెకు రు.1000, ఇంటిలోని వ్యక్తిగత సామాన్లు నష్టమైనందుకు రు.500 ప్రతిఫలం ఇవ్వడం జరుగుతుందన్నారు. సంపాదించు కుటుంబ యజమాని ప్రమాదవశాత్తు మృతి చెందితే కుటుంబ సభ్యులకు రు.2500 ఇవ్వడం జరుగుతుందని, అ క్లైమ్స్ రెవెన్యూ డిపార్ట్‌మెంటు పరిష్కరిస్తున్నట్లు చెప్పారు.

పారిశ్రామిక విభాగంలో కొన్ని రసాయన యూనిట్లు, కాలుష్యాన్ని వదిలే పరిశ్రమలు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయాలన్న నిబంధన, అందుకు తగిన శాసనం రానున్నట్లు శ్రీ జి.వి.రావు తెలిపారు. పరిశ్రమలకు సంబంధించిన బిల్డింగు, యంత్రసామాగ్రికి ప్రమాదం జరిగితే దానికి కాంపెన్‌సేషన్ ఉంటుందన్నారు.

సుమారు 75 శాతం క్లైమ్స్ పరిష్కరించడం జరిగిందని, రాష్ట్రంలో ఇటీవల సంభవించిన తుఫాను, వరదలవలన జరిగిన ప్రమాదాలు, నష్టాల క్లైమ్స్ రు.60 కోట్లుదాకా వచ్చాయని, వాటిలో 50 శాతం సెటిల్ చేయడం జరిగిందని అందుకుగాను ప్రత్యేకంగా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి క్లైమ్స్ త్వరగా పరిష్కరిస్తున్నట్లు శ్రీ జి.వి. రావు తెలిపారు.

సంధ్యాల, తాడిపత్రిలో ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ కొత్త బ్రాంచీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

జవహర్‌లాల్ నెహ్రూ శత జయంత్యుత్సవాల సందర్భంగా స్కూలు విద్యార్థులకు అగ్ని, విద్యుత్, రోడ్ల ప్రమాదాలు, ఇంటి భద్రతలు గురించి బోధించడం జరుగుతుందని అందుకు తగిన సాహిత్యాన్ని (పుస్తకాలు) అందజేసినట్లు ఆయన చెప్పారు. స్కూలు విద్యార్థులను ఇన్సూరెన్సు పరిధిలోకి తీసుకొని రావడానికి నామినల్ ప్రీమియం రు.2 వసూలు చేయు స్కీం ప్రవేశపెట్టనున్నట్లు ఆయన చెప్పారు.

రిటైర్డ్ అయినవారిని అర్థికంగా ఆదుకోవటానికి ఒక కొత్త స్కీం అమలు చేయడం జరుగుతుందన్నారు.

ఇన్సూరెన్స్ గ్రామప్రాంతాలలో ప్రచారం చేయుటకు "మార్కెటింగ్ ఏజెన్సీస్" ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఏరు ద్యోగ పట్టభద్రులను ఏజెంట్లుగా ఎదుమించి వారికి తగిన ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని వ్యక్తిగత భీమా, పశువుల భీమా, మెడికేర్ పథకాలు గ్రామాలలో మరింత ఎక్కువగా అమలు చేయుటకు కృషి చేయడం జరుగుతుందని, ఒక్కొక్క రాష్ట్రంలో 50 ఏజెంట్లను నియమించడం జరుగుతుందని, 4 ఇన్సూరెన్స్ కంపెనీల తరపున ఒక్కొక్క రాష్ట్రంలో 200 ఏజెంట్లు ఉంటారని, ట్రైనింగ్ కాలంలో ఏజెంట్లకు రు.400 ప్రతిఫలం లభిస్తుందని అన్నారు. ఈస్కీం విజయవంతమైతే ఏజెంట్ల సంఖ్యను వృద్ధి చేయడం జరుగుతుందని వైర్మన్-మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జి.వి.రావు అన్నారు.

రీజనల్ మేనేజర్ శ్రీ పి.సంపత్ కుమారన్ సమావేశంలో పాల్గొన్నారు. (కం)

నరసరావుపేట మండలం ఇక్కుర్తి గ్రామంలో జరిగిన ఘర్షణల్లో సజీవదహనం చేయబడిన ముగ్గురు వ్యక్తుల మృతదేహాలు, హతుల కుటుంబాలను పరామర్శిస్తున్న శాసనసభ్యుడు డా. కోడెల శివప్రసాదరావు.

ఇక్కుర్రుదహనకాండకు పాతకక్షలే మూలం

గుంటూరు, జూలై 22: (నవవార్త): తుఫాన్‌కు దెబ్బతిన్న ప్రాంతాల్లో ఎడ్లపల్లి, ఇంటూరు, కనగాల, ఉప్పావురం సంఘటనల నుండి జిల్లా ప్రజలు తేరుకోక ముందే నర్సరావుపేట మండలం ఇక్కుర్రు గ్రామంలో పోలీసులుండగానే గురువారంనాడు తె.దే.కు చెందిన ముగ్గురు సజీవదహనం కావటంపై ప్రజలు భీతిల్లిపోయారు. ఇలాంటి దుస్సంఘటన గతంలో ఎన్నడూ జరుగలేదంటున్నారు.

పల్నాడు ప్రాంతంలోని దేచవరం, నకరికల్లు, నార్నెపాడు తదితర గ్రామాల జాబితాలోకి ఇక్కుర్రు చేరినట్లయినది.

గత ఏప్రిల్ 24 తేది తొలిసారిగా ఆ గ్రామంలో ఇరువర్గాలు బాంబుదాడులు చేసుకోగా ఒకరు మరణించారు, మరో ఇద్దరు గాయపడ్డారు. పాత ఘర్షణకు సంబంధించి ఇరువర్గాలు కోర్టుకెళ్లి తిరిగివస్తూ వాదోపవాదాలకు దిగారు. సర్పంచ్ శ్రీ వెంకట్రామయ్య గాయపడ్డారు. ఆయన మోపెడ్‌లు తగులబడింది. బాంబుదాడుల్లో కాంగ్రెస్‌కి చెందిన యడ్ల శివరామయ్య మరణించారు. సోములు, వెంకటస్వామి గాయపడ్డారు. ఈ సందర్భంగా పోలీసులు కొందరిని అదుపులోకి తీసుకొన్నారు.

గత నెలలోఅలుగా ఇరువర్గాలు సమయం కోసం పొంచిఉండి బాంబులతో యుద్ధానికి సిద్ధపడుతున్నారు. పెద్ద ఎత్తున బాంబులను సేకరించారు. మగవారంతా ఊరువిడిచి వెళ్లారు. కొంత కాలం పోలీస్ పికెట్ ఏర్పాటైనది. తుఫాన్ సమయంలో మగవాళ్లు లేక అడవారు పంటను కాపాడకోలేక పోయారు. గతంలో ప్రజలు విబేధాలు లేకుండా దేవాలయం, సొసైటీ భవనం, కాలనీలు, రోడ్లు ఏర్పరుచుకొన్నారు. ఏప్రిల్ నుండి కేసుల పరంపర మొదలైనది.

తరచు ఆ గ్రామానికి వచ్చే పోలీసులు కూడా తె.దే.కి చెందిన మహిళలపై దౌర్జన్యం చేసేవారంటారు. పంటలపై పోలీసుల అజమాయిషీ ఎక్కువైంది. పోలీసులున్న ఆ గ్రామంలో శాంతి లేకుండా పోయినది. నిత్యం ఏదో ఒక ఘర్షణ జరుగుతూనే యుండేది.

జూలై 19 తేది పొలం పనులు కావటంతో వరినారు పోసుకొనేందుకు నర్సరావుపేట నుండి ఆ గ్రామానికి వెళ్లిన వెంకటేశ్వర్లు, శివయ్య, ప్రత్యర్థుల చేతిలో ప్రాణాలు కోల్పోగా, మహిళ రామానుజమ్మ కూడా అగ్నిపాలైనది. తె.దే, సి.పి.ఐ.కి చెందిన 39 మంది నేటికీ నర్సరావుపేటలో కండిషన్ బెయిల్‌పైన ఉన్నారు.

కులతత్వంతో కుళ్లుతున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 22: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నేడు అవినీతి పీడపట్టి కులతత్వంతో కుళ్ళిపోతోందని డీన్ శ్రీ నుగుదాకర్‌రెడ్డి, వి.సి. అప్పారావు, రిజిస్ట్రార్ సిద్దిఖీలు యూనివర్సిటీని దోచుకుతింటున్నారని రాడికల్ విద్యార్థిసంఘం జంటనగరాలశాఖ ఇటీవల విరుదలచేసిన ఒక కరపత్రంలో ఆరోపించింది. కార్లను కొనుగోలుచేసి పెద్దమొత్తంలో డబ్బును కైంకర్యం చేశారని పేర్కొన్న విషయాన్ని ఆర్.ఎస్.యు. కరపత్రంలో గుర్తుచేశారు.

అలాగే 37 లక్షల రూపాయల కుంభకోణంలో ఇరుక్కున్న తన వియ్యంకురాలు హోంసైన్స్ డీన్ పుష్పమ్మను రక్షించడానికి ఆమెచే వాలంటరీ రిటైర్మెంట్ చేయించి, తన అధికారాన్ని ఉపయోగించి ఆమెను విదేశాలకు పంపించిన

రాడికల్ విద్యార్థి సంఘం ఆరోపణ

యూనివర్సిటీ అధికారులు కులతత్వ పక్షపాతంతో రిజర్వేషను నిబంధనలను తుంగలో తొక్కి తమ మద్దతుదార్లకు అస్మదీయులకే ఉద్యోగాలు యిచ్చుకుంటున్నారని కరపత్రంలో విమర్శించారు. గత సెప్టెంబరు నెలలో యిచ్చిన అడ్వర్టైజ్‌మెంటులో 13 అసోసియేట్ ప్రొఫెసర్ల పోస్టులను పెనకబడిన తరగతులవారికి రిజర్వుచేసినట్లు ప్రకటించడం జరిగిందని, అయితే కేవలం 12 మందిని మాత్రమే 'ఇంటర్వ్యూ'కు పిలిచి అందులో ఇద్దర్ని మాత్రమే ఎంపికచేసి తతిమ్మా 11 రిజర్వు పోస్టులలో అర్హతలు కల్గిన బి.సి. తేలుగిరికి చెందిన ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ వారిని పక్కకునెట్టి తమ కులస్తులకు, బంధువులకు యిచ్చుకున్నారని కరపత్రం విమర్శించింది.

1989 సంవత్సరంలో అగ్రికల్చరల్ యూనివర్సిటీ అవకతవకలపై రిపోర్టు ప్రకటించిన సి.ఎ.జి. యూనివర్సిటీ అధికార్లు 2 కోట్ల రూపాయలవరకు గోల్‌మాల్‌చేసి డబ్బును దుర్వినియోగపరిచారని, అలాగే 'లాబ్ టు లాండ్' ప్రోగ్రాంకు సంబంధించిన రికార్డులను, విశ్వవిద్యాలయంలోని ఫార్మ్‌లో పనిచేసే కార్మికుల రిక్రూట్‌మెంట్ల గురించి, వారి జీతభత్యాలు తెలిపే రికార్డులను మెయిన్‌టేన్ చేయడంలేదని, అవసరాలకుమించి యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ అప్పారావును శిక్షించాలని కరపత్రం డిమాండ్ చేసింది. యూనివర్సిటీ అధికార్లు తమ ఆశ్రితపక్షపాతాన్ని, కులతత్వాన్ని వదులుకోకపోతే భవిష్యత్ పరిణామాలకు వారే బాధ్యత వహించవలసి వుంటుందని రాడికల్స్ హెచ్చరించారు.

యిలాంటి పరిస్థితులే గతంలోవున్నా నగరంలో శివంపల్లగల హోటల్ మేనేజ్‌మెంట్ ఇన్స్టిట్యూట్ విషయంలో ఆర్.ఎస్.యు. ఇలాగే కరపత్రం ప్రచురించి తర్వాత ఆసంస్థ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌ను తీవ్రంగా కొట్టడం జరిగింది. ఈ నేపథ్యంలో వెలువడిన కరపత్రం అలాంటి పరిస్థితులే పునరావృతమవుతాయేమోనన్న అనుమానాలు కలిగిస్తోంది.

టి.వి.
23-7-1990 సోమవారం

ఉ.	6.00	ఉన్నతవిద్యా కార్యక్రమాలు
	7.00	ఉదయంప్రసారాలు,
	9.00	టెలిస్కూల్
మ.	12.00	ఉన్నతవిద్యా కార్యక్రమాలు
	1.00	మధ్యాహ్నప్రసారాలు
సా.	5.30	జి.శారద-ఆంధ్రనాట్యం
	6.00	కరెంట్‌ఎఫైర్స్
	6.15	కరావాహిని
	6.30	వయోజనవిద్య కార్యక్రమం
	6.45	వ్యవసాయదారుల కార్యక్రమం
	7.00	ఆగమవంశీరియల్
	7.30	వార్తలు
	7.45	అలెగ్జాండర్-నాటిక 2వభాగం
	8.10	చిత్రమాల
		జాతీయకార్యక్రమాలు
	8.40	సమాచార్
	9.00	గుల్‌గుల్జన్‌గుల్షమ్-సీరియల్
	9.30	దిమ్యాన్
	9.50	ఆజ్‌కల్-హిందీలో కరెంట్‌ఎఫైర్స్‌కార్యక్రమం
	10.20	జాతీయసంగీత కార్యక్రమం
	10.50	హోమియోపతివైద్య చికిత్సావిధానం-డాక్యుమెంటరీ

ఆకాశవాణి
23-7-90 సోమవారం

హైదరాబాద్ "ఎ"

ఉ.	5.55	వందేమాతరం, మంగళధ్వని, దేశభక్తి గీతం
	6.10	భక్తిరంజని
	6.30	మహనీయులమహితోక్తులు
	7.00	ఈనాటిప్రసారవిశేషాలు
	7.15	ఉదయతరంగిణి
	8.30	కర్నాటకసంగీతం
	11.40	ఉన్నతపాఠశాలలకు తెలుగుకార్యక్రమాలు
మ.	12.05	నేతి శ్రీరామశర్మ-వయోలిన్ వాద్యం
	12.40	శ్రీమతిఎన్.తె.రాజామణి-గాత్రసంగీతం
	2.10	ఉన్నతపాఠశాలలకు ఇంగ్లీషుకార్యక్రమాలు
	2.30	ప్రాథమికపాఠశాలలకు తెలుగుకార్యక్రమాలు
సా.	6.30	గ్రామసీమలు
రా.	9.30	కర్నాటకసంగీతం
	11.10	వాతావరణసూచన

హైదరాబాద్ "బి"

ఉ.	6.30	వందేమాతరం, మంగళధ్వని
	7.10	సుగమ్‌సంగీత్
	7.15	అం.ప్ర.సార్వత్రిక విశ్వవిద్యాలయంపాఠాలు
	8.00	యువవాణి(తెలుగు)
	9.15	శాస్త్రీయసంగీతం
మ.	1.30	రైల్వేసమాచారం, శాస్త్రీయసంగీతం
సా.	5.30	ఫేల్ కేమైదాన్ సే, ఖతోంకేజవాబ్, ఫిల్మీగానే
రా.	8.05	తెలుగుపద
	8.40	బుద్ధదేవ్‌దాస్ గుప్తా-సరోద్‌వాద్యం
	9.00	హిందీకార్యక్రమాలు
	9.30	రైల్వేసమాచారం, సయీరంగ్-ఉర్దూకార్యక్రమాలు
	10.30	అం.ప్ర.సార్వత్రిక విశ్వవిద్యాలయంపాఠాలు
	11.00	వాతావరణసూచన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

డైరెక్టరేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్స్ లైబ్రరీ అండ్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ కార్యాలయం, 5-8-599 రత్నమహాల్ బిల్డింగ్, అబిడ్స్‌రోడ్, హైదరాబాద్-1

నం.R.C.No.OML/999/URW/90 తేది:13-7-90

కావలెను

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్స్ లైబ్రరీ మరియు రిసర్చ్ యిన్‌స్టిట్యూట్, హైదరాబాద్-500001 నందు భద్రపర్చిన ఉర్దూ, పర్షియన్ మరియు అరబిక్ వ్రాతప్రతుల యొక్క కేటలాగ్‌లను సమగ్రంగా వర్గీకరించుటకు మరియు క్రమప్రకారంగా పేరుచేయుటకు యీ క్రింది రేట్లప్రకారం కాంట్రాక్టు పద్ధతిమీద పనిచేయుటకు ఉర్దూ, పర్షియన్, అరబిక్ భాషలందు పోస్ట్‌గ్రాడ్యుయేట్ లేదా రిసర్చ్ డిగ్రీగల పండితులనుండి లేదా ఉర్దూ, పర్షియన్ లేదా అరబిక్‌లలో ఒక డిప్లమాగల్గి, ఉర్దూనందు పోస్టుగ్రాడుయేట్ డిగ్రీగల వారినుండి 30-7-90నకు ముందుగా దరఖాస్తులు కోరబడుచున్నవి.

వర్గీకరణచేయుట, క్యాటలాగ్‌లను తయారుచేయుటలో తగినంత అనుభవంగల పండితులకు ప్రాధాన్యత యివ్వబడుతుంది.

1)	100 పేజీలు మరియు అంతకు తక్కువగల ఒక వ్రాత ప్రతికి...	రూ.10-00
2)	100 పేజీలు మరియు 200 పేజీలకుపైగల ఒక్కొక్క వ్రాతప్రతికి...	రూ.20-00
3)	200 పేజీలు మరియు 300 పేజీలకుపైగాగల ఒక్కొక్క వ్రాతప్రతికి...	రూ.30-00
4)	300 పేజీలు మరియు 400 పేజీలకుపైగాగల ఒక్కొక్క వ్రాతప్రతికి...	రూ.40-00
5)	ఒక్కొక్కవ్రాతప్రతిని వర్గీకరించి, సమగ్రమైన క్యాటలాగ్‌కార్డు వ్రాయుటకు	రూ.5-00

డైరెక్టర్.

B 339/AdI/C2/90.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీబోర్డు

టెండరునోటీసు

No.SE/O/KMM/W-9/90-91

ఈ దిగువ సీయబడిన వివిధరకములైన తయారీ మరియు వివిధరకముల తెపాసిటీగల పనికిరాని సిక్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ ఈ క్రింద తెలిపిన విధంగా "వున్నచోటునే వున్న విధంగానే" అను పద్ధతిమీద అమ్మకం-కం-టెండరువకు విడివిడిగా సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

వ. నం.	వివరణ	స్పెసిఫికేషన్ నం.	చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము రూ.	స్పెసిఫికేషన్ ఖరీదు	వాహనం వున్నచోటు
1)	ఖమ్మండిస్ట్రిక్ట్‌స్టోర్సు వద్ద గల వివిధ రకముల తయారీ మరియు వివిధ రకాల తెపాసిటీగల సిక్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు 52 నం.లు	SE/O/KMM T-28/90-91	4,050/-	15-75	ఖమ్మం డిస్ట్రిక్ట్ స్టోర్స్ వద్ద
2)	నల్గొండడిస్ట్రిక్ట్‌స్టోర్స్ వద్ద గల వివిధ రకముల తయారీ మరియు వివిధ రకాల తెపాసిటీగల సిక్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు 62 నం.లు	SE/O/KMM	1,750/-	15-75	నల్గొండ డిస్ట్రిక్ట్ స్టోర్స్ వద్ద

టెండరు షెడ్యూళ్ళు మరియు అమ్మకం-కం-టెండరు నిబంధనలతో కూడిన టెండరు స్పెసిఫికేషన్‌లకు దరఖాస్తులు 13-8-90నాడు ఈ క్రింది సంతకందారుని కార్యాలయంలో అందుకోబడును. పైనచెప్పిన విధంగా ప్రతి స్పెసిఫికేషన్ ఖరీదును అకౌంట్స్ ఆఫీసర్/ఎక్స్‌టెండేషన్/ఆపరేషన్ సర్కిల్/ఎ.పి.ఎస్.ఇ. బోర్డు/ఖమ్మం వారి పేర్న ఖమ్మంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ లేదా ఏదైనా ఇతర షెడ్యూళ్ళు బ్యాంకువద్దగాని చెల్లించబడునట్లు తీసికొన్న క్రాస్‌చేసిన డిమాండ్ డ్రాఫ్టు ద్వారా చెల్లించవలెను. టెండరు షెడ్యూళ్ళు 11-8-90నాడు జారీ చేయబడును. ఇతర పద్ధతిలో చెల్లింపులు అంగీకరించబడదు. ఒకవేళ టెండరు పోస్టుద్వారా పొందగోరునట్లయితే పోస్టేజి ఖర్చులు నిమిత్తం ప్రతి స్పెసిఫికేషన్‌కు రూ.10/-లను అదనంగా చెల్లించవలసి యుండును. తపాలా ఆలస్యానకు ఎ.పి.ఎస్.ఇ.బి. బాధ్యత వహించదు.

పై టెండర్లు ఈ క్రింది సంతకందారునిచే 22-8-90నాడు మ.12.30గం.లకు అందుకోబడి అదేరోజున సా. 4.30 గం.లకు ఈ క్రింది సంతకందారునిచేగాని, లేదా అతనిచే అధికారమియ్యబడిన అధికారిచేగాని హాజరు కాగోరు టెండరుదారులు లేదా వారి అధికారి ప్రతినిధులు సమక్షంలో తెరుచబడును. వేలం అదేరోజు మ.3.30గం.లకు జరుగును.

టెండరు షెడ్యూళ్ళు ఖరీదు క్రింద చెల్లించబడిన సొమ్ము ఎట్టి పరిస్థితులయందు తిరిగి ఇవ్వబడదు.

టెండరు తెరచుతేదీ ఒకవేళ సెలవు దినమైన పక్షంలో టెండర్లు మరునటి పనిదినమున అదే సమయంలో తెరువబడును.

ఏకారణం తెలియజేయనవసరంలేకుండా ఏదైనా లేదా అన్ని టెండర్లు తిరస్కరించు అధికారం ఈ క్రింది సంతకందారు కల్గియున్నారు.

విద్యుచ్ఛక్తిని ఆదాచేయండి-మీకుమరింత సేవచేయడానికి మాతోసహకరించండి

(సం) సూపరింటెండింగ్ ఇంజనీర్,
ఆపరేషన్ సర్కిల్, ఖమ్మం.

డీలర్‌పై చర్యతీసుకోండి

ఆలేరు, జూలై 22: ఆలేరు పట్టణంలో డి.వై.ఎస్.ఐ. కార్యకర్తలు ఇటీవల కందుకూరు డీలర్ శ్రీ శంకర్, ఆలేరులో 10వ వార్డులో ఒకరి ఇంటిలో 5.5.90 రోజున దాడిచేసి 8 బస్తాల బియ్యం అక్రమంగా రవాణా చేస్తుండగా తాము పట్టుకున్నామని, భువనగిరి ఆర్.డి.ఓ. ఆలేరు సందర్శించినప్పుడు మెమోరాండం సమర్పించామని, ఈ విషయంలో ఆర్.డి.ఓ, ఆలేరు మండల రెవెన్యూ అధికారి, ఆలేరు ఉపతహసీల్‌దార్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, దీనిపై సమగ్ర విచారణ జరిపి డీలర్‌ను తొలగించాలని డి.వై.ఎస్.ఐ. అధ్యక్షులు శ్రీ మోహన్‌రావు జిల్లా కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు.

మల్కాజ్‌గిరిలో బెటర్‌మెంట్ ఛార్జీలు తగ్గింపు

మల్కాజ్‌గిరి, జూలై 22: మల్కాజ్‌గిరి మునిసిపల్ పరిధిలో గృహాలు నిర్మించుకొనేవారికి, ప్లానులు మంజూరుచేసి, సౌకర్యాలు కల్పించేందుకు వీలుగా విధించే బెటర్‌మెంట్ ఛార్జి లరేటును రు. 10లకి తగ్గించినట్లు మునిసిపల్ వైర్మన్ శ్రీ జి.సూర్యనారాయణరెడ్డి తెలియజేశారు.

గతంలో గృహాలు నిర్మించుకునేవారి నుండి చదరపు మీటరుకు రు. 15 బెటర్‌మెంట్‌ఛార్జి వసూలుచేయటం జరిగింది. అయితే, ఆ తరువాత బెటర్‌మెంట్ ఛార్జీలు అధికంగా ఉన్నాయని ప్రజలు అసంతృప్తితో ప్రతిస్పందించగా, దానిని మునిసిపల్ కౌన్సిలర్లంతా కౌన్సిల్ సమావేశంలో చర్చించటం జరిగింది. ఆ తరువాత బెటర్‌మెంట్ ఛార్జీలను రు. 15 నుండి రు.10లకి తగ్గించేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.

గతంలో రు. 15లు చెల్లించినవారికి రు. 5లు వాపసు చేయటానికి కౌన్సిల్ నిర్ణయించింది. మునిసిపాలిటీ గతంలో విధించిన బెటర్‌మెంట్ ఛార్జీలపై అప్పట్లో వెల్ఫేర్ సంఘం అధ్యక్షునిగా ఉన్నప్పుడు, ప్రస్తుత వైర్మన్ శ్రీ సూర్యనారాయణరెడ్డి తెచ్చిన కోర్టు "స్టే" వల్ల ప్రస్తుతం బెటర్‌మెంట్ ఛార్జీలు తగ్గించటానికి వీలుపడిందని కొందరు కౌన్సిలర్లు వివరించారు.

మునిసిపల్‌కౌన్సిల్ చేసిన తీర్మానం నెం.130 మేరకు పది రూపాయల బెటర్‌మెంట్ ఛార్జిని అమలుచేస్తున్నట్లు తెలిపారు.

మునిసిపల్ పరిధిలోని ప్రజలు గతంలో రు. 15 చెల్లించినవారు తిరిగి మునిసిపల్ కమీషనర్‌కి దరఖాస్తు చేసుకున్నట్లైతే వారికి డబ్బు చెల్లిస్తామని టౌన్ ప్లానింగ్ అధికారులు తెలియజేశారు. (కం)

మెడ్విన్ ఆసుపత్రిలో అత్యాధునికసౌకర్యాలు

హైదరాబాదు, జూలై 22: నగరంలోని మెడ్విన్ ఆసుపత్రిలో నెఫ్రాలజీ విభాగానికి ఆధునిక యంత్రసాధనాలు అమర్చి 24 గంటలు డయాలసిస్ సౌకర్యం కల్పిస్తున్నారు. మూత్రపిండాల మార్పిడికి కావలసిన సాధనాలన్నీ వున్నాయి. ఆధునికమైన థియేటర్లున్నాయి. యూరాలజీ విభాగంలో ఉన్నతస్థాయిసేవలు అందిస్తాయి. పూర్తి సాధనసామాగ్రి సమకూర్చబడి వున్నాయి.

ఈనెల 23 నుంచి 28 వరకు మూత్రపిండాల రోగులకు ఉచిత పరీక్షలు జరుగుతాయి. కన్సల్టేషన్ ఉచితం.

రాష్ట్రప్రభుత్వాన్ని బర్తరఫ్‌చేయాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 22: రాష్ట్రంలోని విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్‌చేయాలనేడిమాండ్‌తో అఖిలభారత విద్యార్థి పరిషత్ నేడు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్‌కాలేజి ఎదురుగా "విద్యార్థి పార్లమెంటు"ను ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి నగరంలోని వివిధ కళాశాల విద్యార్థులు దాదాపు వెయ్యి మంది హాజరైనారు. ఎ.బి.వి.పి. రాష్ట్ర ప్రతినిధులు కూడా ఈ సభకు హాజరైనారు. కాంపస్ విద్యార్థి నాయకుడు శ్రీ వీరగోపాల్ మాట్లాడుతూ కళాశాలల్లో ప్రస్తుతం విపరీతంగా సీట్ల సమస్య ఉందనీ, హాస్టళ్లలో విద్యార్థులందరికీ ప్రవేశం కల్పించాలనీ డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో పోటీ ప్రభుత్వం నడుస్తున్నదనీ, మహిళలు, హరిజనులపై అత్యాచారాలు పెరిగిపోయాయనీ ఎ.బి.వి.పి. జాతీయ కార్యవర్గసభ్యుడు శ్రీ జి. ప్రేమేందర్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి 50వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయనీ, ఇంటర్మీడియట్‌లో ప్రవేశానికి విద్యార్థులకు సీట్లు దొరకటం లేదనీ, కాబట్టి కొత్తకాలేజీలను ఏర్పాటు చేయాలనీ, లెక్చరర్ల ఖాళీలను భర్తీచేయాలనీ ఆయన డిమాండ్ చేశారు.

ఈ విషయాలపై అన్నిజిల్లా కేంద్రాలలోనూ విద్యార్థి పార్లమెంటులను నిర్వహిస్తున్నామని శ్రీ ప్రేమేందర్‌రెడ్డి తెలిపారు.

చేనేతకు 15 కోట్లు కావాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 22: కోస్తా ఆంధ్రలో ఇటీవలి తుఫానులో దెబ్బతిన్న 50 వేల చేనేత కార్మికుల కుటుంబాలను ఆదుకోడానికై వెంటనే 15 కోట్ల రూపాయలను తేలాయించాలని రాష్ట్ర జనతాదళ్ ఓ.సి విభాగం, రాష్ట్ర చేనేత మజ్దూర్ సంఘం అధ్యక్షులు శ్రీ వన్నాల శ్రీరాములు ఒక పత్రికాప్రకటనలో డిమాండ్ చేశారు.

ప్రభుత్వం ప్రకటించిన 200 రూపాయల నష్టాలుకూడా సవ్యంగా అందడంలేదని, మంగళగిరి, తెనాలి, రేపల్లె, పోలవరం, చింతకుంటపాలెం, ఏలూరు, చీరాల తదితర ప్రాంతాల్లో చేనేత కార్మికులకు అందవలసిన మొత్తాన్ని అధికారులు, బ్రోకర్లు స్వాహా చేశారని ఆయన ఆరోపించారు.

ఇదిలావుండగా సుమారు 3 లక్షల చీరలు, 2 లక్షల ధోవతులు, మహారాష్ట్ర, మద్రాసు రాష్ట్రాలనుండి తెప్పించడం శోచనీయమని, మన రాష్ట్రంలోని మాస్టర్‌వీవర్లు, ప్రాథమిక సహకారసంఘాలవద్ద లక్షల చీరలు, ధోవతులున్నా కేవలం కమీషన్ల ప్రయోజనాన్ని ఆశించి ఇతర రాష్ట్రాలనుండి తెప్పించుకోవడం జరుగుతోందని శ్రీ రమేష్ విమర్శించారు.

రాష్ట్ర చేనేత కార్మికుల సమస్యలపట్ల శ్రద్ధ వహించాలని, వారి పునరావాసానికి తగిన చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లేకపోతే జిల్లాల్లో సత్యాగ్రహాలు, రాస్తారోకోలతో ఆందోళన చేపడతామని శ్రీ రమేష్ హెచ్చరించారు.

మోసపోతున్న రోజ్‌గార్ కూలీలు

వనపర్తి, జూలై 22: మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి నియోజకవర్గంలోని వివిధగ్రామాలలో జవహర్ రోజ్‌గార్ పథకం క్రింద పనులు చేస్తున్న కూలీలు మోసపోతున్నారు. ఈ పథకంలో పనిచేసే ప్రతిమనిషికీ రోజుకు 14 రూపాయలు చెల్లించాలని ప్రభుత్వ ఉత్తర్వులు పేర్కొంటున్నా, అందుకు విరుద్ధంగా సర్పంచ్‌లు 8 రూపాయల నుండి 10 రూపాయలు మాత్రమే తమకు కూలీ చెల్లిస్తున్నారని కూలీలు తెలిపారు. ఇది చాలా అన్యాయమనీ, తమకు న్యాయమైన కూలీ చెల్లించవలసినదిగా కూలీలు ప్రభుత్వానికీ, సంబంధిత అధికారులకూ విజ్ఞప్తి చేస్తున్నారు.

'బంటీ'లలితసంగీత విభావరి

హైదరాబాద్, జూలై 21: విజయబాల కల్చరల్ అసోసియేషన్ వారు 18 సాయంత్రం శ్రీ త్యాగరాయగానసభలో సుప్రసిద్ధ వయోలిన్ కళాక

పాలకుల 'దిష్టి' తగిలి బర్లియాఖజానాఖాళీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 22:

గత దశాబ్దకాలంనా నగరం అత్యంతవేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో పెరుగుతోన్న పౌర అవసరాలకు అనుగుణంగా ఆ స్థాయిలో సౌకర్యాలు సమకూర్చడంలో హైదరాబాదు నగర పాలక సంస్థ విఫలమై కుచ్ఛితరాజకీయాలూ, కుంభకోణాలు, నిధులు కొరతవంటి సమస్యలతో నానాటికీ జీవచ్ఛవంగా మారుతోందని పలువురు ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు. దాదాపు 19 సంవత్సరాల తర్వాత నగరపాలకసంస్థకు జరిగిన ఎన్నికలు పరిస్థితులను దిగజార్చాయే తప్ప పెరుగుపరచడానికి దోహదం చేయలేకపోయాయని గత నాలుగున్నర సంవత్సరాల మజ్లిస్ పాలన ఋజువుచేసింది.

మజ్లిస్‌పార్టీ తన ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేసినట్లుగా 15 రోజుల కొకసారి నగరపాలక సంస్థను సమావేశపరచలేక పోయింది. పైగా సమావేశాలను రెండేసి నెలలకొకసారి మొక్కుబడిగా నిర్వహిస్తూ ప్రజాసమస్యలపట్ల తీవ్ర అలక్ష్యాన్ని ప్రదర్శించిందని పలువురు కాంగ్రెస్, బి.జె.పి. టి.డి.పి. కార్పొరేటర్లు ఆరోపిస్తున్నారు.

అదీగాక సమావేశమైన ప్రతిసారీ ఓరువులూ, కేకలూ, నినాదాలతో గందరగోళం చెలరేగుతోందని, యే ఒక్కసారీ ప్రజాసమస్యలపై చిత్తశుద్ధితో శ్రద్ధతో చర్చ జరగలేదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

జంటనగరాల్లోని రోడ్లు నరకానికి రాదారులుగామారాయి. వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. నగరంలో పారిశుద్ధ్యం బ్రహ్మపదార్థమైపోయింది. భాగ్యనగరం చతుశ్శతాబ్ది ఉత్సవాలంటూ జరుగుతోన్న హంగామా అంతా ప్రహసనంగా కనిపిస్తోందనీ, నగర దుస్థితిపై దృష్టి కేంద్రీకరించకుండా జాతరలు నిర్వహించి నందువల్ల ప్రయోజనమేదీ వొనగూడదనీ పలువురు కార్పొరేటర్లే విమర్శిస్తున్నారు.

ఇదిలావుండగా ఎమ్.సి.హెచ్. నిధుల కొరతతో మృతప్రాయంగా తయారవుతోందనీ, ప్రభుత్వాలు నగరపాలకసంస్థపట్ల సవతితల్లి ప్రేమ ప్రదర్శిస్తూవస్తున్నాయనీ మజ్లిస్ పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఈ మేరకు వారు మున్సిపల్ శాఖ మంత్రికి ఒక వినతిపత్రం కూడా సమర్పించారు.

ఆక్ట్రాయ్‌రద్దు

మనదేశంలోని అన్నికార్పొరేషన్లకు ఆక్ట్రాయ్‌పన్ను ప్రధానమైన ఆర్థిక-ఆదాయంగా వుంది. అయితే హైదరాబాదునగరంలో మాత్రం ఈ పన్ను వసూలు చేసే అధికారాన్ని ప్రభుత్వమే హస్తగతం చేసుకుని పాలకసంస్థకు కేవలం 41.02 లక్షల రూపాయల నామమాత్రపు నష్టపరిహారాన్ని మాత్రమే చెల్లించాలని నిర్ణయించింది. ఆక్ట్రాయ్‌రద్దు చేసిన నాటినుండి నేటివరకు ఈ పన్ను వసూళ్ళు 2,3 రేట్లు పెరిగినా ప్రభుత్వం నగరపాలక సంస్థకు చెల్లిస్తోన్న కాంపన్‌సేషన్‌లో మార్పులేదు. గతంలో సికిందరాబాద్ కంటోన్‌మెంట్ బోర్డుకు 40,000 రూపాయలు చెల్లించి ఎమ్.సి.హెచ్. ఆక్ట్రాయ్‌పన్ను వసూలు చేసేది. ప్రస్తుతం కంటోన్‌మెంటు బోర్డుకు సంబంధించి ఆక్ట్రాయ్ అధికారం బోర్డుకే వదిలేయడంతో కంటోన్‌మెంటు బోర్డుకు 7 నుండి 8 లక్షల రూపాయల వార్షిక ఆదాయం లభ్యమవుతోంది. దీనిని బట్టి ప్రభుత్వం ఆక్ట్రాయ్ అధికారాన్ని ఎమ్.సి.హెచ్. నుండి కైవసం చేసుకోవడం ద్వారా నగరపాలక సంస్థ యెంతమేరకు నష్టపోతోందో అంచనాకట్టవచ్చు! ఈ నేపథ్యంలో ఎమ్.సి.హెచ్.కు చెల్లించవలసిన కాంపన్‌సేషన్ మొత్తాన్ని పెంచవలసిందినా ప్రభుత్వానికి యెన్ని విజ్ఞప్తులు చేసినా ప్రయోజనంలేదని మజ్లిస్ నాయకులు ఆరోపించారు. ప్రస్తుతం నష్టపరిహారం మొత్తాన్ని పెంచడమో లేక ఆక్ట్రాయ్ వసూలు అధికారాన్ని తిరిగి నగరపాలక సంస్థకే అప్పగించడమో చేయాలని వారు కోరుతున్నారు.

వాహనాలపన్ను

1963వ సంవత్సరం వరకూ మోటారు వాహనాల పన్నులను వసూలు చేసే అధికారం నగర పాలకసంస్థకే ఉండేది. ఆతర్వాత ప్రభుత్వం ఈ చట్టాన్ని మార్చి వాహనంపన్నుల వసూళ్ళ అధికారాన్ని తనకేదత్తం చేసుకుని 1971 నుండి కేవలం నామమాత్రంగా 6.71 లక్షల రూపాయలను మాత్రమే కాంపన్‌సేషన్‌గా చెల్లిస్తూవస్తోంది. ప్రభుత్వానికి ఈ పన్నుల ద్వారా 15 నుండి 20 కోట్ల రూపాయల వరకు ఆదాయం లభిస్తున్నప్పటికీ పరిహారం మొత్తాన్ని యింతవరకూ పెంచడంలేదని, పైగా పెరుగుతోన్న పౌర అవసరాలను తీర్చడానికి గాను రోడ్ల వెడల్పు, మరమ్మత్తు, కొత్తరోడ్లు వేయడం వంటి పనులకు కోట్ల రూపాయల

రాజకీయాలఊబిలో నగరపాలకసంస్థ-2

ఖర్చు అవుతున్నప్పటికీ, యీ వ్యయమంతా కార్పొరేషన్ నెత్తినేవేయడుతున్నప్పటికీ, ప్రభుత్వం ఈ ఇబ్బందులను గమనించడంలేదని పలువురు కార్పొరేటర్లు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ విషయంలో వాహనాలపన్నుల్లో ఎమ్.సి.హెచ్. కి 'వాటా' యివ్వాలని సలాహాసంపం సూచించినా ప్రభుత్వం మౌనం వహిస్తోందని వారు విమర్శిస్తున్నారు.

మాంసం, చంపిణీకి, గుర్తించని మృతదేహాలను తొలగించడానికి, అక్రమ నిర్మాణాలను తొలగించడానికి, వివిధ వస్తువులను, సామగ్రిని రవాణా చేయడానికి గాను ఉపయోగిస్తోన్న నగరపాలక సంస్థకు చెందిన 500 వాహనాలకే 15 లక్షల రూపాయల మేరకు వార్షికంగా పన్నులరూపంలో చెల్లించడం జరుగుతోందని, ఈ లెక్కన వాహనాలపన్నుగా ఎమ్.సి.హెచ్. ప్రభుత్వానికి రు.15 లక్షలు చెల్లిస్తూ, వసూళ్ళ అధికారం కోల్పోయినందుకుగాను కాంపన్‌సేషన్‌గా ప్రభుత్వం నుండి కేవలం 6.71 లక్షల రూపాయల మొత్తాన్ని మాత్రమే పొందుతోందని, దీనిని బట్టి ప్రభుత్వ వైఖరివల్ల ఎమ్.సి.హెచ్. ఎంతనష్టపోతున్నదో ఊహించవచ్చునని స్టాండింగ్ కమిటీ చైర్మన్ శ్రీ ఎమ్.ఎ. బాసిత్ పేర్కొన్నారు.

ఈ విషయ యిలాగే కొనసాగితే నగరపాలకసంస్థ పనిచేయడమే అసాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

వృత్తిపన్ను

1987వ సంవత్సరం వరకు వృత్తిపన్నులను వసూలుచేసే అధికారం నగరపాలక సంస్థకే ఉండేది. అయితే ఆతర్వాత ఈ టాక్సును కూడా ప్రభుత్వం స్వాధీనంచేసి ఎమ్.సి.హెచ్.కు కాంపన్‌సేషన్‌గా కేవలం 35 లక్షలరూపాయలను మాత్రమే చెల్లిస్తోంది. వృత్తిపన్నురూపంలో ప్రభుత్వానికి జంటనగరాల నుండి దాదాపు 12 కోట్ల రూపాయలు లభ్యమవుతున్నా ఎమ్.సి.హెచ్. కు చెల్లిస్తున్న పరిహారంలో మార్పులేదు.

ఆస్తిపన్ను

1955 హెచ్.ఎమ్.సి.చట్టం 226 (3) సెక్షను సమనరించి ఆస్తిపన్నును ప్రతినాలుగు సంవత్సరాలకొకసారి సవరించి మార్పులు చేయవచ్చుననే నిబంధనవున్నప్పటికీ 1983 నుండి 1990 సంవత్సరం వరకు గడిచిన ఏడు సంవత్సరాలలో ఈ ఆస్తి పన్నును మార్చడం జరగలేదు. ఈ కారణంగా హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 10 కోట్ల రూపాయల మేరకు నష్టపోయింది. ఆస్తిపన్ను మార్చిడికి సంబంధించిన అంశాన్ని గత ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం ప్రదర్శించడంతో పలు ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని తెలుస్తోంది. గడిచిన సంవత్సరాలకు కూడా కలిపి పన్ను పెంచవలసి వస్తుందని, ఈ నిర్లక్ష్యంవల్ల ప్రజల్లో వ్యతిరేకత పెల్లుబుకుతుందని ఎమ్.సి.హెచ్.లోని అధికారవర్గం భయపడుతోంది.

వేతనస్కేళ్ళ సవరణ

1955 హెచ్.ఎమ్.సి.యాక్ట్ 137 (4) సెక్షను ప్రకారం రాష్ట్రప్రభుత్వోద్యోగుల వేతనస్కేళ్ళ సవరింపులు నగరపాలకసంస్థ ఉద్యోగులకు కూడా వర్తిస్తాయి. ఈ నిబంధనసమనరించి 1959 నుండి యిప్పటివరకు 5 సార్లు వేతన స్కేళ్ళ సవరింపులు జరిగాయి. అయితే దీనికి సంబంధించి ప్రభుత్వం గతంతో అంగీకరించిన విధంగా కాంపన్‌సేషన్ చెల్లించడంలేదని తెలిసింది. 17-2-1977 జి.వో.ఎం.ఎస్. నం.87 ప్రకారం వేతనాల సవరింపులో ప్రభుత్వం 50 శాతం భరించాల్సివుంటుంది. అయితే 1982-83 సంవత్సరం నుండి మాత్రం ప్రభుత్వం దీనికి సంబంధించి నామమాత్రపు 84.29 లక్షల రూపాయల మొత్తాన్నిమాత్రం చెల్లిస్తోంది. కాని ఎమ్.సి.హెచ్. చెల్లించవలసిన వేతన స్కేళ్ళలో వందశాతం పెరుగుదల వుండడంతో యిది మూలిగే నక్కమీద తాటికాయపడ్డ చందంగా తయారైంది. ప్రభుత్వం నగరపాలక సంస్థలో నిర్వహిస్తున్న ఈ ఆర్థిక సంక్షోభాన్ని పరిగణనలోకి తీసుకోకుండా కూడా పెనుభారం మోపుతోందని, దీనివల్ల ప్రజల్లో పరపతి కోల్పోయేది తామేనని మజ్లిస్ నాయకులు విమర్శిస్తున్నారు.

ఇంతేగాక టాంక్‌బండ్, బంజారాహిల్స్ వంటి కొన్ని ప్రాంతాల్లో వ్యాపార ప్రకటనల బోర్డులను నిషేధిస్తూ ప్రభుత్వం నిర్ణయించడంతో ఎమ్.సి.హెచ్. ఎడ్వర్టైజ్‌మెంట్‌టాక్స్‌ను కోల్పోవలసి వస్తోందని తెలిసింది. ఢిల్లీ, కలకత్తా వంటి ఆనేక మెట్రోపాలిటన్ నగరాల్లో వ్యాపారప్రకటనల పన్ను ప్రధాన ఆదాయంగా వుంటుంది. ప్రభుత్వం తీసుకున్న యిలాంటి నిర్ణయాలు ఎమ్. సి.హెచ్. నడ్డివిరుస్తున్నాయని పలువురు కార్పొరేటర్లు ఆరోపిస్తున్నారు. అంతేగాక కాంపౌండింగ్ రుసుము కూడా ప్రభుత్వమే నేరుగా వసూలు చేసుకుంటూండంతో కార్పొరేషన్ వార్షికంగా రు. 2 కోట్ల మేరకు నష్టపోతోందని తెలుస్తోంది.

మొత్తంమీద అన్ని ప్రధానమైన ఆదాయమార్గాలూ ప్రభుత్వపరం కావడంతో నేడు కార్పొరేషన్ ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న మాటనిజం. ప్రభుత్వ విధానాలవల్ల 40 కోట్ల రూపాయల ఆక్ట్రాయ్, రు. 10 కోట్ల మేరకు వాహనాల పన్ను, రు.10 కోట్ల వృత్తిపన్నులు,రు. 5 కోట్లవరకు ప్రకటనలు, టోల్‌టాక్స్ రూపంలో కార్పొరేషన్ నష్టపోతున్నది.

పైగా వార్షికంగా వేతనాల చెల్లింపుల్లో 12 కోట్ల రూపాయల మేరకు అదనపు

(మిగతా 8వ పేజీలో)

రోడ్డుప్రమాదంలో కార్మికుని మృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 22:

సంజీవరెడ్డినగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అమీర్‌పేట్ చౌరస్తావద్ద ఆదివారం నాడు తెల్లవారుజామున జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో కిష్టప్ప (36) అనే కార్మికుడు అక్కడికక్కడే మరణించాడు.

ఎర్రగడ్డ నుండి వస్తున్న ఒకలారీ అమీర్‌పేట్ చౌరస్తావద్ద మూలమలుపు తిరుగుతుండగా కిష్టప్ప అనే కార్మికుడిని ఢీ కొంది. దాంతో కిష్టప్ప అక్కడికక్కడే మరణించాడు. ఈకేసును సంజీవరెడ్డి నగర్ పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

ఆత్మహత్య

సికింద్రాబాద్‌లోని చిలుకలగూడ ప్రాంతంలో నివసించే కూలి పోచయ్య (35) కడుపునొప్పిబాధ భరించలేక శనివారంనాడు ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడు పోచయ్య గత కొన్నిరోజులుగా కడుపునొప్పితో బాధపడుతున్నట్లు తేను దర్యాప్తు చేస్తున్న చిలుకలగూడ పోలీసులు తెలిపారు.

పోచయ్యకు భార్య, ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ఇదిలావుండగా మల్కాజిగిరి పోలీసులు ఆదివారం నాడు ఒక గుర్తు తెలియని యువకుని శవాన్ని కనుగొన్నారు.

జాతీయపారిశ్రామిక భద్రతామండలి

హైదరాబాద్, జూలై 22:

నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్‌శాఖ రాష్ట్ర ఫ్యాక్టరీల డైరెక్టరేట్ సహకారంతో మూడురోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని ఆగస్టు 8నుంచి నిర్వహిస్తుంది. కర్మాగారాల మేనేజర్లు, సూపర్‌వైజర్లు, సర్వేయర్లు, ఇంజనీర్లు పాల్గొనవచ్చు. "హోటల్ సంపూర్ణ ఇంటర్నేషనల్"లో ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు.

నవంబర్‌లోగా పంజాబ్ ఎన్నికలు

అమృత్‌సర్, జూలై 22:

నవంబర్‌తో ముగుస్తున్న రాష్ట్రపతి పాలనకన్నా ముందుగానే పంజాబ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరపాలనే నిర్ణయానికి నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని విదేశాంగశాఖామంత్రి శ్రీ ఐ.కె.గుజ్రాల్ పునరుద్ఘాటించారు.

ప్రజలు ఎన్నుకునే ప్రభుత్వాన్ని తీసుకురావడంకోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని శనివారం రాత్రి జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు. ఉగ్రవాదుల వాత్యాకాండ తీవ్రంగా కొనసాగుతున్నా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడం సాధ్యమవుతుందా అని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకూ సమాధానమిస్తూ ఎటువంటి పరిస్థితులలోకూడ రాష్ట్రపతి పాలన కొనసాగించే ప్రశ్నేలేదని ఆయన జవాబిచ్చారు.

రాష్ట్రంలో శాంతిభద్రతల పునరుద్ధరణే సర్వస్వంకాదనీ, ప్రజలను పరిపాలనలో భాగస్వాములను చేయడానికి నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదని ఆయన అన్నారు. గత ప్రభుత్వం పూర్తిగా ప్రజలనుండి దూరమయిందనీ, ప్రభుత్వం తన ఉనికిని ఏ మాత్రం ప్రదర్శించలేదని ఆయన విమర్శించారు.

పంజాబ్ సమస్యను మూడుకోణాల నుండి పరిశీలించాలని ఆయన చెప్పారు.

దేశవ్యవహారాలలో పాకిస్తాన్ జోక్యం చేసుకొని చురుకుగా పిచ్చిపనులకు పూనుకోవడం ఇందులో మొదటిదనీ, సరిహద్దులవెంట ఉగ్రవాదులకు సైనిక శిక్షణ ఇచ్చి దేశంలో హింసాకాండ పెరగేటట్టు చేయడం రెండవదనీ ఆయన తెలిపారు.

ఆఖరిది మూడవదైన అతిముఖ్యమైన విషయమేమిటంటే పాకిస్తాన్‌లో శిక్షణ పొందిన ఉగ్రవాదులు అమాయకులను ఊచకోత కోయడంవల్ల ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని పంజాబ్‌లో ఏర్పాటు చేయకపోవడం అని శ్రీ గుజ్రాల్ తెలిపారు.

పంజాబ్, కాశ్మీర్ సమస్యలమెడల పాకిస్తాన్ అనుసరిస్తున్న వేర్పాటువాద ప్రోత్సాహ విధానాలను ప్రపంచమంతా ముక్తకంఠంతో ఖండించిందనీ, భారత్ పైభరిని అందరూ ప్రశంసించారనీ ఆయన పేర్కొన్నారు.

పంజాబ్, కాశ్మీర్‌లలో మానవహక్కులు, ఉల్లంఘనకు గురైనాయని అంతర్జాతీయ క్షమాభిక్ష సంస్థ విమర్శలను పత్రికాప్రతినిధులు శ్రీ గుజ్రాల్ దృష్టికి తీసుకొచ్చినప్పుడు, ఒకవేళ మానవహక్కులు ఎక్కడనైనా ఉల్లంఘించినట్లయితే వ్యక్తులుగానీ, సంస్థలుగానీ సేకరించి సమోదు చేయడాన్ని భారతప్రభుత్వం గర్వంగా అంగీకరిస్తుందని ఆయన సమాధానమిచ్చారు. దీనికంటే ముందు సరిహద్దు ప్రాంతంలో జరిగిన సర్పంచుల సమావేశంలో శ్రీ గుజ్రాల్‌తోపాటు హోంశాఖ సహాయమంత్రి శ్రీ సుఖ్‌దేవ్‌కాంత్‌సహాయ్ కూడా పాల్గొన్నారు.

భారత్ పాకిస్తాన్ సరిహద్దులలో కంచె వేయడంకోసం తీసుకున్న రైతుల భూమికి ఎకరానికి 60,000 రూపాయల నష్టపరిహారం చెల్లిస్తామని శ్రీ సహాయ్ ప్రకటించారు.

బి.జె.పి. కొత్తవ్యూహం

(1వ పేజీ తరువాయి)

4 రాష్ట్రాలలోను అధికారంలో వుంది. బి.జె.పి. మూడున్నర రాష్ట్రాలలో అధికారంలో వుంది. గుజరాత్‌లో 'జన్'తో అధికారాన్ని పంచుకుంది. కాంగ్రెస్(ఐ) 3 రాష్ట్రాలలోను, సి.పి.ఎం. రెండు రాష్ట్రాలలోను అధికారంలో వున్నాయని ఆయన అన్నారు.

కేంద్రంలో పదేపదే సంక్షోభం నిర్వడటం, రాజకీయ శక్తుల పునరేకీకరణం గురించిన మాటలు ఒక నిర్దిష్టమైన రూపుదాలిస్తే అది హర్షించదగిన విషయమని ఎందుకంటే ఆ పరిస్థితి బి.జె.పి.ని ప్రతిపక్షంలో కూచోపెడుతుందని శ్రీ అద్వాని వివరించారు.

ప్రస్తుతం బి.జె.పి. నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని బలపరుస్తున్నది. అది పడిపోకుండా నిలబెడుతున్నది. అయితే ఆ ప్రభుత్వంలో అన్ని విషయాలలో ఏకీభవించడంలేదు అని ఆయన అన్నారు.

కాంగ్రెస్(ఐ)యేతర ప్రభుత్వాలు స్థిరంగా వుండటంలేదన్న అభిప్రాయాన్ని, ఖండించటం తమకు ఇష్టంకాదని, రాజకీయ శక్తుల పునరేకీకరణకు మేము విముఖత చూపడానికి ఈ ఆందోళనే కారణమని ఆయన అన్నారు.

బి.జె.పి.పై ఉపప్రధాని శ్రీ దేవీలాల్ విరుచుకపడటాన్ని పరోక్షంగా ప్రస్తావించి, తమ పార్టీకి ప్రస్తుత బలాన్ని ఇచ్చింది ఓటర్లుగానీ నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం కాదన్నారు. చౌతాలా సమస్యను ప్రస్తావించి ఆయన్ను ముఖ్యమంత్రిగా తిరిగి ఎన్నుకోవడాన్ని గురించి హర్యానా ఎమ్మెల్యేలు నిర్ణయిస్తారని ప్రధాని శ్రీ వి.పి.సింగ్ శ్రీ దేవీలాల్‌కు చెప్పడంలో పెద్ద తప్పిదం చేశారనీ, ఇది ఒప్పందంకాదనీ, శ్రీ దేవీలాల్‌కు ప్రధాని ఇచ్చిన సమాధానంలో తీవ్రలోపమేదనీ, ఈ లోపమే లేకుంటే సంక్షోభమే వుండేదికాదనీ శ్రీ అద్వాని అన్నారు.

శ్రీ అరుణ్ నెహ్రూ, శ్రీ ఆరిఫ్ మహమ్మద్‌ఖాన్‌లపై శ్రీ దేవీలాల్ చేసిన అవినీతి ఆరోపణల గురించి అడుగగా, ఈ ఆరోపణలన్నీ పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభంకాకముందే పరిష్కారంకావాలనీ, తమకు తెలిసినంత వరకు పరిష్కారం కృషి మొదలైందనీ శ్రీ అద్వాని అన్నారు.

ఘటనా సంఘటనలపై న్యాయ విచారణను త్వరితం చేయాలన్నారు.

మంత్రివర్గంలో 'తాగుబోతు' చిచ్చు

గౌహతి, జూలై 22:

అస్సాంలో అధికారంలో వున్న అస్సాం గణపరిషత్ మంత్రివర్గం తీవ్రసంక్షోభంలో పడింది.

మంత్రిమండలిలోని ఒక మహిళా సభ్యురాలితో అసభ్యంగా ప్రవర్తించి, ఆమెను కాపాడబోయిన మరో మంత్రిని చంపుతానని బెదిరించిన అపోర, పౌరసరఫరాల మంత్రి శ్రీ ప్రదీప్‌గొగోయ్‌పై చర్య తీసుకోకపోతే తాము రాజీనామా చేస్తామని ఇద్దరు మంత్రులు ముఖ్యమంత్రి శ్రీ ప్రఫుల్లకుమార్ మహంతాను హెచ్చరించడంతో యీ సంక్షోభం తలెత్తింది.

ఈనెల 14న జరిగిన మంత్రిమండలి సమావేశానికి శ్రీ గొగోయ్ వివరీతంగా మద్యపానం చేసి వచ్చారని, మహిళా సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీమతి రేఖా రాణిదాస్ బోరతో అసభ్యంగా ప్రవర్తించారని తెలుస్తోంది. అస్సాం వేతనసంపం నివేదికను చర్చించడానికి ఏర్పాటైన యీ సమావేశంలో మంత్రులతోపాటు ప్రధాన కార్యదర్శి, ఆర్థిక కమిషనర్, సిబ్బంది కమిషనర్‌వంటి ఉన్నతాధికారులుకూడా పాల్గొన్నారు. అయినా శ్రీ గొగోయ్ తన అసభ్యప్రవర్తనను మానలేదని రవాణామంత్రి శ్రీ భరత్ నారా తెలిపారు. శ్రీ గొగోయ్ అసభ్య ప్రవర్తన కారణంగా శ్రీమతి బోరో ఏడుస్తూ సమావేశంనుండి వెళ్లిపోయి కొంతసేపటికి తిరిగివచ్చారని తెలుస్తోంది. శ్రీమతి బోరోను కాపాడబోయిన తనను చంపుతానని కూడా శ్రీ గొగోయ్ బెదిరించారని శ్రీ నారా ఆరోపించారు.

శ్రీ గొగోయ్ తప్పతాగి సమావేశానికి వచ్చి శ్రీమతి బోరోను అసభ్యపదజాలంతో దూషించారని శ్రీ నారా ఆరోపించారు. ఆమె శ్రీ గొగోయ్ అసభ్యప్రవర్తనకు అభ్యంతరం తెలుపబోగా ఆమెను 'మానభంగం' చేస్తానని శ్రీ గొగోయ్ బెదిరించారని కూడా ఆయన ఆరోపించారు.

"ముఖ్యమంత్రి సమక్షంలోనే మంత్రిమండలి సభ్యులు గందరగోళపడింది. అలాటి మంత్రివర్గంలో ఎలా కొనసాగాలి?" అని శ్రీ నారా అన్నారు.

శ్రీ గొగోయ్‌పై ఎలాటి చర్యా తీసుకోకపోతే తాను, శ్రీమతి బోరో రాజీనామా చేస్తామని ఆయన స్పష్టంచేశారు. ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖలో "శ్రీ గొగోయ్ తప్పతాగి సమావేశానికివచ్చారు" అని శ్రీ నారా ఆరోపించారు. ఈ గొడవంతా చూసి అక్కడ వుండలేక ఉన్నతాధికారులు నిశ్శబ్దంగా వెళ్ళిపోయారు. తరువాత శ్రీ గొగోయ్ తన కుర్చీలో పడిపోయి వాంతి చేసుకున్నారని శ్రీ నారా తెలిపారు.

గతంలో మంత్రిమండలి సమావేశాల్లో కూడా శ్రీ గొగోయ్ ముఖ్యమంత్రి శ్రీ మహంతాతోనే అసభ్యంగా ప్రవర్తించారని శ్రీ నారా విమర్శించారు.

ఈ సంఘటన జరిగినతరువాత శ్రీమతి బోరో, శ్రీ నారా ముఖ్యమంత్రి శ్రీ మహంతాకు విడివిడిగా ఉత్తరాలువ్రాస్తూ శ్రీ గొగోయ్‌పై చర్య తీసుకొని తమకు న్యాయం చేయాలని, రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

అసెంబ్లీ సమావేశానికి 'దేశం' డిమాండ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 22:

రాష్ట్రంలో నెలకొన్న రాజ్యాంగ సంక్షోభం విషయాన్ని, శాంతిభద్రతల పరిస్థితులను, తుపాను సహాయకచర్యలను చర్చించడానికి రాష్ట్రగవర్నర్ తనకు గల విస్తృత అధికారాలను వినియోగించి అసెంబ్లీని సమావేశపరచాలని తెలుగుదేశం పార్టీకి చెందిన నలుగురు నాయకులు డిమాండ్ చేశారు.

శాసనసభలో తెలుగుదేశం పార్టీ ఉపనాయకుడు శ్రీ కోటగిరి విద్యాధరరావు, తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ ఎ. మాధవరెడ్డి, ప్రచార కార్యదర్శి శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు, కార్యదర్శి శ్రీ పి.ఇంద్రారెడ్డి ప్రభృతులు ఈ రోజు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ శాసనసభను వెంటనే సమావేశపరచవలసిందిగా తాము త్వరలో గవర్నర్‌ను కలసి వినతిపత్రాన్ని సమర్పిస్తామని తెలిపారు.

రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, నక్సలైట్ల కార్యకలాపాలు పెచ్చుపెరిగిపోయాయని, తుపాన్ సహాయక కార్యక్రమాలలో అవినీతి చోటుచేసుకున్నదని కొందరు మంత్రులు, శాసనసభ్యులు బాహాటంగా విమర్శలు చేస్తున్నారని, ముఖ్యమంత్రి కూడా ఇవేమీ పట్టించుకోకుండా న్యూయార్కు నుంచి పరిపాలన సాగిస్తున్నారని వారు తెలిపారు.

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ప్రభుత్వ విధానాలపైన, ఆయన వ్యవహరిస్తున్న తీరుపైన ముగ్గురు సీనియర్ మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు,జిల్లా ప్రజాపరిషత్తు చైర్మన్లు ధ్వజం ఎత్తారని దానినిబట్టి రాష్ట్రంలో రాజ్యాంగసంక్షోభం, ప్రభుత్వ వైఫల్యాలు, పరిపాలన స్తంభించడం జరిగిందని స్పష్టమవుతున్నదని వారు అన్నారు.

రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని ముగ్గురు సీనియర్ మంత్రులు విమర్శలు చేస్తుంటే ముఖ్యమంత్రి వాటిని పట్టించుకోకుండా ఆ ముగ్గురు మంత్రులను బర్తరఫు చేయడంగాని, రాజీనామా చేయమనడంగాని జరగలేదని వారు అన్నారు.

రవాణామంత్రి శ్రీ జి.వి. సుధాకరరావు తన టెలిఫోన్లను ముఖ్యమంత్రి టాప్‌చేస్తున్నారని బహిరంగంగా విమర్శలు చేస్తున్నారని, గతంలో కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డే టెలిఫోన్లు టాప్ చేస్తున్నారని ఆయన రాజీనామా చేయాలని డిమాండ్‌చేసిన అప్పటి ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ రవాణాశాఖ మంత్రి శ్రీ సుధాకరరావు టెలిఫోన్లటాపింగ్‌కు సంబంధించి ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిని రాజీనామా చేయాలని ఎందుకు కోరడంలేదని వారు అన్నారు.

మంత్రుల టెలిఫోన్ల టాపింగ్‌కు కారణమైన ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిని ఆ పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ డిస్మిస్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఈ రాష్ట్రాన్ని చూస్తుంటే ప్రజలను పాలించే ప్రభుత్వం ఉన్నదా అనే సంశయం కలుగుతున్నదని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నప్పటికి ప్రజావిశ్వాసాన్ని వమ్ముచేసి కేవలం అంతఃరంగిక అధికార పోరాటం తగాదాలతో కాలం గడిపే విధానం మినహా రాష్ట్రాన్ని పట్టించుకోవడంలేదని గత ఏడు మాసాలుగా కాంగ్రెస్ ప్రభుత్వపై భారి నష్టంచేస్తున్నదని వారు తెలిపారు.

రాష్ట్రమంత్రులు రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలనుపట్టించుకోకుండా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజల సమస్యలను పట్టించుకోకుండా మంత్రులు తమ పదవులను పరిరక్షించుకోవడానికి, ఎమ్మెల్యేలు పదవులకోసం ఢిల్లీకి పరుగులు పెడుతున్నారని వారు అన్నారు.

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి అమెరికాలో శస్త్రచికిత్సకు ప్రభుత్వం ఎంత ఖర్చుచేసింది, ఆయన మంత్రివర్గ సహచరులు ప్రభుత్వ అధికారులు అమెరికాలో ఉన్న ముఖ్యమంత్రితో టెలిఫోన్ల ద్వారా మాట్లాడినందుకు ఎంత ఖర్చు అయింది వివరాలు ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.

సి.ఎల్.పి.

(1వ పేజీ తరువాయి)

ఖండించారు.

విన్న సాయంత్రం డాక్టర్ చెన్నారెడ్డి శ్రీ రాజీవ్‌గాంధీని కలిశారని ఆయన చెప్పారు.

కాంగ్రెస్ పార్టీ అనమ్మతి కార్యకలాపాలపై తాను ముఖ్యమంత్రితో ఏమీ మాట్లాడలేదని ముఖ్యమంత్రికి అన్ని విషయాలు తెలుసునని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

తమ పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీకి ఏర్పాట్లు సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలు పోటీరుకాలేదని, రాజీవ్ ఆగ్రహించారని వచ్చిన వార్తలను ఆయన ఖండించారు.

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశానికి ఎమ్మెల్యేలు, ఎం.పీ.లు పోటీరుకావాలని, విజాంకాలేజీ గ్రౌండ్స్‌లో 26న ముఖ్యమంత్రికి జరిగే బీరనిన్నామానికి కాంగ్రెస్ కార్యకర్తలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

భూగర్భజల వనరులపై మూడు రోజుల సదస్సు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 22:

ఈ నెల 23, 24, 25 తేదీల్లో న

సినిమా ముచ్చట్లు

దీవానాముజ్ సానహీ

తాను ప్రేమించిన అమ్మాయిని పెళ్లిచేసుకోవడానికి ఎన్ని అడ్డంకులు ఎదురైనా వాటిని ఎదుర్కొని చివరికి తాను అనుకున్నది సాధించిన ఒక యువకుని ప్రేమకథను పోస్టరనభరితంగా చిత్రీకరించడంలో వంగవాప్రొడక్షన్స్‌వారి హిందీ వర్ణచిత్రం "దీవానాముజ్ సానహీ" దర్శకుడు వై. నాగేశ్వరరావు నూటికినూరుపాళ్లు సఫలీకృతుడయ్యాడు. ప్రస్తుతం పుంఖానుపుంఖాలుగా వెలువడుతున్న హిందీ ప్రేమ కథాచిత్రాల పరంపరలో హైదరాబాద్‌కు చెందిన పురుషోత్తం (అజి)ం నిర్మించిన ఈ చిత్రానికి ఎం.వర్మేశ్ కథ, చిత్రానువాదం, మాటలు సమకూర్చారు.

వ్యాపార ప్రకటనల లఘుచిత్రాలను నిర్మించే ఒక కంపెనీలో "అజయ్" స్టిల్ ఫోటోగ్రాఫర్‌గా పనిచేస్తూ ఆ కంపెనీలో పనిచేసే మోడల్‌గర్ల్ "అనిత"ను గాఢంగా ప్రేమిస్తాడు.కాని అతనిపై అభిమానం, స్నేహభావం ఉన్నా, అతని ప్రేమను గుర్తించని అనిత, తన అక్క అభీష్టం మేరకు చిన్నతనంలోనే చనిపోయిన తన తండ్రి తనకు భర్తగా నిర్ణయించిన "విక్రమ్"ను పెళ్లిచేసుకోవడానికి నిశ్చయతాంబూలాలు తీసుకొంటుంది.

అదేరోజున అజయ్ ఆమె వద్దకు వచ్చి, తన ప్రేమను వెల్లడించి, నెలరోజులలో ఆమె మెడలో తాళికడతానని ప్రతిజ్ఞ చేసి ఆమెను ఇరకాటంలో పెడతాడు. ఆ రోజు నుండి [illegible] పెంట [illegible] చేయ[illegible]కొంటాడు. దానితో మండి[illegible]డు, రౌడీలను నియమించి అజ[illegible]రుణంగా కొట్టిస్తాడు. ఆసుపత్రి అజయ్‌ను చూసి చలించిపోయిన [illegible], అతనికి పోని తలపెడితే సహించేదిలేదని విక్రమ్‌ను హెచ్చరిస్తుంది.

దెబ్బలు నడుమై ఆసుపత్రి నుండి విడుదలైన అజయ్, తనకు, అనితకు పెళ్లి అంటూ శుభలేఖలు ముద్రించి అందరికీ పంచిపెడతాడు. విక్రమ్‌తో తన పెళ్లి శుభలేఖలు పంచిపెట్టడానికి వెళ్లిన అనితకు, అజయ్ పెళ్లి శుభలేఖలు ఎదురవుతాయి. తమ కుటుంబం పరువుమర్యాదలు కాపాడాలన్న కృతనిశ్చయంతో ఉన్న అనిత, తనను మరచిపొమ్మని అజయ్‌ను అభ్యర్థిస్తుంది. కాని అజయ్ ఆమెను పెళ్లి చేసుకోవడమే తన అంతిమ ఆకాంక్షమని, ప్రాణాలు పోయినా వెనుకాడేదిలేదని మొండి పట్టుపడతాడు. దానితో అనిత సందిగ్ధావస్థలో పడుతుంది.

ఈలోగా విక్రమ్ తాను ప్రారంభించబోయే కొత్త ఫ్యాక్టరీ ఉత్పత్తుల ప్రచారానికి, మోడల్‌గర్ల్‌గా పనిచేయాలని అనితను కోరడంతో, తనపై విక్రమ్‌కు ఉన్నది ప్రేమకాదని, కేవలం వ్యాపారాభివృద్ధికి తనను సాధనంగా వినియోగించుకోవాలనుకొంటున్నాడని తెలుసుకొన్న అనిత, అతనితో జరిగిన నిశ్చితార్థపు ఉంగరాన్ని అతనికి తిరిగి ఇచ్చివేసి, విక్రమ్‌తో తెగతెంపులు చేసుకొని, రౌడీలబారి నుండి తనను రక్షించిన అజయ్‌ను చేరుకొంటుంది.

ఆమీర్‌ఖాన్, మాధురీదీక్షిత్, ఖుష్‌బూ రంజిత, సత్యేన్‌కప్పు, బీనా, దినేష్‌హింగో, నరేంద్రవాధ్, యూనస్ పర్వేజ్ నటించిన ఈ చిత్రానికి ఆనంద్- మిలింద్ సంగీతం సమకూర్చారు. పాటలు- సమీర్, కైమెరా- సదీంఖాన్, సహనిర్మాత- బి.ఎల్. రామచంద్రుడు, సహకార దర్శకులు- కె.శివశంకర్‌వాల్, విజయ్‌కుమార్.

వందనా ఫిల్మ్స్ ద్వారా ఈ చిత్రం జంటనగరాలలో పరమేశ్వరి, మంజు, విమల్, రామా, మిలన్, తిరుమల, శ్యామ్ థియేటర్లలో విడుదలయింది. (ఎస్.బి.ఆర్.)

ధ్రువతారార్టిస్ట్‌అకాడమీ

"ధ్రువతార ఆర్టిస్ట్ అకాడమీ" ప్రథమ వార్షికోత్సవం ఆగస్టు 26న త్యాగరాయ గానసభలో ప్రముఖ సినీనటీనటులు, దర్శకుల సమక్షంలో జరుపుకోబోయే సందర్భంగా రాష్ట్రస్థాయిలో పాటల, నాటికల పోటీ నిర్వహించి తలపెట్టారు. ఈ పోటీలలోని విజేతలకు సినీనటులచే, దర్శకులచే బహుమతుల ప్రదానం చేయబడును. మాతృ గాయనీగాయకులు, నటీనటులను ఈ సంస్థ ఆహ్వానిస్తున్నది. ఉత్సాహం ఉన్న యువతీయువకులు ఆగస్టు 10లోపు సంప్రదించవచ్చు.

అడవి దివిటీలు

రాజకీయ సామాజిక సమస్యలను లోతుగా పరిశీలిస్తూ వాటి చుట్టూ అల్లిన ఇతివృత్తాలను వెండితెరపై చూపగలిగే వాస్తవగాథా చిత్రాలు చాలా అరుదుగా వస్తున్నాయి. ఉదా:నక్సల్స్ సమస్య ఇలాటిదే. దోపిడి వ్యవస్థపై అసంతృప్తితో ఆవేశంతో తిరగబడే యువతీయువకుల మనోభావాలను స్పృశించిన చిత్ర పిక్చర్సు 'అడవి దివిటీలు' పేరుతో ఒక కథాచిత్రంగా రూపొందించారు.

ఒక నక్సలైటు నాయకుడు తన అనుచరులతో కలసి అడవులలో లోయలలో సంచరిస్తూ వుంటాడు. గిరిజనుల భూములను ఇతరులు కబ్జా చేయడం అడ్డుకుంటారు. ఆకృషిలో గుర్నాథం అనే ఎమ్మెల్యేకు బద్ధశత్రువవుతాడు. హోంమంత్రి కుమారుడు దినేశ్ ఆప్రాంతంలో నివసించే కొండారెడ్డి కూతురు పద్మను చెరుస్తాడు. నలుగురికి భయపడి ఆమెను పెండ్లాడుతాడు. కాని వుంపుడుకత్తెగా చూస్తానంటాడు. ఆమె అతన్ని ఎదుర్కొంటుంది. నక్సల్‌నాయకుడు ఆమెకు అన్నగా అండగానిలుస్తాడు. దినేశ్‌ను అన్నలు కాల్చివేస్తారు. గుర్నాథం హోంమంత్రి అండ చూసుకుని ఎన్నో అక్రమాలు సాగిస్తాడు. ఫలితంగా హత్యచేయబడుతాడు. విక్రం అనే ఎన్.పి. తనబలగంతో వచ్చి పడతాడు గిరిజనలపైకి. గూడెం తగులబెట్టిస్తాడు. కాని ఆ నక్సలైట్లలో తన కొడుకు కూడా ఉన్నాడని గుర్తిస్తాడు. అయినా కర్తవ్యం అతన్ని బద్దుడని చేస్తుంది. అతని కొడుకు కాడా ఉద్యమానికే ప్రాముఖ్యతఇస్తాడు. పట్టుబడి చిత్రహింసలనుభవిస్తాడు. పద్మ ఈ అరాచకాలకు భయపడి గిరిజనులను రక్షించాలని భావించి అన్నల రహస్యస్థావరాలు పోలీసులకు చెప్పేస్తుంది. రెండు లక్షలరూపాయలతో తిరిగి వస్తుంది. తన పల్లె బాగుచేద్దామని. కాని ఆమెకు పరాభవమే ఎదురవుతుంది. చివరకు బల్లెం పోటుకు గురై మరణిస్తుంది. పోలీసులతో జరిగే పోరాటంలో చాలా మంది 'అన్న'లు పోలీసులు ప్రాణాలు గోల్పోతారు. హోంమంత్రిని విక్రం స్వయంగా మంటలలోకి విసరివేస్తాడు.

పత్రికలలో తరచు వార్తలుచదువుతాం కిడ్నాప్‌లు, హత్యలు గురించి. అలాగే ఎన్‌కౌంటర్ల వార్తలు కూడా చూస్తాం

ఇలాంటి వన్నీ కలిపి ఒక కథగా కూర్చిన చిత్రమే ఇది. సంగీతం హోరు ఎక్కువై చాలా చోట్ల డైలాగులు సరిగా వినిపించవు. హోంమంత్రి పాత్రను నెకిలిచేష్టలతో మాటలతో చూపబడడం బహుశ:కామెడీ కోసమే అనుకోవాలి ఏమయినా నిర్మాతలు సాహసించి ఇలాటి చిత్రాన్ని విడుదల చేయడం అభినందనీయం. చిత్రానికి దర్శకుడు నిర్మాత ఆర్.నారాయణమూర్తి. రావుశ్రీ, కనకాలదేవదాసు, రాళ్ళపల్లి, నారాయణమూర్తి, పురాణంసూర్య, శాంతిలత, అత్తిలి లక్ష్మి, జానకి, తదితరులు నటించారు.

వెంకటేశ,ఆరాధన, రాజేశ్వర్, అమరావతి, శ్రీ దేవి థియేటర్లలో విడుదలయినది. వంపిణీ దాసరి సినీచిత్ర. (డి.కె.ఎం.)

ఫెడరేషన్‌కప్ టెన్నిస్ క్వాలిఫయింగ్‌రౌండ్‌లో తైవాన్,మాల్టాగెలుపు

మార్‌క్రాప్ (జార్జియా), జూలై22: 28వ ఫెడరేషన్ కప్ టెన్నిస్‌టోర్నమెంట్ క్వాలిఫయింగ్ రౌండ్ పోటీలలో తైవాన్, మాల్టా, ఫిలిప్పీన్స్ మహిళలు తమ ప్రత్యర్థులపై విజయం సాధించి ప్రిలిమినరీ రౌండ్ పోటీలో ప్రవేశించారు.

క్వాలిఫయింగ్ రౌండ్ పోటీలలో తైవాన్ (చైనీస్‌తైపీ) జట్టు 3-0 స్కోరుతో బహామాస్ జట్టును, మాల్టా మహిళలు 2-1 స్కోరుతో శ్రీలంకజట్టును, ఫిలిప్పీన్స్‌జట్టు 2-1 స్కోరుతో ట్రినిడాడ్ అండ్‌టొబాగో జట్టును ఓడించారు.

ప్రిలిమినరీ రౌండ్ పోటీలలో తైవాన్ జట్టు వెనెజులాతోను, మాల్టాజట్టు గ్రీస్ జట్టుతోను, ఫిలిప్పీన్స్ జట్టు బల్గేరియాతోను పోటీపడతాయి.

వార్డెన్ డిస్మిసల్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 22: ఖమ్మం జిల్లా ఎస్.సి.బాలుర హాస్టల్ వార్డెన్ శ్రీ వి.అనిల్‌కుమార్‌ని అనేక అక్రమాలకు పాల్పడినందుకూ, రికార్డులు సరిగా నిర్వహించనందుకూ ఉద్యోగం నుండి డిస్మిస్ చేశారు. అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మికంగా చేసిన తనిఖీలో అతని అక్రమాలు బయటపడ్డాయి. ఆ అధికారులు వార్డెన్‌పై ప్రభుత్వానికి రిపోర్టు సంపగా ప్రభుత్వంపై చర్య తీసుకుంది.

మలక్‌పేటలో "మంచి" నీళ్లు లేనేలేవు!

మలక్‌పేట నియోజకవర్గంలో కాలుష్యానికి కారణభూతమైన పిరీస్ రసాయనాల ఫ్యాక్టరీని మూసివేయించేవరకు ఆందోళన కొనసాగించడం తన ధ్యేయమని ఆ నియోజకవర్గం నుంచి తొలిసారిగా ఎన్నికైన శ్రీ పి.సుధీర్ కుమార్ అన్నారు. ఈ ఫ్యాక్టరీ విడుస్తున్న కాలుష్యంవల్ల తమ నియోజకవర్గం ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన చెప్పారు. మలక్‌పేటలో కనీసం నాలుగు కిలోమీటర్ల పరిధిలో కాలుష్యంవల్ల నీరు ఉపయోగించడానికి పనికిరాకుండా పోయిందని అన్నారు. ఆయా ప్రాంతాలలో బోర్‌బావులు తవ్వుతుంటే ఎరుపురంగులో, ఆకుపచ్చరంగులో నలుపురంగులో నీళ్లు వస్తున్నాయని అన్నారు. ఈ కాలుష్యం కారణంగా చెట్టుచేమ కూడా మాడిపోతున్నాయని, గాలిలో కూడా కాలుష్యం ఏర్పడడంవల్ల సరూర్‌నగర్, ఎల్.బి.నగర్ ప్రజలు సాయంత్రాలు తలుపులువేసుకొని ఉంటున్నారని చెప్పారు. కాలుష్యంవల్ల అంగవైకల్యంతో పిల్లలు పుడుతున్నారని ఆస్తమా, గుండెపోటు వంటి జబ్బులకు కూడా ప్రజలు గురవుతున్నారని తెలిపారు.

ప్రభుత్వం దృష్టికి తీసుకుని వచ్చేందుకు ఏప్రిల్ 25వ తేదీన ఎల్.బి.నగర్ నుంచి అసెంబ్లీ వరకు ఊరేగింపు జరిపి ముఖ్యమంత్రికి 50 వేల సంతకాలతో విజ్ఞాపన పత్రం సమర్పించామని అన్నారు. పలు ప్రజాప్రదర్శనలు కూడా జరిపామని చెప్పారు. ఈ విషయంలో ప్రజలలో చైతన్యం తెచ్చి పోరాటానికి సమాయత్తం చేసేందుకు పాదయాత్రలను జరిపి పోస్టర్లు కూడా ప్రచురిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నగర ఎం.ఎల్.సి.లతో జరిపిన సమావేశంలో కూడా ఈ సమస్యను ఆయన దృష్టికి తెచ్చినట్లు చెప్పారు. నగరం నుంచి సేకరించిన చెత్తచెదారాన్ని మమ్మూరాబాద్ దగ్గర వేస్తున్నారని, ఒకోసారి ఆ చెత్తలో మనుషుల శవాలు కూడా వస్తున్నందువల్ల కూడా ప్రజలు తీవ్ర దుర్గంధం సమస్యతో బాధపడుతున్నారని అన్నారు. ఈ చెత్తచెదారం వేసే స్థలాన్ని అక్కడినుంచి మరొక చోటికి మార్చాలని కూడా ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. మూసీ నది వల్ల కూడా దుర్గంధం వీర్చడుతున్నదని దానిని అరికట్టేందుకు నది మార్గం వెంట చెట్లు నాటాలని చెప్పారు.

కాలుష్యం కారణంగా హయత్‌నగర్, సరూర్‌నగర్ మండల ప్రాంతాలలో నీటిలో ఫ్లోరోసిస్ వచ్చిందని ఆయా గ్రామాలలో త్రాగే నీటి పరపరా పథకాలను చేపట్టేందుకు కేంద్రప్రభుత్వం కోటి 50 లక్షల రూపాయలు మంజూరుచేసిందని అన్నారు.

రంగారెడ్డి జిల్లా ఆదర్శ జిల్లాగా ఎంపిక చేసి మంచినీటి సరఫరా, రోడ్ల అభివృద్ధి కార్యక్రమాలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు చెప్పారు.

హాలో పక్కీరాం

క్రైం ఇతివృత్తాన్ని సరదాగా కామెడీ టైప్‌లో తెరపై నడిపించడం అంత సులభంకాదు. అనవసరమయిన బీభత్సాలు, వంకర టింకర మల్లింపులు లేకుండా అలాటి కథను తెరపై చూపగలిగితే ప్రేక్షకులకు సంతృప్తి కలుగుతుంది.

చాముండి ఫిలింస్ తీసిన 'హాలో పక్కీరాం' ఇలాంటి చిత్రమే. శక్తిరాజ్ అనే సంపన్నుని ఏకైక కుమార్తె సుందరిని పక్కీరాం అనే గూండా కిడ్నాప్ చేస్తాడు. డబ్బుకోసం శక్తిరాజ్‌కు ఫోన్ చేస్తాడు. కాని టెలిఫోన్ డైరెక్టరీలో పొరపాటు ప్రచురణవలన ఆ ఫోన్ శివరామకృష్ణ అనే నిరుద్యోగికి అందుతుంది. అతను శక్తి నాటకసమాజంలో మకాంచేసి వుంటాడు. డిమాండులేని ఆ నాటక సమాజం యజమాని ధర్మారావు, అదే ఇంట్లో అద్దెకున్న అల్లరి అమ్మాయి అవగా హీరోయిన్ ఈ ముగ్గురూ కలసి పక్కీరాం పేరుతో శక్తిరాజ్‌కు ఫోన్‌చేసి రూ. 4 లక్షలు తెప్పిస్తారు. కాని నిజానికి వారి ఉద్దేశం ఆ పిల్లను కాపాడి తండ్రికి వప్పగించి గౌరవంగా ఆయన వద్ద నుంచి సహాయం పొందాలని మాత్రమే. అదెలా సాధ్యపడింది?

చిత్రంలో కథపై శ్రద్ధ తీసుకున్నట్లు కనుపిస్తుంది. మల్లింపులు, అదేపనిగా పాటలు లేవు. చాలావరకు సాఫీగానే సాగింది. శ్రీకాంత్, రేవతి ముఖ్యపాత్రలు పోషించారు.

ఈ చిత్రానికి దర్శకుడు ఫాజిల్, సమర్పణ శ్రీనాథ్. జంటనగరాలలో సుదర్శన్ 35, కోణార్క, రామకృష్ణ థియేటర్లలో విడుదలయింది. వంపిణీ దీప్తి పిక్చర్స్ (డి.కె.ఎం.)

తుకారంగేటు ప్రాంతంఅభివృద్ధికి 112లక్షల ఖర్చు

ఉప్పల్, జూలై 22: సికింద్రాబాద్ మున్సిపల్ పరిధిలోని 92వ డివిజన్ తుకారంగేటు, అడ్డగుట్ట ప్రాంతాలలో 1986 నుండి 90 వరకూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయించగలిగానని, ఆ ప్రాంత కార్పొరేటర్ శ్రీ కాముని పోచయ్య తెలిపారు.

తుకారంగేటు నుండి శానాయ్‌పర్సింగ్ హోమ్ వరకు రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయినవారికి గిట్టుబాటుధరతో నష్టపరిహారం మంజూరు చేయించానని, వీధులలో మెర్క్యురీలైట్లు, కరెంటు స్తంభాలువేయించి, లోవోల్టేజి సమస్య పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. తుకారంగేటు నుండి ఇందిరానాంది టాకీస్, రైల్వే ప్రింటింగ్‌ప్రెస్‌వరకూ రోడ్ల మరమ్మత్తులు చేయించడం, డ్రైనేజి సౌకర్యాలుకల్పించానని శ్రీ పోచయ్య తెలిపారు.

ఇప్పటివరకు ఈ ప్రాంతాలలో చేపట్టిన అభివృద్ధి పనులకు 112 లక్షల 93 వేల రూపాయలు ఖర్చు అయినట్లు ఆయన తెలిపారు.

ప్రజల సహకారముంటే మరిన్ని అభివృద్ధి పనులు చేయగలనని, ఆయన హామీ ఇచ్చారు.

నెం.71 బస్సువేళలు క్రమపద్ధతిలో వుండాలి

ఉప్పల్ నుండి చార్మినారి వెళ్ళే 71 నంబర్ బస్సులు సమయానుసారం తిరుగకపోవడంవల్ల నిలువనీడలేక కరువైన స్టాపుల్లో నిలబడి విస్వెరపోవడమే తప్ప, కూర్చోవడానికి చోటుండదని ప్రయాణీకుడు శ్రీ డి.అంజయ్య అంబరుపేట యువజన సంఘం సభాధారుడు చెప్పారు.

రాకరాక వచ్చే బస్సయినా బహారద్దీగా ఉంటుందని, అవసరంలేని సమయాల్లో మాత్రం అసగా జనంలేని సమయంలో విడువకుండా తిరుగుతాయని, ఆఫీసుల చుట్టూ తిరిగి నిరీక్షణలతో, విట్టూర్పులతో కాళ్ళతీవుల్లో నొటూతోనని సాయంత్రం సమయాల్లో 71 నెంబరు బస్సులను ఉప్పల్ డిపో ఆర్.టి.సి. అధికారులు ఎక్కువగా వేసి క్రమపద్ధతిన నడపాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు.

అంబర్‌పేటరేషన్ దుకాణదారులఅక్రమాలు

ఉప్పల్, జూలై 22: అంబర్‌పేటలోని గాంధీ రాత్రి పాఠశాల ఆవరణలో ఉన్న రేషన్‌షాప్ నెం.679 డీలర్ బియ్యం, గోధుమలు, నూనె ఇతర వస్తువులు పండుగ సమయాలలో సరఫరా భారంగా వుండి కార్డులపై అందచేయలేకపోతున్నారని, ప్రతి నెల ప్రజలకు కావలసిన నిత్యావసర సరకులు సరఫరా చేయక ప్రజలను బెదిరిస్తున్నారని అంబర్‌పేట యువజన సంఘం, కుర్మబస్తీ కార్యదర్శి శ్రీ పాండు, పోచమ్మ బస్తీ సెక్రటరీ శ్రీ పి.శివశంకర్ ఆరోపించారు.

ఈ రేషన్‌షాప్ డీలర్‌పై సి.ఆర్.ఓ తనిఖీ చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఈ రేషన్‌షాపుకు వెళ్ళడానికి కొంత మంది సుముఖంగాలేరని అలాంటివారందరిని వేరే రేషన్‌షాపుకు కేటాయించాలని, లేనిపక్షాన ఈడీలర్ స్థానంలో కార్మికచట్టాలు అమలుచేయని బొమ్మనశారీమందిర్

హైదరాబాద్, జూలై 22: జంటనగరాలలోని బొమ్మనశారీమందిర్ యాజమాన్యం దుకాణాలచట్టం, పి.ఎఫ్., ఇ.ఎస్.ఐ. అమలుచేయడంలేదని అసంఘటితరంగ సిబ్బంది పోరాటసమితి కన్వీనరు శ్రీ ఎం.కె.బోసు ఒక పకటనలో తెలిపారు. సుమారు 400 మంది ఈ సంస్థలో పనిచేస్తున్నారని తెలిపారు. ఇ.ఎస్.ఐ. కోసం జీతాల నుంచి మినహాయిస్తున్నా గుర్తింపుకార్డులివ్వలేదని పేర్కొన్నారు. అనలు నియామకం ఉత్తర్వులే లేవన్నారు. ఇంకొక వ్యక్తిని నియమించాలని కోరారు.

క్షేమంగా తిరిగొచ్చిన గోవర్ధన్

హైదరాబాద్, జూలై 22: ఆదిలాబాద్ జిల్లాలోని మందమర్రిలో జూలై 17న పీపుల్స్‌వార్ అనుబంధ సంస్థమైన సింగరేణి కార్మిక సమాఖ్య (సికాస) తీవ్రవాదులు అపహరించుకుపోయిన సింగరేణికాలరీస్ ఉన్నతాధికారి శ్రీగోవర్ధన్‌ను శనివారం రాత్రి వదిలిపెట్టారు.

రాత్రి పదిగంటలకు శ్రీగోవర్ధన్ క్షేమంగా తిరిగివచ్చినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

గత నెలలో పోలీసులు అరెస్టు చేసిన సి.కా.స నాయకుడు శ్రీరాములును వదిలిపెట్టాలని డిమాండుచేస్తూ, శ్రీగోవర్ధన్‌ను కిడ్నాప్‌చేసిన విషయం తెలుసు. సికాస నాయకున్ని వరంగల్ జైలునుండి చెయిల్‌పై కోర్టువారు విడిచిపెట్టినందు వల్ల శ్రీ గోవర్ధన్‌ను తీవ్రవాదులు వదిలివేశారు.

మరిన్ని నిధులకు చెన్నారెడ్డి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 22: ఆంధ్రప్రదేశ్‌లో తుపానుకు గురైన ప్రాంతాల్లో సహాయ పునరావాస కార్యక్రమాల అమలుకు మరిన్ని నిధులు అవసరమవుతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ప్రధానమంత్రి శ్రీ విశ్వనాథప్రతాప్‌సింగ్‌కు వివరించారు. ఢిల్లీలో ప్రధాని శ్రీ సింగ్‌ను, ఉపప్రధాని శ్రీ దేవీలాల్‌ను కలుసుకొని ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి రాష్ట్రానికి మరిన్ని నిధులు అందించాలని కోరారు.

రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేసిన తుపానును జాతీయ విపత్తుగా ప్రధాని అభివర్ణించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. తుపాను బాధితులకు ప్రపంచ బ్యాంకు సహాయం గురించి కూడ ఆయన చర్చించారు.

పాలకుల 'దిష్టి' తగిలి బల్దియాఖజానాఖాళీ

(7వ పేజీ తరువాయి)

భారం మోయవలసివస్తోంది.

నగర కార్పొరేషన్ నిర్వహణకుగాను ప్రభుత్వం విడుదల చేస్తున్న 35 కోట్ల రూపాయల్లో 24 కోట్ల రూపాయల వరకు కేవలం కార్పొరేషన్ ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లవంటి ఖర్చులకే పోతోందని, మిగతా, రు.10 కోట్ల మొత్తము కేవలం వీధిదీపాలు, రోడ్లమరమ్మతులు, పారిశుద్ధ్యం వంటి పనులకు వ్యయపర్చడం జరుగుతోందని తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో మరో విధంగా ఆదాయమార్గాలేవీ లేవి కార్పొరేషన్, కొత్త రోడ్ల నిర్మాణం, రోడ్లవెడల్పు, ఓవర్‌బ్రిడ్జీల నిర్మాణం వంటి భారీపనులు చేపట్టడం సాధ్యంకాదని పలువురు కార్పొరేటర్లు పేర్కొన్నారు. కనీసం అదనంగా ప్రభుత్వం మరో పాతికకోట్లైనా విడుదల చేయాలిస్తుందంటుందని, లేకపోతే కార్పొరేషన్ యిలాగే మృతప్రాయంగా, కేవలం, అతాగతన్నవంగా' వుండిపోతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

ఇదిలావుండగా, ఉన్ననిధులే సక్రమంగా వినియోగించడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. కార్పొరేషన్ ఆర్థికసంక్షోభంలో చిక్కుకున్న మాట నిజమేనని, అయితే కనీసం వున్న ఆర్థికవనరులను సక్రమంగా ఖర్చుచేయడంలో మజ్లిస్ పార్టీ శ్రద్ధచూపడం లేదని కాంగ్రెస్, బి.జె.పి. కార్పొరేటర్లు దుయ్యబడుతున్నారు. గతంలో మజ్లిస్‌పార్టీ పాల్పడిన రెండుకోట్లు విలువజేసే సిమెంటు కుంభకోణాన్ని ఈ సందర్భంగా వారు గుర్తుచేస్తున్నారు. ఈ కుంభకోణంపై శాసనసభలో కూడా చర్చ జరిగిందని, జంటనగరాల్లో రోడ్ల మరమ్మతు పనిని తమకు అనుకూలురైన కాంట్రాక్టర్లకు అప్పగించడం జరిగిందని, వారు రోడ్ల మరమ్మతుకు అవసరమయ్యే సిమెంటు తదితర సామగ్రికై ఎం.సి.హెచ్. నుండి రెండుకోట్లు తీసుకుని పని ప్రారంభించకుండా డబ్బు తిరిగి యివ్వకుండా విదేశాలకు చెక్కేసారని వారు ఆరోపిస్తున్నారు.

అలాగే పాతబస్తీలో 26 రోడ్ల నిర్మాణం పూర్తి అయిందని నర్దిపై చేసి డబ్బు కాజేశారని, యింతవరకు ఒక్కరోడ్డు పనికూడా నేటికీ ప్రారంభించలేదని వారు విమర్శించారు.

ఇండాంతరదేశాల అభివృద్ధిపథకం క్రింద 'బ్రిటన్' మనకిస్తున్న కోట్ల రూపాయల మొత్తంలోనూ కుంభకోణాలు జరుగుతున్నాయని, బోగస్‌బిల్స్‌పేరిట విడుదుల మంజూరు జరిపించుకుని కైంకర్యం చేస్తున్నారని బి.జె.పి. కార్పొరేటర్లు ఆరోపిస్తున్నారు.

ఈ ఆరోపణలపై చర్చకు మజ్లిస్ సిద్ధంగాలేదని, అందుకే సమావేశమైన ప్రతిసారీ గొడవలతో వాయిదాలు వేస్తూ నెట్టుకొస్తున్నారని వారు విమర్శిస్తున్నారు. అక్రమాలకు పాల్పడుతున్న కార్పొరేషన్‌ను రద్దుచేసి ప్రజల తీర్పుకై తిరిగి ఎన్నికలు జరిపించాలని కూడా బి.జె.పి డిమాండ్ చేసింది.

ఇలాంటి పరిస్థితుల్లో కార్పొరేషన్‌ను కొనసాగించడం కంటే రద్దుచేయడమే సబబైన చర్యతాగలదని పలువురు నగర సీనియర్ నాయకులు, హితైషులు అభిప్రాయపడుతున్నారు. కుంభకోణాలతో కుళ్ళిపోతున్న 'కార్పొరేషన్' అనలు లేకపోయినా ఇబ్బందేమీలేదని, స్పెషల్ ఆఫీసర్లపాలాంలోనే చక్కని అభివృద్ధి జరిగిందని ప్రజలు భావిస్తున్నారు.

ఎన్నికలు నిర్వహించి, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే 'నేత' లను మోసుకోవడం కంటే, ఈ మార్గమే మంచిదని వారు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు.

◀ మరిచిపోలేని మహా నటుడు పృథ్వీరాజ్ కపూర్

◀ 'నటన'లో శిక్షణనిచ్చే ఉస్మానియా

27-7-'90 సంచిక వెలువడుంది

కథలు: మరదలా! మరదలా!! , ఈ బాధవగవాడికికూడా వద్దు , శ్రీకన్యనవ్వింది , కన్నెదెయ్యం (దెయ్యం కథ)

సీరియల్ నవలలు: మన్నెం శారద-సూపర్‌హీరో , ఎం. హరా-కెరటాలు-కేరింతలు , అమరేశ్వరరావు-హిట్‌లిస్ట్ , చల్లా సుబ్రహ్మణ్యం-లవ్‌గేమ్ , శాతవాహన-వజ్రసంకల్పం

వ్యాసాలు, శీర్షికలు: న్యాయచట్టం ప్రశ్నలు-జవాబులు , టిట్‌ఫర్‌టాట్ , హల్లో డాక్టర్ నేనేం చెయ్యాలి? , పాఠకులే సెక్స్ కథలు కావాలంటున్నారా? , యువతా కవితా , సినిమా సినిమా , భలే వింబుల్డన్ , గొప్పవాళ్ల భార్యల గొప్పతనం

ఆంధ్రపత్రిక

ఎదురు లేని సామర్థ్యం, సాటిలేని లాభాలు!



ఫ్యాక్టంఫాస్ – పంట నాణ్యతను పెంచి, దిగుబడుల పరిమాణాన్ని అధికం చేసి మాకు ఎక్కువ లాభాలనిచ్చేందుకై నత్రజని, భాస్వరం మరియు గంధకాల అత్యుత్తమ సమ్మేళనం!

మీ పైర్లకు ఫ్యాక్టంఫాస్ అందించే ఉపయోగాలు:

* ఇందులోని నత్రజని పూర్తిగా అమ్మోనికల్ రూపంలో ఉంది. మట్టకణాల నుండి కొట్టుకొని పోకుండా మొక్కలచే పూర్తిగా గ్రహించబడుతుంది.
* నీటిలో పూర్తిగా కరిగే స్వభావం కల భాస్వరం మొక్కలకు తేలికగా లభ్యమవుతుంది.
* దీనిలోని గంధకము మొక్కలు పోషక పదార్థాలన్నింటినీ చక్కగా ఉపయోగించుకొనేట్లు చేసి, వాటి రోగ నిరోధక శక్తిని పెంచి తెగుళ్ళు, క్రిమికీటకాదులు మరియు ఇతర అనావృష్టి పరిస్థితుల బారి నుండి రక్షిస్తుంది.

సాటిలేని లాభాలకు ప్రతిసారీ ఫ్యాక్టంఫాస్‌నే వాడండి.

ఫ్యాక్టంఫాస్ 20-20

FACT

NP 20 20 + S 15

అభివృద్ధిలో అగ్రగామి

ది ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావెంకూర్ లిమిటెడ్.

(భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ)

ఉద్యోగ మండల్-683 501. కేరళ

ఏరియా ఆఫీస్:

11-5-423/1/A, 4వ అంతస్తు, బజార్‌ఘాట్ రోడ్, లకిడి-కా-పూల్, హైదరాబాద్-500 004.

ఫ్యాక్టంఫాస్-20% నత్రజని, 20% భాస్వరము మరియు 15% గంధకము గల ఒకే ఒక కాంప్లెక్స్ ఎరువు

Printed and Published for Nageswararao Estates Ltd; by Vamaraju Chakrapani; at the Andhra Patrika Press, 1-2-365/5, Gaganmahal, Domalguda, Hyderabad-500029 Editor: C. V. Rajagopalarao (Hyderabad) Phones: Business: 68092; Editorial: 68037